సూర్య 19 వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం | 10 మార్చి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 140

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, సప్తమి రా.12.19, అనూరాధ సా.5.55, వర్జ్యం రా.12.07 నుంచి 1.54 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తాం
- ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం క్రీడాకారులకు పూర్తి సౌకర్యాల కల్పన
- క్రీడాశాఖపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



3 లో

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయంలో సోమవారం మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 1,352 పాయింట్లు పతనమైన సెన్సెక్స్... 422 పాయింట్లు తగ్గిన నిఫ్టీ
- జనవరి 5 గరిష్ఠ స్థాయి నుంచి 10 శాతం పడిపోయి కరెక్షన్ జోన్‌లోకి నిఫ్టీ
- పీఎస్‌యూ బ్యాంక్ షేర్లలో భారీ అమ్మకాలు స్వల్పంగా లాభపడిన ఐటీ రంగం

## కవితను వదలని లిక్కర్ కేసు



6 లో

- కవిత, కేజ్రీవాల్, సహా 23 మందికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!

ఢిల్లీ మద్యం విధానం కేసులో చోటుచేసుకున్న తాజా పరిణామాలు రాజకీయంగా, న్యాయపరంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.

## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్

- బెంగాల్ పర్యటన ముగిసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు అవకాశం
- ఐదు ప్రాంతాల్లో మొదటిసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్
- స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని తేదీల నిర్ణయం



6 లో

దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అస్సోం, కేరళ, తమిళనాడు, బంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్లో పర్యటిస్తోంది.

## అనన్య రిసార్ట్‌లో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

సందర్శకులకు కనీస వసతులు లేకపోవటంపై ఆగ్రహం

3 లో

మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కులోని అనన్య రిసార్ట్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసార్ట్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో అధికారులతో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలలో కనీస వసతులు కూడా సక్రమంగా అందించడం లేదని టాయిలెట్స్, స్విమ్మింగ్ పూల్, కాటేజీలు, కిచెన్ తదితర విభాగాల్లో నిర్వహణ చాలా నిర్లక్ష్యంగా ఉందని ఆంగ్రహం వ్యక్తం చేసారు.

## ప్రధాని మోడీ ఒక్క ఫోన్ కాల్ చాలు

- ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధానికి భరతవాక్యం ఖాయం
- యూఏఈ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా సంచలన వ్యాఖ్యలు

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్‌గా నిలవాలి
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులంతా కృషి చేయాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నవాబుపేట గ్రామం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

## రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కేంద్ర నిధులు సాధించాలి

- గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బాట
- బడ్జెట్‌లో పీఆర్ ఆర్డీకి పెద్ద పీట
- బడ్జెట్ ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



3 లో

రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శాఖకు చెందిన అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ వినియోగం, వచ్చే ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు మంత్రికి సమర్పించగా, వాటిలో పలు మార్పులు చేయాలని మంత్రి సూచించారు.

## మావోయిస్టు గణపతి కోసం వేట

- ఏ క్షణమైన లొంగిపోయే అవకాశం? లేదంటే ఎన్‌కౌంటర్?
- ఆఫరేషన్ కగార్‌తో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు
- మార్చి నెలాఖరు నాటికి నక్సలిజాన్ని తుదముట్టించే నిర్ణయం
- ఇప్పటికే ఎందరో ప్రాణాలు విడిచిన మావోయిస్టు అగ్రనాయకులు
- ఇప్పుడు గణపతి వంతు వచ్చిందంటున్న విశ్లేషకులు



2 లో

దేశంలో మావోయిస్టు ఉద్యమం తెరమరుగు కానుంది. ఆఫరేషన్ కగార్ తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వేటకు మావోయిస్టు అగ్రనాయకులు ఎందరో ప్రాణాలు విడిచారు. పలువురు కీలక నాయకులు పోలీసులు,ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతి కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు.

## అంతా ఇంతే!




లొంగుబాటు దారేమో సార్!

## 3 దశల్లో బెంగాల్ ఎన్నికలు నిర్వహించాలి




6 లో

- కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించిన రాజకీయ పార్టీలు
- అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భద్రతా అంశాలపై బీజేపీ ఆందోళన

బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలను 3 దశలకు మించకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరాయి రాజకీయ పార్టీలు. ఈసీఐ పూర్తిస్థాయి బెంచ్‌ను కలిసిన పలు పార్టీలకు చెందిన ప్రతినిధుల బృందాలు ఈ మేరకు విజ్ఞప్తి చేశాయి. ఎన్నికల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాయి పార్టీలు.

## హైడ్రాపై వెనక్కి తగ్గేదే లే

- భవిష్యత్తులో హైదరాబాద్‌కు వరద ముప్పు తప్పించేలా చర్యలు
- నడుముల లోతు నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలను చూశాకే ఆక్రమణల తొలగింపు నిర్ణయం
- నల్లచెరువు ఆనందం చూశాక.. తిట్లు ఆశీర్వాదాల్లా అనిపిస్తున్నాయి
- హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- గెలిచిన ప్రతినిధులు ఎవరైనా సరే నియోజకవర్గ అభివృద్ధికి నిధులిస్తున్నాం

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు అరికపూడి గాంధీ ఎంపీలు అధికారులు పాల్గొన్నారు. గతంలో ఈ ప్రాంత ఎంపీగా ఉన్నప్పుడు నిధుల కొరత వల్ల చేయలేకపోయిన అభివృద్ధిని ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో నూటికి నూరు శాతం పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



వివరాలు-2లో

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం?

- పార్లమెంట్‌లో వేడెక్కనున్న చర్చలు
- స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు
- ఎన్డీఏ మెజారిటీతో ఫలితం ముందే ఖాయం?
- ఇప్పటికే 118 మంది విపక్ష ఎంపీలు నోటీసులు



6 లో

దేశంలో ఎండలు ముదురుతున్న వేళ రాజకీయంగా కూడా వేడి పెరగబోతోంది. మార్చి 9 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడత ప్రారంభం కానుంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా అందరి దృష్టి ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపైనే ఉంది. స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. 118 మంది విపక్ష ఎంపీలు ఈ నోటీసు ఇచ్చారు.

# హైడ్రాపై వెనక్కి తగ్గేదే లే..

● భవిష్యత్తులో హైదరాబాద్‌కు వరద ముప్పు తప్పించేలా చర్యలు ● నడుముల లోతు నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలను చూశాకే ఆక్రమణల తొలగింపు నిర్ణయం ● నల్లచెరువు ఆనందం చూశాక.. తిట్లు ఆశీర్వాదాల్లా అనిపిస్తున్నాయి ● హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం ● గెలిచిన ప్రతినిధులు ఎవరైనా సరే నియోజక వర్గ అభివృద్ధికి నిధులిస్తున్నాం ● నల్లచెరువు పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు అరికపూడి గాంధీ ఎంపీలు అధికారులు పాల్గొన్నారు. గతంలో ఈ ప్రాంత ఎంపీగా ఉన్నప్పుడు నిధుల కొరత వల్ల చేయలేకపోయిన అభివృద్ధిని ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో నూటికి నూరు శాతం పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా గెలిచిన ప్రతినిధులు ఎవరైనా సరే మల్కాజగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు.

హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపుపై వస్తున్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. చెరువుల పునరుద్ధరణ వల్ల భవిష్యత్తులో వరద ముప్పు తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. చెరువులు నాలాలు ఆక్రమించడం వల్లే చిన్న వర్షానికే కాలనీలు మునిగిపోయి ప్రజల ఆస్తులు సర్టిఫికేట్లు నీళ్లపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను నిజాంపేట వంటి ప్రాంతాల్లో నడుముల లోతు నీళ్లలో తిరిగి ప్రజల కష్టాలను చూశానని గుర్తు చేశారు. ఆక్రమణల తొలగింపులో నివాసాలు కోల్పోయిన అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఏ పేదవాడిని ఇబ్బంది పెట్టడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. నగరంలోని చెరువులను కేవలం నీటి వనరులుగానే కాకుండా ఆర్థిక కేంద్రాలుగా (ఘుెనెవ జుఔశీఅశీఎఎ) మార్చాలని ముఖ్యమంత్రి సూచించారు. చెరువుల గట్టున మహిళా స్వయం సహాయక సంఘాలకు షాపులు కేటాయించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాయంత్రం వేళ వాకింగ్‌కు వచ్చే ప్రజలకు పాలు కూరగాయలు నిత్యావసర వస్తువులు అక్కడే దొరికేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పిల్లలు రోడ్ల మీద ఆడుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి చెరువు వద్ద ప్లే గ్రౌండ్లు స్కేటింగ్ కోర్టులు నిర్మించాలని ఆదేశించారు. కూకట్‌పల్లిలోని సున్న చెరువు పాత్సాగర్ తుమ్మిడికుంట వంటి చెరువులన్నింటినీ ఇదే తరహాలో పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యం బెంగళూరులో ట్రాఫిక్ ముంబైలో వరదలు వంటి సమస్యలు పాలకుల దూరదృష్టి లోపం వల్లే వచ్చాయని రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకూడదనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగానే మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. దీనివల్ల ఎవరైనా ఇళ్లు కోల్పోతే వారికి నష్టపరిహారం అందిస్తామని లేదా ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని అప్పు తెచ్చైనా సరే నగర ప్రక్షాళనకు నిధులు కేటాయిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు సింఘ్వీ సంపాదన రోజుకు రూ.కోటి!

● కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు సింఘ్వీ ఆస్తులు రూ.2,558 కోట్లు ● వ్యక్తిగత చరాస్తుల విలువ రూ.1,536 కోట్లు, భార్య అనిత చరాస్తుల విలువ రూ.568 కోట్లు ● ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న సింఘ్వీ



హైదరాబాద్ : సుప్రీంకోర్టులో ఆయన ఓ ప్రముఖ న్యాయవాది. మంచి లాయర్ అయితే కోట్లు సంపాదిస్తాడని అంటారు. కానీ అభిషేక్ మను సింఘ్వీ విషయంలో ఇది అక్షరాల నిజం. తెలంగాణ నుంచి రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సింఘ్వీ అఫిడవిట్ చూస్తే ఆ విషయం స్పష్టమవుతుంది. ప్రతి రోజూ 80లక్షల నుంచి కోటి రూపాయలు తన సంపాదనగా ఉన్నట్లు వెల్లడించారు. ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా ప్రతి విషయాన్ని పొందుపరిచిన అభిషేక్ మను సింఘ్వీ తనకు, తన కుటుంబానికి దాదాపు రూ.2558 కోట్లు విలువ చేసే స్థిరచరాస్తులు ఉన్నట్లు నామినేషన్ అఫిడవిట్లో వెల్లడించారు. అందులో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు.

అభిషేక్ మను సింఘ్వీ దిల్లీలో పుట్టి పెరిగారు. ఆయన సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్ ఆనర్స్ విద్యనభ్యసించిన తర్వాత ఇంగ్లండ్లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ విద్యను పూర్తి చేసి, 1986లో పీహెచ్‌డీ సాధించారు. అక్కడితో ఆగలేదు. 1987లో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రత్యేక కోర్సును చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలైన కేంబ్రిడ్జ్, హార్వర్డ్ రెండు విశ్వవిద్యాలయాల్లో చదివిన సింఘ్వీ వృత్తిరీత్యా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా స్థిరపడ్డారు. దేశంలో రాజ్యాంగంపై మంచి పట్టున్న, పేరు ప్రఖ్యాతులు కలిగిన న్యాయ నిష్ణాతుల్లో ఆయన ఒకరుగా చెప్పవచ్చు.

**నెలకు రూ.30కోట్ల సంపాదన :** తెలంగాణ నుంచి ఎమ్మెల్యేల కోటా కింద రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సింఘ్వీ అఫిడవిట్ పరిశీలిస్తే 2020–21లో ఆయన ఆదాయం రూ.158 కోట్లు, 2021–22 ఆర్థిక ఏడాది అది రూ.290 కోట్లకు ఎగబాకింది. 2022–23లో రూ.359 కోట్లుకు చేరింది. 2023–24లో రూ.333 కోట్లు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.374 కోట్ల ఆదాయం ఉన్నట్లుగా ఐటీ రిటర్న్‌లో చూపించారు. సగటున ఆయన రాబడిని లెక్క వేస్తే ప్రతి నెలా 25 నుంచి 30 కోట్లు. ప్రతి రోజూ దాదాపు 80 లక్షల నుంచి కోటి రూపాయలు. ఇది ఒక న్యాయవాది సంపాదన. న్యాయవాది వృత్తి, పెట్టుబడుల రాబడి, ఎంపీ పెన్షన్ ఇవన్నీ కలిపితే వచ్చిన మొత్తం ఇది. ఇక ఆయన భార్య అనితా సింఘ్వీ గజల్, సూఫీ గానంలో నిపుణురాలు. ఆమె కూడా 2024–25లో 4.67 కోట్లు సంపాదించారు. సంగీతం కూడా ఇక్కడ కోట్లు తెచ్చిపెడుతున్నట్లు ఆమె ఐటీ రిటర్న్‌లు చూస్తే స్పష్టమవుతోంది.

**అత్యంత విలువైన భవనాలు :** దిల్లీలో అత్యంత ధనవంతులు నివాసం ఉండే ప్రీమియమ్ ప్రాంతాల్లో సింఘ్వీ భార్య అనితా సింఘ్వీ పేరుతో నాలుగు ఆస్తులు ఉన్నాయి. సందర్ నగర్‌లో ఫ్లాట్, నీతి బాగ్‌లో 50 శాతం వాటా ఉన్న ఇల్లు, 14 జోర్ బాగ్, 30 గోల్ఫ్ లింక్స్. ఈ నాలుగింటి మొత్తం మార్కెట్ విలువ రూ.333కోట్లుగా చూపించారు. సింఘ్వీ స్వయంగా కూడా నీతి బాగ్, సందర్ నగర్‌లో ప్రాపర్టీలు కలిగి ఉన్నారు, వాటి విలువ 55 కోట్లుగా పేర్కొన్నారు. ముంబయి సమీపంలో అలీబాగ్ దగ్గర ఒక ఎకరం వ్యవసాయ భూమి, హిందూ అవిభక్త కుటుంబం పేరిట దిల్లీ సమీపంలో 2.5 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్న ఆయన స్థిరాస్తుల మొత్తం విలువ రూ.453 కోట్లుగా వెల్లడించారు.

**సింఘ్వీ మొత్తం చర, స్థిరాస్తులు ఎంతంటే? :** సింఘ్వీ అఫిడవిట్‌లో పొందుపరచిన వివిధ పెట్టుబడులను పరిశీలిస్తే ఆయన ఒక్క చోట మాత్రమే డబ్బు పెట్టుబడి పెట్టే వ్యక్తి కాదని స్పష్టమవుతోంది. షేర్ మార్కెట్‌లో లిస్టెడ్ కంపెనీల్లో రూ.190 కోట్లు, అన్‌లిస్టెడ్ కంపెనీల్లో రూ.33 కోట్లు మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.197 కోట్లు ప్రత్యేక ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో రూ.203 కోట్లు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీస్‌లో మరో రూ.140 కోట్లు పెట్టుబడి పెట్టారు. అవి మాత్రమే కాకుండా బిట్‌కాయిన్, క్రిప్టో కరెన్సీలో కూడా రూ.8.17 కోట్లు పెట్టుబడి పెట్టారు. అంతేకాదు ఇంట్లో గోడలకు వేలాడే పెయింటింగ్స్, కళాఖండాల విలువ రూ.25.60 కోట్లుగా పేర్కొన్నారు. లండన్‌లో ఐసీఐసీఐ బ్యాంకులో విదేశీ ఖాతాలు కూడా ఉన్నాయి. ఇక భార్య అనితా సింఘ్వీ పెట్టుబడులు చూస్తే పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీస్‌లో మాత్రమే రూ.293 కోట్లు ఉన్నాయి. ఆమె మొత్తం చరాస్తులు రూ.568 కోట్లుగా పేర్కొన్నారు. సింఘ్వీ రూ.1536 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నట్లు అఫిడవిట్లో వెల్లడించారు. కుటుంబం మొత్తం చర, స్థిరాస్తులు కలిపితే దాదాపు రూ.2558కోట్లు ఉందని స్పష్టమవుతోంది.

**కేసుల వివరాలు ఇవే :** సింఘ్వీ తనపై క్రిమినల్ కేసు పెండింగ్ ఉన్నట్లు అఫిడవిట్లో పేర్కొన్నారు. 2010–11 నుంచి 2012–13 సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ జోధ్‌పూర్ కోర్టులో కేసు దాఖలు చేసింది. ఖర్చులు పెంచి చూపించి ఆదాయపు పన్ను ఎగవేశారని తన పిటిషన్లో ఆరోపించింది. కానీ ఆ కేసులో ఇప్పటి వరకు ఎటూ తేలలేదు. పెండింగ్ ఉంది. 2014లో రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన స్టే ఇప్పటికీ అమలులో ఉంది. ఆయన ఎలాంటి నేరంలోనూ శిక్ష అనుభవించలేదు. ఇక అప్పులు, బకాయిల విషయానికి వస్తే అప్పు ఒక్క రూపాయి కూడా లేదు. ప్రభుత్వానికి బకాయి కూడా లేదు. దిల్లీలో లోధీ ఎస్టేట్‌లో ప్రభుత్వ బంగ్లా వాడుతున్న తాను అద్దె, విద్యుత్, నీరు ఆయన ఏ బకాయి లేనట్లు రాజ్యసభ సెక్రటేరియట్ ధ్రువీకరించింది.

ఇవీ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింఘ్వీ పేరున ఉన్న స్థిర చరాస్థుల విలువ

సింఘ్వీ పేరున చరాస్తుల విలువ రూ.1536 కోట్లు
ఆయన భార్య పేరున చరాస్థుల విలువ రూ.568 కోట్లు
హెచ్‌యుఎఫ్ విభాగంలో చరాస్తుల విలువ రూ. 51లక్షలు

స్థిరాస్తుల విలువ :

సింఘ్వీ పేరున స్థిరాస్తుల విలువ రూ.60 కోట్లు
ఆయన భార్య అనిత పేరున స్థిరాస్థుల విలువ రూ.333 కోట్లు
హెచ్‌యు ఎఫ్ పేరు చరాస్తుల విలువ రూ. 60 కోట్లు
సింఘ్వీ పేరున మొత్తం ఆస్తుల విలువ రూ.1596 కోట్లు
ఆయన భార్య అనిత పేరు మొత్తం ఆస్తుల విలువ రూ.901 కోట్లు
హెచ్‌యు ఎఫ్ పేరు మొత్తం ఆస్తుల విలువ రూ. 60.51 కోట్లు
మొత్తం సింఘ్వీ ఆస్తుల విలువ రూ.2558.24 కోట్లు

# వ్యవసాయ కుటుంబం నుంచి పెద్దల సభకు



● రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ● ఎన్నికల అఫిడవిట్‌లో వేం నరేందర్ రెడ్డి ఆస్తిపాస్తుల వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన నాయకుడు. ఆయన మహబూబాబాద్ జిల్లా కే సముద్రం మండలం అర్పనపల్లి వాసి. అరవై ఏడేళ్ల వయస్సు కలిగిన ఆయనకు రాజకీయాల్లోనూ నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవమూ ఉంది. ఆయన రాజ్యసభ నామినేషన్ వేసిన సమయంలో అఫిడవిట్‌లో తన ఆస్తిపాస్తుల ముఖచిత్రాన్ని సైతం బయట పెట్టారు. అవేంటో ఈ కథనం ద్వారా చూద్దాం. కుటుంబ వార్షిక ఆదాయం నలభై ఐదు లక్షలు : వేం నరేంద్ర రెడ్డి తాను వేసిన అఫిడవిట్‌లో అయిదేళ్ల కిందట తన వ్యక్తిగత ఆదాయం ఆరు లక్షల ముప్పై వేలు మాత్రమే ఉన్నట్లు చూపించారు. 2024-25 ఆర్థిక ఏడాదికి ఇరవై రెండు లక్షలకు పెరిగింది. ఆయన సతీమణి ఆదాయం పది లక్షలపైన ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ ద్వారా మరో పన్నెండు లక్షలు ఆదాయం ఉన్నట్లు తెలిపారు. అంతా కలిపితే కూడా కుటుంబం మొత్తం వార్షిక ఆదాయం దాదాపు నలభై ఐదు లక్షలుగా పేర్కొన్నారు. పెట్టుబడుల రూపంలో ఉన్నవి : బ్యాంకు బాలెన్సులు, నగదు, నగలు కలిపితే అభ్యర్థి చేతిలో నలభై రెండు లక్షలు, సతీమణి దగ్గర రెండు కోట్ల ఇరవై ఏడు లక్షలు ఉన్నట్లు వివరించారు. ఆయన సతీమణి పేరున కోల్డ్ కేర్ లాజిస్టిక్స్‌లో ఆరువందలు ఇరవై ఐదు వేల షేర్లు ఉన్నట్లు వాటి విలువ డెబ్బై ఐదు లక్షలుగా వెల్లడించారు. అస్త్రా కృష్ణ హాస్పిటాలిటీ, హెల్త్ సర్వీసెస్ పేర పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌లలో మరో ఇరవై లక్షల పెట్టుబడులు ఉన్నట్లు వివరించారు.

వంశపారం పర్యంగా వచ్చినవి : స్థిరాస్తుల విషయానికి వస్తే కుటుంబం మరింత బలంగా కనిపిస్తోంది. వేం నరేంద్ర రెడ్డి భార్య పేరున కేసముద్రం వద్ద ఏడున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు దాని విలువ రెండు కోట్లుగా పేర్కొన్నారు. హెచ్‌యూఎఫ్ పేర అర్పనపల్లిలో పదిహేను ఎకరాలకుపైన వంశపారం పర్యంగా వచ్చిన పొలాలు ఉన్నట్లు వాటి విలువ మరో మూడున్నర కోట్లు ఉంటుందని వివరించారు. ఇక వరంగల్, హైదరాబాద్ మాధాపూర్, కే సముద్రంలో మూడు వ్యాపార కట్టడాలు ఉండగా వాటి విలువ సుమారు పదిహేడు కోట్లకుపైగా ఉంటుందని తెలిపారు. నివాస గృహాలు హనుమకొండ, హైదరాబాద్ గచ్చిబౌలి, కే సముద్రంలలో ఉన్నాయని చెప్పారు. వీటన్నింటి విలువతో కలిపి మొత్తం కుటుంబ స్థిరాస్తుల విలువ నలభై కోట్లకుపైగా ఉంటుందని స్పష్టం చేశారు. దాదాపు నలభై కోట్ల విలువైన ఆస్తులు : ఇక అప్పుల విషయానికొస్తే అభ్యర్థి వేం నరేంద్ర రెడ్డి హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్‌కు ఇరవై నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేలు, సతీమణి యాక్సెస్ బ్యాంక్‌కు నూట ముప్పై ఎనిమిది లక్షలు బాకీ ఉన్నట్లు తెలిపారు. ఈ అఫిడవిట్‌లో అత్యంత కీలకమైన విషయంగా చెప్పుకునేదేమిటని చూస్తే వేం నరేందర్ రెడ్డిపై ఒక్క క్రిమినల్ కేసు లేదు ఎటువంటి శిక్ష అనుభవించలేదని స్పష్టం చేశారు. సొంత ఆదాయం, సతీమణి వ్యాపారం, హెచ్‌యూఎఫ్ మూడు వనరుల నుంచి వచ్చే ఆదాయం దాదాపు నలభై కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉంటాయని వెల్లడించారు.

గమనిక: వేం నరేంద్ర రెడ్డి పేరు మీద ఆస్తుల విలువ రూ. 20 కోట్లు, ఆయన సతీమణి పేరు మీద ఆస్తుల విలువ రూ. 15.25 కోట్లు, కుటుంబ ఉమ్మడిగా ఆస్తి విలువ రూ. 3.50 కోట్లు. మొత్తం ఆస్తుల విలువ రూ. 38.75 కోట్లుగా ఆయన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

# మావోయిస్టు గణపతి కోసం వేట...


● ఏ క్షణమైన లొంగిపోయే అవకాశం? లేదంటే ఎన్ కౌంటర్? ● ఆఫరేషన్ కగార్‌తో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు ● మార్చి నెలాఖరు నాటికి నక్సలిజాన్ని తుదముట్టించే నిర్ణయం ● ఇప్పటికే ఎందరో ప్రాణాలు విడిచిన మావోయిస్టు అగ్రనాయకులు ● పోలీసులు,ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన పలువురు కీలక నాయకులు ● ఇప్పుడు గణపతి వంతు వచ్చిందంటున్న విశ్లేషకులు



హైదరాబాద్: దేశంలో మావోయిస్టు ఉద్యమం తెరమరుగు కానుంది. ఆఫరేషన్ కగార్ తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వేటకు మావోయిస్టు అగ్రనాయకులు ఎందరో ప్రాణాలు విడిచారు. పలువురు కీలక నాయకులు పోలీసులు,ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతి కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఇటీవల లొంగిపోయిన పలువురు అగ్రనేతలు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన నేపాల్‌లో ఉన్నట్లు ప్రచారం సాగింది. దీంతో ఆయన కోసం తెలంగాణ పోలీసులు నేపాల్ లో ఉన్నాడని, పోలీసులకు టచ్‌లోకి వచ్చాడని, ముఖ్యమంత్రి ఎదుట లొంగిపోతాడని ఒక్కటే ప్రచారం సాగింది. అయితే ఇంతవరకు ఆయన ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. దేశంలో మావోయిస్టు పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని భావిస్తున్నప్పటికీ నలభై ఐదేండ్లుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో విస్తరించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన గణపతి దొరికితేనే మావోయిస్టు ఉద్యమానికి తెరపడినట్లని ప్రభుత్వాలతో పాటు, పోలీసులు భావిస్తున్నారు. దీంతో గణపతి ఆచూకీ కోసం వేట సాగిస్తున్నారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో గణపతి గురించి ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం అంతా కూడా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన క్రమంలో గణపతిని కూడా లొంగిపోయేలా చూడాలని తెలంగాణ పోలీసులకు అమిత్ షా సూచించారని సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి కూడా గణపతి లొంగిపోవాలని కోరడంతో పాటు ఆయనకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆయన ఆచూకీకోసం తెలంగాణ పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. పీపుల్స్ వార్ నుంచి మావోయిస్టు వరకు.. కాగా, అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా 2018లో మావోయిస్టు నాయకత్వం నుంచి స్వచ్ఛందంగా వైదొలిగిన ఆయన అప్పటి వరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. కొండపల్లి సీతారామయ్య నుంచి నాయకత్వాన్ని చేజిక్కించుకున్న గణపతి సుమారు నాలుగున్నర దశాబ్దాల పాటు పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. జగిత్యాల జైత్రయాత్ర, రైతాంగ పోరాటాలతో సీపీఐ ఎంఎల్ పీపుల్స్‌వార్‌గా మొదలైన మావోయిస్టు ఉద్యమం ఆ తర్వాత మరికొన్ని వామపక్ష పార్టీల విలీనంతో సీపీఐ మావోయిస్టు పార్టీగా రూపాంతరం చెందింది. తెలంగాణ భూస్వామ్య వ్యతిరేక పోరాటం నుంచి పురుడుపోసుకున్న మావోయిస్టు పార్టీ ఆ తర్వాత దేశంలోని 12 రాష్ట్రాల్లో వేళ్లూనుకుపోయింది. మావోయిస్టు ఉద్యమం గణపతి కనుసన్నల్లోనే దేశవ్యాప్తంగా విస్తరించింది. ఆయన నాయకత్వంలో వేలాది మంది మావోయిస్టులు ఉద్యమంలో భాగమవ్వగా జనాతన సర్కార్ పేరుతో ప్రత్యమ్నాయ పాలనను కూడా గణపతి నేతృత్వంలోనే కొనసాగింది. ఆయన నాయకత్వం నుంచి తప్పుకుని నంబాళ్ల కేశవరావుకు అప్పగించినప్పటికీ పార్టీకి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో గణపతిదే తుది నిర్ణయం. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆఫరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ఉద్యమ నిర్మూలనకు నడుం బిగించడంతో ఎందరో అగ్రనాయకులు అశువులు బాశారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో మిగిలిన నాయకత్వమంతా లొంగుబాటు బాట పట్టక తప్పలేదు. ఇక ఇపుడు గణపతి వంతు వచ్చింది.

**నేపాల్‌లోనే ఉన్నాడా? :** మావోయిస్టు పార్టీని 12 రాష్ట్రాలకు విస్తరించి ఎన్నో బలమైన ఆఫరేషన్లకు నాయకత్వం వహించిన గణపతి వయసు ప్రస్తుతం 77 సంవత్సరాలు. దీంతో ఆయన అడవుల్లో తరుచుగా నడవటం, షెల్టర్లు మార్చడం, శత్రువు బారి నుంచి తప్పించుకోవడం అంత ఈజీ కాదు. ఈ నేపథ్యంలో ఆయనను పార్టీ నాయకత్వం నేపాల్‌కు పంపినట్లు తెలుస్తోంది. అక్కడే ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో అగ్రనాయకులను కోల్పోయిన మావోయిస్టు పార్టీ గణపతితో టచ్‌లో ఉందా? లేదా అనేది ప్రస్తుతం లొంగిపోయిన వారి నుంచి సమాచారం రావలసి ఉంది. దీనికోసం ఇటీవల లొంగిపోయిన అగ్రనేతల నుంచి సమాచారం సేకరించే పనిలో పడ్డారు పోలీసులు. ప్రస్తుతం లొంగిపోయిన వారిలో ఆయనకు వ్యక్తిగత గన్‌మెన్లుగా, సహాయకులుగా పనిచేసిన వారు కూడా ఉండటంతో వారి నుంచి సమాచారం సేకరిస్తున్నారు. అయితే పోలీసుల కూంబింగ్ నేపథ్యంలో ఆయనను నాయకత్వం అబూజ్ మడ్ నుంచి బిహార్‌కు తరలించిందని, అక్కడి నాయకత్వం ఆయనను ఎక్కడికి తరలించిందో అన్న సమాచారం మాత్రం లేదని లొంగిపోయిన నాయకులు తెలిపినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆయన నేపాల్‌లోనే ఉన్నారని కూడా చెప్పినట్లు తెలుస్తోంది. పార్టీలో కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో గడచిన 8నెలల కాలంలో ఆయనతో ప్రస్తుత నాయకులెవరూ టచ్‌లో లేనట్లు తెలుస్తోంది.

**తెలంగాణ ప్రభుత్వం ఆఫర్ :** ఒకపుడు తెలంగాణలోనే పురుడు పోసుకున్న మావోయిస్టు ఉద్యమం ఇక్కడే భూస్థాపితం అవుతుందనడంలో సందేహం లేదు. అగ్రనాయకులంతా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం గణపతి లొంగుబాటును కూడా తమ ఖాతాలోనే వేసుకుని కేంద్రం వద్ద క్రెడిట్ కొట్టేయ్యాలని చూస్తోంది. దీంతో ఆయన లొంగిపోయేలా చూడాలని ప్రస్తుతం లొంగిపోయిన నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. ఆయన జనజీవన స్రవంతిలో కలిస్తే మావోయిస్టులకు ఇచ్చే పునరావాస ప్యాకేజీతో పాటు ఆరోగ్య భద్రత కార్డు కల్పిస్తామని రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. అంతేకాక నిమ్స్ వంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందే ఏర్పాట్లు కూడా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారి హోదాలకు తగినట్లు ప్యాకేజీ కల్పించడం, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య భద్రతా కార్డు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే వ్యవసాయ భూమి కావాలని మావోయిస్టులు అడగగా అది సాధ్యం కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే లొంగిపోయిన నాయకులు రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తామని కూడా హామీ ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ హామీతో గణపతి ఆచూకీకోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేసినట్లు సమాచారం. త్వరలోనే ఆయనను పట్టుకునే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.




# రాష్ట్రంలో కొత్తగా రాహుల్ బంధు పథకం

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్..!



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో సరికొత్త పథకాన్ని అమలు చేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రైతుబంధు' నిధులను నిలిపివేసి, ఆ సొమ్మును 'రాహుల్ బంధు' పేరుతో ఏటా వెయ్యి కోట్ల రూపాయల చొప్పున ఢిల్లీకి పంపిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఆర్థిక అవసరాలు ఏర్పడినా తెలంగాణ ఖజానాను వాడుకుంటున్నారని, తన పదవిని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఒక సామంతు రాజులా కప్పం కడుతున్నారని మండిపడ్డారు. రైతుల నోరు కొట్టి ఢిల్లీకి మూటలు పంపడం దారుణమని, ఇది రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. రైతన్నలు తమ పెట్టుబడి సాయం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రైతాంగానికి ఇప్పటికే మూడు సార్లు రైతుబంధు నిధులను ఎగ్గొట్టారని, ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమవుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు పెంచుతామని చెప్పి, ఉన్నది కూడా ఇవ్వకుండా మోసం చేస్తోందన్నారు. మరోవైపు ఢిల్లీకి కప్పం కట్టేందుకు అవసరమైన నిధుల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములను గుంజుకుంటోందని, వారి ఇళ్లను కూలగొడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని దుయ్యబట్టారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా బుల్డోజర్ల చప్పుడు వినిపిస్తోందని, సామాన్యుల కంట కన్నీరు పెట్టిస్తూ ఈ ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని విమర్శించారు. పేదల సొంతింటి కలలను చిదిమేస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియాకు ప్రభుత్వం కొమ్ముకాస్తోందని కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పుడు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కేటీఆర్ విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి అగ్రనేతలు తెలంగాణకు వచ్చి 100 రోజుల్లోనే హామీలను చట్టబద్ధం చేస్తామని చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించినందున, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరపున 'ప్రైవేట్ మెంబర్ బిల్లు'ను ప్రవేశపెడతామని ప్రకటించారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేలా చేస్తామన్నారు. తమ సొంత నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలే కాబట్టి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఈ బిల్లుకు మద్దతు తెలపాల్సిన నైతిక బాధ్యత వారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసే వ్యాఖ్యలకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మధు రిడ్జ్ పార్కులోని భవనాల రిజిస్ట్రేషన్లు నిలిపివేసి వాటికి విలువ లేదని ముఖ్యమంత్రి అన్నారని, కానీ వాస్తవానికి ఆ భవనాలకు కాదు ముఖ్యమంత్రి మాటలకే 'జీరో వాల్యూ' ఉందని ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డిని ఏమాత్రం నమ్మడం లేదని, ఆయన మాటలన్నీ నీటి మూటలని తేలిపోయిందన్నారు. రైతుబంధు పడిందో లేదో తెలియదు, రుణమాఫీ జరిగిందో లేదో తెలియదు అనే స్థాయికి ముఖ్యమంత్రి దిగజారారని ఆక్షేపించారు. పాలనపై పట్టు లేని ముఖ్యమంత్రి పదవిలో ఎందుకు కొనసాగుతున్నారని, ప్రజల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం ఉండీ వ్యర్థమని ఆయన నిప్పులు చెరిగారు.

### మహిళా బిలియనీర్

# ఏపీ ఎమ్మెల్యేల హవా

● దేశంలో 14 మంది మహిళా బిలియనీర్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ● టాప్-3లో ఏపీ మహిళా శాసనసభ్యుల ఆధిపత్యం ● రూ.716 కోట్ల ఆస్తులతో తొలి స్థానంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ● మహిళల ప్రాతినిధ్యం మాత్రం చట్టసభల్లో కేవలం 10 శాతం ● అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితిగతులపైఅసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసిన తాజా నివేదిక ఆసక్తికర విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) 14 మంది బిలియనీర్లు ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలనూ ఆంధ్రప్రదేశ్కు చెందిన ఎమ్మెల్యేలే కైవసం చేసుకోవడం విశేషం.

ఏడీఆర్ నివేదిక ప్రకారం టీడీపీకి చెందిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ.716 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న మహిళా ప్రజాప్రతినిధిగా మొదటి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో కడపకు చెందిన టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తులతో నిలిచారు. మూడో స్థానంలో నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "విమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా" పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేపట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ 14 మంది మహిళా బిలియనీర్ల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది.

ఇక చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మాత్రం చాలా తక్కువగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న 4,666 మంది ప్రజాప్రతినిధుల్లో మహిళలు కేవలం 464 మంది మాత్రమే ఉండగా, ఇది సుమారు 10 శాతమే. లోక్సభలోని 543 మంది ఎంపీలలో 74 మంది మహిళలు ఉండగా, దేశంలోని 4,123 మంది ఎమ్మెల్యేలలో 390 మంది మహిళలు ఉన్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య మహిళా ప్రజాప్రతినిధుల ఆస్తుల విషయంలోనూ ఏడీఆర్ ఆసక్తికర పోలికను చూపింది. ఆంధ్రప్రదేశ్లో ఉన్న 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.74 కోట్లుగా ఉండగా, తెలంగాణలోని 11 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి కేవలం రూ.14 కోట్లుగానే ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నప్పటికీ రాజకీయాల్లో ఉన్న కొద్దిమంది మహిళల్లో కొందరు అత్యంత సంపన్నులుగా ఉన్నారని ఈ నివేదిక స్పష్టం చేసింది.

# చంద్రికకు అండగా శాప్

● అనారోగ్యంతో ఉన్న క్రీడాకారిణి..
● ఆసుపత్రిలో పరామర్శించిన చైర్మన్ రవి నాయుడు

సూర్యప్రతినిధి, విజయవాడ అనారోగ్యంతో బాధ పడుతూ, హాస్పటల్ లో చికిత్స పొందుతున్న అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారిణి బొల్లినేని చంద్రికను ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ రవి నాయుడు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. చంద్రిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చంద్రిక చికిత్సకు వ్యక్తిగతంగా రూ.1 లక్ష నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రానికి కీర్తి తెచ్చిన క్రీడాకారిణి చంద్రికను అభినందించిన రవి నాయుడు, క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.




# నేరాలపై 'ట్రిపుల్ టీ' వ్యూహం

**- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమని , ప్రజల నమ్మకాన్ని చూరగొన్నప్పుడే అసలైన పోలీసింగ్ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నక్సలిజంపై పోరాటంలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్మరించుకున్నారు. వారి త్యాగం వృథా కాలేదన్నారు. ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026' పేరిట ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఫ్యూచర్ రెడీ' పోలీసింగ్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలపాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో పోలీసింగ్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు 'ట్రిపుల్ టీ'(టెక్నాలజీ, ట్రస్ట్, టాలెంట్) వ్యూహంతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రొఫెషనలిజం, ఆపరేషనల్ రెడీనెస్, లీడర్‌షిప్, ఇన్నోవేషన్, కొలాబరేషన్ , ఎథిక్స్ తో కూడిన ఫ్యూచర్ రెడీ పోలీసింగ్ ఆవశ్యకమన్నారు. టెక్నాలజీ ఎనేబుల్డ్ పోలీసింగ్ లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో డేటా అనలిటిక్స్, ఏఐ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో నేరాల జరగకముందే అడ్డుకునే 'ప్రెడిక్టివ్ పోలీసింగ్'కు పెద్దపీట వేస్తామన్నారు. ప్రస్తుతం నేరగాళ్లకు ఆయుధాలతో పనిలేదని, స్మార్ట్ ఫోన్, డేటా, డిజిటల్ ఐడెంటిటీస్ తో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. 2024లో దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,845 కోట్లు కొల్లగొట్టారని, అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 206 శాతం ఎక్కువన్నారు. సైబర్ బాధితుల్లో నిరక్షరాస్యుల కంటే అక్షరాస్యులే అధికంగా ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్ వీడియోలు, వాయిస్ క్లోనింగ్, ఆటోమేటెడ్ ఫిషింగ్ స్కామ్‌లు పోలీసులకు పెను సవాల్‌గా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, రిటైర్డ్ డీజీపీ మహేందర్ రెడ్డి , ఏ డీజీపీ మహేష్ భగవత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

**● యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తాం ● ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం క్రీడాకారులకు పూర్తి సౌకర్యాల కల్పన ● క్రీడాశాఖపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయంలో సోమవారం మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.

**ఆ స్టేడియాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి..**

ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి అవుట్ డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. ఈ డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**ప్రణాళికలు సిద్ధం చేయాలి..**

ఒలింపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియాలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మా స్నేహం విడదీయలేనిది..

**● సీఎం రేవంత్ రెడ్డితో స్నేహబంధం ఎనలేనిది**
**● రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి**



హైదరాబాద్‌: తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ తమ ఎన్నికకు సంబంధించిన అధికారిక ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి నుంచి ఈ సర్టిఫికేట్లను స్వీకరించిన అనంతరం నూతన సభ్యులకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపాయి. తెలంగాణలో ఖాళీ అయిన స్థానాలకు వీరిద్దరినీ కాంగ్రెస్ అధిష్ఠానం బరిలోకి దింపగా.. ఇతర పార్టీల నుంచి పోటీ లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది. పార్లమెంటు ఎగువ సభలో తెలంగాణ గొంతుకను బలంగా వినిపిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఇద్దరు నేతలు స్పష్టం చేశారు. సర్టిఫికేట్లు అందుకున్న అనంతరం వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఒక కార్యకర్తగా శక్తివంచన లేకుండా కృషి చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టేలా తన వంతు సహకారం అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటానని.. ఎవరిపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేయలేదని.. భవిష్యత్తులో కూడా అదే పంథా కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. తన పదవిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై నరేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రాజకీయాల్లో విమర్శలు చేసేవారు సవాలక్ష అంటుంటారని.. వాటన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదని తేల్చిచెప్పారు. తనతో అనవసరంగా మాట్లాడించాలనే ప్రయత్నాలు ఎవరూ చేయవద్దని కోరారు. ఇక నియోజకవర్గాల పునర్విభజన తర్వాత కే సముద్రం నియోజకవర్గ సమీకరణాల్లో చాలు మార్పులు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకున్న అనుబంధంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి ఆయన స్పందించారు. అంతర్జాలంలో తమ గురించి ఏం వస్తుందో తనకు తెలియదని.. అయితే తామిద్దరం అత్యంత సన్నిహిత మిత్రులమని పేర్కొన్నారు. తమ మధ్య ఉన్న స్నేహం చాలా బలమైనదని.. దానిని ఎవరూ విడదీయలేరని వేం నరేందర్ రెడ్డి భావోద్వేగంగా వెల్లడించారు. ఒక సామాన్య కార్యకర్త నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎదిగేందుకు సహకరించిన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, సంగారెడ్డి**
**(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ 25 సబ్ రూల్ (1) ను చూడగలరు)**
**ఫారం - VII**
**(డిక్లరేషన్/రూఢీ ప్రకటన)**

**ఫైల్ నెం. జి2/2593/2024** **తేది: 07-03-2026**

ఈ దిగువ చూపబడిన సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలము, గుమ్మడిదల గ్రామం లో గల భూమి విస్తీర్ణము ఎ.8.02 గుంటలు గల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా "ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన" (TGIIC Ltd) కొరకు అవసరమైనదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావించడం జరిగింది.

తదనుగుణముగా పై ప్రాజెక్ట్ కోసం కొద్ది హెచ్చు తగ్గులతో సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలము, గుమ్మడిదల గ్రామం లోని విస్తీర్ణము.8.02 గుంటలు గల భూమి ఈ దిగువ చూపిన ప్రకారం సేకరించుటకు గాను (రూఢీ ప్రకటన) ను జారీ చేయనైనది.

**గ్రామం : గుమ్మడిదల మండలం గుమ్మడిదల జిల్లా: సంగారెడ్డి**

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం | సేకరణ క్రింద ఉన్న విస్తీర్ణము | భూమి పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు మరియు చిరునామ | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణ | నిర్మాణాలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | |
| 1 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 1.11 | బండాల లలిత భర్త లేట్ బండాల ఆంజనేయులు (బండాల నారాయణ) | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 2 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 1.27 | కమ్యూనిస్ట్ రామ్ రెడ్డి తండ్రి ఈశ్వర్ రెడ్డి | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 3 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 1.04 | కొత్త బాలామణి భర్త యాదయ్య (తొంట బీరయ్య ) | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 4 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.07 | బుచ్చగారి మల్లా రెడ్డి తండ్రి బుచ్చగారి పెంటా రెడ్డి | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 5 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.07 | బుచ్చగారి రామ్ రెడ్డి తండ్రి లేట్ బుచ్చగారి వీర రెడ్డి (బుచ్చగారి పెంటా రెడ్డి) | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 6 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 1.00 | వడ్ల అడివమ్మ భర్త చిత్తారి | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 7 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.23 | మద్దిటి నాగ లక్ష్మి భర్త బుచ్చయ్య | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| 8 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.23 | మద్దిటి విజయ లక్ష్మి భర్త మద్దిటి వీర స్వామి | 109/p | 109/p | 109/p | 109/p | - | - |
| .9 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.23 | మద్దిటి అరుంధతి భర్త మద్దిటి మల్లేశ్ | 109/p | 109/p | .09/p | 09/p | - | - |
| 10 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.13 | పుట్ట ఎల్లయ్య తండ్రి మల్లయ్య (పుట్ట భూదేవి భర్త మల్లయ్య) | 109/p | 109/p | .09/p | 09/p | - | - |
| 11 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.12 | పుట్ట సత్యనారాయణ తండ్రి మల్లయ్య (పుట్ట భూదేవి భర్త మల్లయ్య) | 109/p | 109/p | .09/p | 09/p | - | - |
| 12 | 109 | లావుని పట్టా | మెట్ట/ ఖుష్కి | 0.12 | పుట్ట నర్సింగ్ రావు తండ్రి మల్లయ్య (పుట్ట భూదేవి భర్త మల్లయ్య) | 109/p | 109/p | .09/p | 09/p | - | - |
| | | పూర్తి విస్తీర్ణం | | 8.02 | | | | | | | |

| క్రమ సంఖ్య | గ్రామం | చెట్లు | చెట్ల సంఖ్య |
|---|---|---|---|
| 1 | గుమ్మడిదల | - | - |

| క్రమ సంఖ్య | నిర్మాణాలు | నిర్మాణాల సంఖ్య |
|---|---|---|
| 1 | - | - |

సదరు భూ సేకరణ, చట్టంలోని సెక్షన్ 15 (కేంద్ర చట్టం. 30/2013) ప్రకారం సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి డిక్లరేషన్ (రూఢీ ప్రకటన) జారీ చేయనైనది. ఈ భూ సేకరణ వల్ల ఎవరూ నిర్వాసితులు కావడం లేదు.

భూ సేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, రాతిపలక మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగాముున్న పక్షంలో వాటిని స్వీకరించడం జరుగుతుంది లేనిచో స్వీకరించబడవు.

భూ సేకరణ చేయుచున్న పై భూముల యొక్క ప్లాను భు సేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, సంగారెడ్డి వారి కార్యాలయములో ఏదైనా పని దినమునాడు పని వేళలలో చూసుకోవచ్చును.

సం/ తహశీల్దార్, గుమ్మడిదల మండలం | సం/ రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి | సం/ అదనపు కలెక్టర్ సంగారెడ్డి | సం/ జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా

DIPR.Ro.No.1277/LA-PP/ADVT/PUB/2025-26


# సమస్యల పరిష్కారమే ధ్యేయం

**● ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్‌గా నిలవాలి ● ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్థులంతా కృషి చేయాలి**
**● రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నవాబుపేట గ్రామం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామస్తులంతా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో హాజరు శాతం పెంచాలని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గ్రామస్తులు అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు. నవాబుపేట గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతామనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో గ్రామస్తులంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సంబంధిత అధికారులు పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలనీ, తద్వారా పశువుల్లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పాటుపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం నవాబ్ పేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా పశు వైద్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిపిఓ జగదీశ్వర్, డిఆర్డి ఓ శ్రీధర్, ఆర్డిఓ మహేశ్వర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్థానిక తహసిల్దారు రమేష్, గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, పలువురు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనన్య రిసార్ట్‌లో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

**సందర్శకులకు కనీస వసతులు లేకపోవటంపై ఆగ్రహం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్క్ లోని అనన్య రిసార్ట్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసార్ట్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పిర్యాదులు రావడంతో అధికారులతో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలలో రిసార్ట్‌లో సందర్శకులకు కనీస వసతులు కూడా సక్రమంగా అందించడం లేదని టాయిలెట్స్, స్విమ్మింగ్ పూల్, కాటేజీలు, కిచెన్ తదితర విభాగాల్లో నిర్వహణ చాలా నిర్లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. గత పదేళ్లుగా ఈ రిసార్ట్‌ను ఒక ప్రైవేట్ సంస్థ లీజ్‌కు తీసుకుని నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వ నిబంధనలను పాటించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింద డమే కాదు కేవలం ఒక్కసారి మాత్రమే పన్నులు చెల్లించినట్టు తనిఖీలో వెల్లడైందని పేర్కొన్నారు. అదే విధంగా రిసార్ట్‌లో బుకింగ్స్‌ను సరైన బిల్లులు ఇవ్వడంలేదని దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతున్నదని పేర్కొన్నారు. మరోవైపు రిసార్ట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా సరైన విధంగా జీతాలు చెల్లించడం లేదని, అకౌంట్ పే ద్వారా కాకుండా ఇతర విధానాల్లో చెల్లింపులు జరుగుతున్నట్టు తనిఖీలో తేలిందని వారికి పీఎఫ్ వంటి బీమా సౌకర్యాలు కూడా కల్పించలేదని ఇది కార్మిక చట్టాలకు విరుద్ధమన్నారు.. జాతీయ పార్క్ పరిధిలో జరిగే కార్యకలాపాలు పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు అనుగుణంగా ఉండాలి తప్ప వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదని తెలిపారు. ఈ నేపథ్యంలో మరో రెండు నెలల్లో ప్రైవేట్ సంస్థ వద్ద ఉన్న రిసార్ట్ నిర్వహణను పూర్తిగా రద్దు చేసి, అటవీశాఖ స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు అనంతరం ఈ ప్రాంతాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి, ఎకో టూరిజం ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆమే వెంట సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, రంగారెడ్డి డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఎఫ్డీఓ వెంకటయ్య ఎఫ్ ఆర్ వో సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

# రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కేంద్ర నిధులు సాధించాలి

**● గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బాట ● బడ్జెట్‌లో పీఆర్ ఆర్డీకి పెద్ద పీట**
**● బడ్జెట్ ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శాఖకు చెందిన అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ వినియోగం, వచ్చే ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు మంత్రికి సమర్పించగా, వాటిలో పలు మార్పులు చేయాలని మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తెచ్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా లాప్స్ కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను తప్పకుండా సాధించాలని అన్నారు.

కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో, రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికేట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించాలన్నారు. ఉపాధీ హామీ పథకం స్థానంలో కేంద్రం ప్రవేశ పెట్టిన వీబీ జీ రాం జీ చట్టానికి సంబంధించి ఇంకా రూల్స్ ఫ్రేమ్ కాలేదని పేర్కొన్న మంత్రి సీతక్క..గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధీ కల్పన కోసం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శాఖలోని అన్ని విభాగాలు తమ ప్రగతి నివేదికలను క్రమం తప్పకుండా రూపొందించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జల సంరక్షణ కార్యక్రమాల్లో రాష్ట్రానికి ఉత్తమ రాష్ట్రంగా అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే విధంగా అన్ని విభాగాలు మెరుగైన పనితీరు కనబరచాలని అన్నారు. 99 డేస్ ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2 నాటికి ఈ భవనాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసీ, ఏజెన్సీ మరియు గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు మరియు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలంలో వరదలు, వేసవిలో నీటి ఎద్దడి సమస్యలు ఎదురవుతున్నందున వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా వాగులు, వంకలు, తోగులపై చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు.

# ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

**99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐటీఐలో ఆధునిక కోర్సులు : కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ )లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, 2డీ మరియు 3డీ ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని వివేక్ వెంకటస్వామి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.


**SBI** **ఒత్తిడితో కూడిన ఆస్తుల నిర్వహణ బ్రాంచ్ II, కోల్‌కతా**
'జీవన్‌దీప్ భవనం', 10వ అంతస్తు, 1, మిడిల్టన్ స్ట్రీట్, కోల్‌కతా - 700071
**E-mail: sbi.18192@sbi.co.in**
**ఇ-వేలం ప్రకటన**

**అధీకృత అధికారి వివరాలు : పేరు: శ్రీ ఎన్. కె. లక్రా, ఈ-మెయిల్ ఐడి :clo3.samb2kol@sbi.co.in, మొబైల్ నంబర్ 9674721004/ 9674719461**

అనుబంధం-IV-A
[నియమం 8(6)] నిబంధన చూడండి
**స్థిరాస్తుల అమ్మకానికి ప్రకటన**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో సహా చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద చరాస్తులు మరియు స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు ప్రకటన

**ఈ-వేలం తేది మరియు సమయం : 28-03-2026**
సమయం : ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు 300 నిమిషాలు. ప్రతి బిడ్ కు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులు.
**బిడ్ సమర్పించు చివరి తేదీ మరియు సమయం: తేదీ: 28.03.2026 మరియు సమయం: మధ్యాహ్నం 3.30 గంటలు.**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకున్న నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న సెక్యూర్డ్ క్రెడిటర్ కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన/ఛార్జ్ చేసిన/క్రింద వివరించిన చరాస్తులను 28.03.2026న "ఎక్కడ ఉందో అలాగే ఉంది", "ఏదో అలాగే ఉంది", "ఏది ఉందో అలాగే ఉంది" ప్రాతిపదికన విక్రయించి, **31.01.2018** నాటికి **రూ. 47,56,68,332.00 (నలభై ఏడు కోట్ల యాభై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** రికవరీకి మరియు 01.02.2018 నుండి రుణగ్రహీత **M/S. సూర్యచక్ర పవర్ కార్పొరేషన్ లిమిటెడ్** నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు & ఇతర ఛార్జీల ప్రకారం వడ్డీని వసూలు చేస్తామని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు నోటీసు ఇవ్వబడింది. సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం. 304-L-III, రోడ్ నెం. 78, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం కలిగి ఉంది మరియు డైరెక్టర్లు & హామీదారులు (i) **డాక్టర్ సూర్య మాణిక్యం మానేపల్లి,** S/o లేట్ శేషవతారం మానేపల్లి, సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096లో నివసిస్తున్నారు, (ii) **శ్రీ విజయ్ కుమార్ కొప్లికర్,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096లో నివసిస్తున్నారు, iii) **మానేపల్లి మంగతాయారు,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ -500096లో నివసిస్తున్నారు, iv) **శ్రీ బల్లా పాల్ విజయరావు,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096లో నివసిస్తున్నారు, v) **శ్రీరామ మూర్తి రామరాజు,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096లో నివసిస్తున్నారు, vi) **శ్రీ శేషావతారం మానేపల్లి,** డాక్టర్ సూర్య మాణిక్యం మానేజ్‌పల్లి, సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500096లో నివసిస్తున్నారు మరియు **కార్పొరేట్ హామీదారులు (i) M/S మౌక్తిక ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం కలిగి ఉంది - 500096. ii) **M/S మానేపల్లి ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్,** సూర్యచక్ర హౌస్, ప్లాట్ నెం.- 304-L-III, రోడ్ నెం. 78, ఫిల్మ్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ -500096 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయం కలిగి ఉంది.
**ఆస్తి తనిఖీ తేదీ & సమయం : తేదీ : 20.03.2026, సమయం : ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు.**

| తెలిసిన రుణభారాలు ఏవైనా ఉంటే స్థిరాస్తుల సంక్షిప్త వివరణ | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) |
|---|---|---|
| ఖాళీగా ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 74, 350 చదరపు గజాల విస్తీర్ణంలో, సర్వే నెం. 300 పి, 302, 309 పి, కృష్ణాజ హిల్స్, గ్రామం - బాచుపల్లి, మండలం - కుతుబుల్లాపూర్, జిల్లా. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ. **డీడ్ నెం. 15138/2008** **(భౌతిక స్వాధీనం కింద)** సరిహద్దు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 59, తూర్పు: ప్లాట్ నెం. 75, పడమర: ప్లాట్ నెం. 73. | Rs. 2,87,00,000.00 | Rs. 28,70,000.00 |
| | బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం | : 1,00,000.00 |

ఎ) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అందించిన లింక్, సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ www.sbi.co.in మరియు నిర్దిష్ట ఇ-వేలం కోసం సృష్టించబడిన నిర్దిష్ట లింక్: https://BAANKNET.com చూడండి.
బి) ఉద్దేశించిన బిడ్డర్/లు తన EMD మొత్తాన్ని PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నిర్వహించబడుతున్న తన బిడ్డర్ ఖాతాలో జనరేట్ చేయబడిన చలాన్ ద్వారా వేలం తేదీకి చాలా ముందుగానే తన బ్యాంక్ ఖాతా నుండి NEFT/RTGS బదిలీ ద్వారా బదిలీ చేయాలి. ఏవైనా సందేహాల కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ని సంప్రదించండి లేదా 8291220220 నంబర్‌ను సంప్రదించండి.

**తేది : 10.03.2026**
**స్థలం : కోల్‌కతా**
ఏదైనా వివాదం తలెత్తితే ఇంగ్లీష్ వెర్షన్ చెల్లుతుంది.
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## విశ్వవిజేతగా భారత్!

భారత క్రికెట్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానుల కల సాకారమైంది. ఉత్కంఠభరితంగా సాగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం సాధించి రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం కేవలం ఒక మ్యాచ్ గెలుపు మాత్రమే కాదు, గత దశాబ్ద కాలంగా భారత జట్టు పడిన కష్టానికి, పట్టుదలకు దక్కిన అద్భుతమైన ఫలితం. మైదానంలో ప్రతి ఆటగాడు తన సర్వస్వాన్ని ధారపోసి ఆడిన తీరు చూస్తుంటే, భారత క్రికెట్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ముఖ్యంగా ఒత్తిడి సమయాల్లో భారత బౌలర్లు ప్రదర్శించిన సమయస్ఫూర్తి, ఫీల్డర్ల అంకితభావం ఈ గెలుపులో కీలక పాత్ర పోషించాయి. న్యూజిలాండ్ వంటి పటిష్టమైన జట్టును కట్టడి చేస్తూ భారత్ సాధించిన ఈ విజయం చిరస్థాయిగా నిలిచిపోతుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు శుభారంభం అందించగా, మధ్య వరుసలో బ్యాటర్లు మెరుపు దాడి చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా కీలకమైన వికెట్లు కోల్పోయిన సమయంలో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది జట్టును సురక్షితమైన స్థితికి చేర్చారు. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ జట్టును భారత బౌలర్లు ఆది నుండే ఇబ్బంది పెట్టారు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు విసురుతూ పరుగులు రాకుండా అడ్డుకున్నారు. కివీస్ బ్యాటర్లు గెలుపు కోసం చివరి వరకు పోరాడినప్పటికీ, భారత ఫీల్డర్ల మెరుపు విన్యాసాలు, కచ్చితమైన త్రోలు వారిని ఒత్తిడిలోకి నెట్టాయి. ఆఖరి ఓవర్లలో మ్యా చ్ చేజారిపోతుందన్న ఆందోళన కలిగినా, మన బౌలర్లు అసాధారణమైన ప్రశాంతతతో బంతులు వేసి విజయాన్ని ఖాయం చేశారు. భారత టీ20 ప్రయాణం మొదటి నుంచీ ఎంతో ఆసక్తికరంగా సాగింది. 2007లో జరిగిన తొలి ప్రపంచకప్‌లోనే యువ భారత్ అద్భుతం సృష్టించి ట్రోఫీని గెలుచుకుంది. ఆ విజయం దేశంలో టీ20 క్రికెట్ పట్ల ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది. అప్పటి నుండి అనేక ఐపీఎల్ సీజన్ల ద్వారా ఎంతో మంది ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లు వెలుగులోకి వచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత జట్టు నిలకడగా రాణిస్తూ సెమీ ఫైనల్స్, ఫైనల్స్ వరకు వెళ్లినప్పటికీ, ట్రోఫీని ముద్దాడే అవకాశం కొద్దిలో చేజారిపోతూ వచ్చింది. అయితే ఈసారి మాత్రం అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించి భారత జట్టు తన సత్తా చాటింది. పాత పరాజయాల నుండి పాఠాలు నేర్చుకుంటూ, తప్పులను సరిదిద్దుకుంటూ ఈ మెగా టోర్నీలో భారత్ ఆడిన విధానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ చారిత్రాత్మక విజయం భారత క్రీడాకారుల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. జట్టులోని సీనియర్ ఆటగాళ్ల అనుభవం, యువ ఆటగాళ్ల వేగం కలగలిసి భారత్‌ను ఒక తిరుగులేని శక్తిగా మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ పండితులు కూడా భారత జట్టు సమతూకాన్ని చూసి ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా విదేశీ గడ్డపై ఇలాంటి భారీ టోర్నమెంట్‌ను గెలవడం అనేది భారత క్రికెట్ బోర్డు చేపట్టిన ప్రణాళికలు, శిక్షణ కార్యక్రమాల విజయానికి నిదర్శనం. మైదానంలో ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుంటే, దేశవ్యాప్తంగా అభిమానులు వీధుల్లోకి వచ్చి బాణసంచా కాలుస్తూ పండుగ చేసుకున్నారు. ఈ రెండో ప్రపంచకప్ విజయం రాబోయే తరాలకు ఒక గొప్ప స్ఫూర్తినిస్తుంది, భారత క్రికెట్ కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తుంది. భారత క్రికెట్ చరిత్రలో ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది, ఎందుకంటే దశాబ్ద కాలంగా ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల నిరీక్షణకు ఇది తెరదించింది. రెండు వేల ఏడులో మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో యువ భారత్ సాధించిన ఆ మొదటి ప్రపంచకప్ విజయం ఒక సంచలనమైతే, ఇప్పుడు సాధించిన ఈ రెండో విజయం భారత జట్టు పరిణతికి, ఆధిపత్యానికి నిదర్శనం. గత కొన్ని ఏళ్లుగా సెమీ ఫైనల్స్ లేదా ఫైనల్స్ వరకు వచ్చి తృటిలో తప్పుతున్న అవకాశాలను ఒడిసిపట్టడంలో ఈసారి ఆటగాళ్లు చూపిన తెగువ అసాధారణం. విదేశీగడ్డపై, ముఖ్యంగా న్యూజిలాండ్ వంటి పటిష్టమైన బౌలిం గ్ విభాగం ఉన్న జట్టును ఎదుర్కోవడం సామాన్యమైన విషయం కాదు, కానీ భారత బ్యాటర్లు క్రమశిక్షణతో కూడిన ఆటతీరును ప్రదర్శించి భారీ స్కోరును బోర్డుపై ఉంచారు. మైదానంలో పరుగుల కోసం వారు చూపిన ఆరాటం, వికెట్ల మధ్య వేగం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ టోర్నమెంట్ పొడవునా భారత బౌలింగ్ విభాగం వెన్నెముకలా నిలిచింది, ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటింగ్ వరుసలను సైతం గడగడలాడించింది. పవర్ ప్లే ఓవర్లలో వికెట్లు తీయడం దగ్గర నుండి, డెత్ ఓవర్లలో పరుగులను నియంత్రించడం వరకు మన బౌలర్లు వేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి. స్పిన్నర్లు మధ్య ఓవర్లలో ప్రత్యర్థిని కట్టడి చేయగా, వేగవంతమైన బౌలర్లు తమ పదునైన బంతులతో వికెట్లను కూల్చారు. ఫీల్డింగ్ విషయంలో కూడా భారత్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు, అసాధ్యం అనుకున్న క్యాచ్‌లను సైతం అందుకుంటూ పరుగులను ఆదా చేశారు. కెప్టెన్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, క్షేత్ర రక్షణలో చేసిన మార్పులు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాయి. ప్రతి ఆటగాడు తన బాధ్యతను గుర్తించి సమిష్టిగా పోరాడటం వల్లే ఈ అజేయమైన విజయం సాధ్యమైంది.

భారత టీ20 ప్రయాణంలో ఎదురైన ఒడిదుడుకులు, పరాజయాల నుండి నేర్చుకున్న పాఠాలే నేడు ఈ గెలుపుకు పునాదిగా మారాయి. ఐపీఎల్ వంటి లీగ్ ద్వారా వచ్చిన అనుభవం ఒత్తిడిని ఎలా జయించాలో ఆటగాళ్లకు నేర్పింది, ఇది ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో స్పష్టంగా కనిపించింది. పాత తరం ఆటగాళ్ల స్ఫూర్తితో యువ రక్తం ఉరకలేస్తూ దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణం. ఈ విజయం కేవలం 11 మంది ఆటగాళ్లది మాత్రమే కాదు, కోట్లాది మంది భారతీయుల ప్రార్థనలు, ఆకాంక్షల ప్రతిరూపం. న్యూజిలాండ్ జట్టు చివరి వరకు పోరాడిన తీరును కూడా గౌరవించాల్సిందే, కానీ భారత్ ప్రదర్శించిన ఆ అద్భుతమైన పోరాట పటిమ ముందు వారు తలవంచక తప్పలేదు. ఈ రెండో ప్రపంచకప్ విజయం భారత క్రికెట్ సత్తాను ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలకు ఇది నాంది పలుకుతుంది.

ఈ చారిత్రాత్మక గెలుపు వెనుక ఉన్న వ్యూహకర్తల కృషి, సహాయక సిబ్బంది అందించిన శిక్షణ మరువలేనివి. ప్రతి ఆటగాడి బలహీనతలను గుర్తించి, ప్రత్యర్థి జట్టులోని కీలక బ్యాటర్లను ఏ విధంగా కట్టడి చేయాలో రూపొందించిన ప్రణాళికలు మైదానంలో అద్భుతంగా పనిచేశాయి. ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ ఎంచుకోవడం, ఆపై పరుగుల వేగాన్ని పెంచడం వంటి సాహసోపేతమైన నిర్ణయాలు భారత జట్టు ఆత్మవిశ్వాసానికి అద్దం పట్టాయి. మైదానంలో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు ఆటగాళ్ల మధ్య ఉన్న సమన్వయం, ఒకరినొకరు ప్రోత్సహించుకున్న తీరు జట్టు ఐక్యతను చాటిచెప్పింది. న్యూజిలాండ్ వరుసగా వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచాలని చూసినా, భారత మధ్యవరుస బ్యాటర్లు నిలకడగా ఆడి గౌరవప్రదమైన స్కోరును అందించడం ఈ మ్యాచ్‌లోనే అతిపెద్ద మలుపుగా నిలిచింది.

భారత టీ20 ప్రయాణంలో సాధించిన ఈ రెండో ప్రపంచకప్ విజయం యువ క్రీడాకారులకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. గతంలో సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు వేసిన పునాదులపై నేటి తరం ఆటగాళ్లు ఆధునిక క్రికెట్ సౌధాన్ని నిర్మిస్తున్నారు. ఐపీఎల్ ద్వారా వచ్చిన అంతర్జాతీయ అనుభవం వల్ల విదేశీ బౌలర్ల వేగాన్ని, స్పిన్ మాయాజాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతున్నారు. ఈ గెలుపు కేవలం రికార్డుల కోసం మాత్రమే కాదు, భారత క్రికెట్ బోర్డు పారదర్శకమైన ఎంపిక విధానానికి, దేశీయ క్రికెట్‌లో ఉన్న పటిష్టమైన పునాదులకు దక్కిన గుర్తింపు. ఆట ముగిసిన తర్వాత కెప్టెన్ కళ్ళలో మెరిసిన ఆనంద బాష్పాలు, మైదానం చుట్టూ జాతీయ జెండాతో ఆటగాళ్లు చేసిన ప్రదక్షిణలు ప్రతి భారతీయుడి గుండెను గర్వంతో నింపేశాయి.

ఈ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టింది, రాబోయే ఐసీసీ టోర్నీలకు ఒక బలమైన హెచ్చరికగా మారింది. న్యూజిలాండ్ జట్టు క్రమశిక్షణతో కూడిన పోరాటాన్ని ప్రదర్శించినా, భారత ఆటగాళ్లలోని గెలవాలనే కసి ముందు అది సరిపోలేదు. స్టేడియంలో మారుమోగిన వందేమాతరం నినాదాలు, గెలుపు తర్వాత ఆటగాళ్లు ఒకరినొకరు హత్తుకుని సంబరాలు చేసుకున్న దృశ్యాలు క్రీడాభిమానుల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతాయి. ఈ గెలుపు స్ఫూర్తితో భారత క్రికెట్ ముమ్ముందు మరిన్ని శిఖరాలను అధిరోహిస్తుందని, అన్ని ఫార్మాట్లలోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండో టీ20 ప్రపంచకప్ టైటిల్ భారత క్రీడా చరిత్రలో ఒక అజరామరమైన ఘట్టంగా నిలిచిపోతుంది.



తేజస్విని
హైదరాబాద్

# నేపాల్ లో రాజకీయ నవశకం

■ మారనున్న పొరుగుదేశం రాజకీయ ముఖచిత్రం ■ నేపాల్ సాధారణ ఎన్నికలలో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఘన విజయం ■ బాలేంద్ర షా నాయకత్వంలో ఏర్పాటు కానున్న కొత్త ప్రభుత్వం ■ పాతతరం పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపిన , యువతరం ■ తమలో రగులుతున్న మార్పు కలను సాకారానికి శ్రీకారం

నేపాల్ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న పాత రాజకీయ నాయకత్వానికి స్వస్తి పలుకుతూ, సరికొత్త శకానికి నేపాల్ ప్రజలు నాంది పలికారు. ఇటీవల జరిగిన 2026 సాధారణ ఎన్నికలలో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఘన విజయం సాధించి, రాపర్ నుండి రాజకీయ నాయకుడిగా మారిన బాలేంద్ర షా దేశానికి కొత్త ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ చారిత్రాత్మక ఎన్నికల ఫలితాలు పాతతరం పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపుతూ,యువతలో రగులుతున్న మార్పు కలను సాకారం చేశాయి. ఒకప్పుడు ఖాట్మండు మేయర్‌గా సంచలనాలు సృష్టించిన 35 ఏళ్ల బాలెన్ షా, ఇప్పుడు నేపాల్ దేశానికి అత్యంత పిన్న వయస్కుడైన, తొలి మధేశీ ప్రధానమంత్రి కాబోతున్నారు. గత సంవత్సరం దేశాన్ని కుదిపేసిన యువత తిరుగుబాటు తదనంతర పరిణామాలతో ఈ ఎన్నికలు జరిగాయి. అవినీతి, నిరుద్యోగం, రాజకీయ వారసత్వాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిన ప్రజలు తమ ఓటు హక్కుతో బాలేంద్ర షాకు తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టారు. ఈ అనూహ్య మార్పు నేపాల్ భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దబోతోంది, దీని ప్రభావం పొరుగు దేశమైన భారతదేశంపై ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.నేపాల్ రాజకీయ చరిత్రలో 2026 ఒక అద్భుతమైన మలుపుగా నిలిచిపోతుంది. దశాబ్దాలుగా పాతుకుపోయిన పాత తరం రాజకీయాలను గద్దె దించి, యువతరం సరికొత్త మార్పు వైపు అడుగులు వేసింది.

**నూతన ప్రధానిగా బాలేంద్ర షా: ఒక నవశకం**

2026 మార్చిలో జరిగిన ఎన్నికలు కేవలం అధికార మార్పిడి మాత్రమే కాదు, ఒక కొత్త రాజకీయ సిద్ధాంతానికి పునాది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ సాధించిన అనూహ్య ఆధిక్యం చూస్తుంటే నేపాల్ ప్రజలు ఎంతటి మార్పును కోరుకున్నారో స్పష్టంగా అర్థమవుతుంది. బాలేంద్ర షా నాయకత్వంలో ఈ పార్టీ దాదాపు 100 కి పైగా స్థానాలను గెలుచుకోవడం పాత రాజకీయ చదరంగంలో ఒక పెద్ద విస్ఫోటనం లాంటిది. ఖాట్మండు లోయ మొత్తం ఈ కొత్త పార్టీ ప్రభంజనంలో కొట్టుకుపోయింది, గతంలో ఎన్నడూ లేని విధంగా స్వతంత్ర భావజాలం ఉన్న అభ్యర్థులు చట్టసభల్లోకి అడుగుపెట్టారు. బాలేంద్ర షా తన విజయం ద్వారా అనేక సామాజిక అడ్డంకులను అధిగమించారు. 35 ఏళ్ల అతి పిన్న వయస్సులోనే దేశ అత్యున్నత పదవిని చేపట్టడం అనేది నేపాల్ యువతకు ఒక గొప్ప స్ఫూర్తిదాయకమైన విషయం. ఒక సామాన్య మధ్యతరగతి నేపథ్యం నుండి వచ్చి, మేయర్‌గా తన సత్తా చాటి, ఇప్పుడు ప్రధానమంత్రిగా ఎదగడం అనేది నేపాల్ రాజకీయాల్లో ఒక సరికొత్త అధ్యాయం. ఆయన సాధించిన మెజారిటీ ప్రజలు ఆయనపై ఉంచిన అచంచలమైన నమ్మకాన్ని, పాత వ్యవస్థపై ఉన్న అసహనాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

బాలేంద్ర షా ప్రస్థానం కేవలం ఒక వ్యక్తి విజయంగా కాకుండా, నేపాల్‌లోని ఒక విప్లవాత్మక సామాజిక మార్పుగా పరిగణించవచ్చు. సాంప్రదాయ రాజకీయ పార్టీలు కేవలం సిద్ధాంతాలకు, కుల మత సమీకరణాలకు పరిమితమైన వేళ, ఆయన ఒక టెక్నోక్రాట్ నాయకుడిగా పాలనలో ఆధునికతను, జవాబుదారీతనాన్ని ప్రవేశపెట్టారు. ఖాట్మండు మేయర్‌గా ఉన్న సమయంలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు దగ్గర చేయడం, ఆక్రమణల తొలగింపు, పారదర్శకమైన బడ్జెట్ నిర్వహణ వంటి చర్యలు ఆయనకు దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలలో తిరుగులేని ఆదరణను సంపాదించిపెట్టాయి. ఈ ప్రజాకర్షణే ఇప్పుడు ఆయనను దేశ ప్రధాని పీఠం వరకు చేర్చి, పాత తరం రాజకీయ నాయకుల ఆధిపత్యానికి తెరదించింది.

మరోవైపు, బాలేంద్ర షా విజయం నేపాల్ సరిహద్దు దాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చనీయాంశమైంది. దక్షిణ ఆసియాలో ఒక యువ ఇంజనీర్, ఎటువంటి రాజకీయ వారసత్వం లేకుండా దేశ అత్యున్నత పదవిని దక్కించుకోవడం అనేది ప్రజాస్వామ్య పటిష్టతకు నిదర్శనం. యువత కేవలం సోషల్ మీడియాలో నిరసనలకు పరిమితం కాకుండా, తమ ఓటుతో ఒక దేశ భవిష్యత్తును ఎలా తిరగరాయవచ్చో ఈ ఎన్నికలు నిరూపించాయి. ఆయన రాకతో నేపాల్ విదేశాంగ విధానం మరింత స్వతంత్రంగా ఉంటుందని, పొరుగు దేశాలతో సంబంధాలు కేవలం భావోద్వేగాల మీద కాకుండా అభివృద్ధి, పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన సాగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

**పాతతరం వైఫల్యం:**

దశాబ్దాల పాటు నేపాల్‌ను ఏలిన కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ, నేపాలీ కాంగ్రెస్ పార్టీలు ఈ ఎన్నికల్లో మట్టికరిచాయి. వారసత్వ రాజకీయాలు, ఒకే వ్యక్తులు పదేపదే పదవులను పంచుకోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని కలిగించింది. గత పదేళ్లుగా అభివృద్ధి కంటే రాజకీయ కుమ్ములాటలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం మెరుగుపడలేదు, ఇది ఓటర్ల ఆగ్రహానికి ప్రధాన కారణంగా నిలిచింది. పాత పార్టీలు ప్రజల నాడిని పట్టుకోవడంలో విఫలమయ్యాయని ఈ ఫలితాలు నిరూపించాయి.ముఖ్యంగా కేపీ శర్మ ఓలీ తన పట్టున్న ఝాపా 5 నియోజకవర్గంలోనే ఓడిపోవడం పాత తరం రాజకీయాల పతనాన్ని సూచిస్తోంది. ప్రజలు కేవలం అబద్ధపు హామీలను నమ్మడం మానేసి, క్షేత్రస్థాయిలో పని చేసే నాయకత్వం కావాలని నిరూపించారు. విపక్షాలు కేవలం తమ మధ్య ఉన్న విభేదాలను సరిదిద్దుకోవడంలోనే సమయాన్ని వృథా చేశాయి తప్ప, దేశ భవిష్యత్తు కోసం ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించలేకపోయాయి. ఈ వ్యూహరహిత పోకడలే వారిని రాజకీయ తెరమరుగు చేశాయి, ఇప్పుడు వారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన స్థితిలో ఉన్నారు.

జెన్-జీ తిరుగుబాటు ప్రభావం:

నేపాల్‌లో 2025 సెప్టెంబర్‌లో వచ్చిన యువత తిరుగుబాటు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అప్పటి ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై పెట్టిన ఆంక్షలు అగ్నిలో ఆజ్యం పోశాయి. తమ గొంతును నొక్కేయాలని చూసిన పాత తరం నాయకులపై యువత వీధి పోరాటానికి దిగింది. ఈ పోరాటంలో 77 మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ రక్తతర్పణం ప్రజల్లో పాత ప్రభుత్వంపై తీవ్ర ద్వేషాన్ని పెంచింది, అది ఎన్నికల నాటికి ఒక పెను ఉప్పెనలా మారింది. ప్రభుత్వం అనుసరించిన అణచివేత ధోరణి యువతలో భయం కంటే ఎక్కువగా ధిక్కార స్వరాన్ని పెంచింది, ఇది నేరుగా బ్యాలెట్ బాక్సుల వద్ద ప్రతిఫలించింది. ఈ ఉద్యమం కేవలం నిరసనలకు మాత్రమే పరిమితం కాకుండా, రాజకీయ వ్యవస్థలో సమూల మార్పులకు దారితీసింది. గతంలో రాజకీయాలకు దూరంగా ఉండే లక్షలాది మంది యువకులు, విద్యార్థులు ఈ తిరుగుబాటు తర్వాత దేశ భవిష్యత్తును తామే నిర్ణయించాలని నిర్ణయించుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో తమపై విధించిన ఆంక్షలను సవాలు చేస్తూనే, క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరచడానికి డిజిటల్ వేదికలను అద్భుతంగా వాడుకున్నారు. రాజకీయాలంటే కేవలం కుర్చీలాట కాదని, అది పౌరుల ప్రాథమిక హక్కుల రక్షణ అని జెన్-జీ తరం బలంగా చాటిచెప్పింది. ఈ చైతన్యం ఫలితంగానే దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయిలో యువ ఓటర్ల నమోదు ప్రక్రియ జరిగింది.చివరగా, ఈ జెన్-జీ తిరుగుబాటు నేపాల్ భవిష్యత్తును ఒక సరికొత్త పథంలోకి నడిపించింది. నేటి యువతకు కావాల్సింది డొల్ల హామీలు కాదు, వాస్తవ రూపంలో కనిపించే అభివృద్ధి అని ఈ ఫలితాలు ప్రపంచానికి చాటిచెప్పాయి. అవినీతి లేని వ్యవస్థ కోసం జరిగిన ఈ పోరాటం, ఇతర దేశాల్లోని యువతకు కూడా ఒక గొప్ప పాఠంగా నిలిచింది. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతును నొక్కడం ఎవరికీ సాధ్యం కాదని, ముఖ్యంగా చైతన్యవంతమైన యువత తలచుకుంటే దశాబ్దాల రాజకీయ సామ్రాజ్యాలు సైతం కూలిపోతాయని నేపాల్ తిరుగుబాటు నిరూపించింది.

**భారతదేశంపై ప్రభావం:**

భారతదేశం, నేపాల్ మధ్య ఉన్న సంబంధాలు చాలా లోతైనవి, చారిత్రకమైనవి. బాలేంద్ర షా భారతదేశంలోని కర్ణాటక రాష్ట్రంలో ఇంజనీరింగ్ అభ్యసించడం ఒక సానుకూల అంశం. అక్కడ చదువుకోవడం వల్ల ఆయనకు భారతదేశ సం స్కృతి, రాజకీయ వ్యవస్థలు, మౌలిక సదుపాయాల కల్పనపై మంచి అవగాహన ఉంది. ఇది భవిష్యత్తులో రెండు దేశాల మధ్య వాణిజ్య, సాంకేతిక సహకారాన్ని పెంపొందించడానికి, జల విద్యుత్ ప్రాజెక్టుల వంటి కీలక రంగాలలో ఒప్పందాలను కుదుర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడవచ్చు. భారత్ తన పొరుగు దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడటాన్ని ఎప్పుడూ స్వాగతిస్తుంది.ఈ విద్యా నేపథ్యం వల్ల భారతదేశంలోని అభివృద్ధి నమూనాలను నేపాల్‌లో అమలు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా డిజిటల్ ఇండియా వంటి పథకాల స్ఫూర్తితో నేపాల్‌లో కూడా డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ వంటి రంగాల్లో భారత్‌తో కలిసి పని చేయడానికి ఆయన మొగ్గు చూపవచ్చు. ఒక ఇంజనీర్‌గా ఆయనకు మౌలిక సదుపాయాల కల్పనపై ఉన్న పట్టు, సరిహద్దుల గుండా సాగే రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి, తద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచడానికి దోహదపడుతుంది.అయితే, బాలేంద్ర గతంలో మేయర్‌గా ఉన్నప్పుడు చేసిన కొన్ని జాతీయవాద వ్యాఖ్యలు భారత దౌత్య వర్గాల్లో కొంత ఆందోళన కలిగించాయి. సరిహద్దు వివాదాలు లేదా సాంస్కృతిక అంశాలపై ఆయన తీసుకునే కఠిన నిర్ణయాలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కానీ, ఒక దేశ ప్రధానిగా ఆయన భావోద్వేగాల కంటే దేశ ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్ పట్ల ఆయన అవలంబించే విదేశాంగ విధానం దక్షిణాసియా రాజకీయా లను, ముఖ్యంగా చైనా ప్రభావంపై పోరాటాన్ని ప్రభావితం చేయనుంది.గత ప్రభుత్వాల వలె చైనా వైపు అతిగా మొగ్గు చూపకుండా, భారత దేశంతో సమానమైన దూరాన్ని పాటిస్తూనే నేపాల్ ప్రయోజనాలను కాపాడుకోవడం ఆయన ముందున్న పెద్ద సవాలు. నేపాల్‌లో పెరుగుతున్న చైనా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనలో వారి పాత్రపై భారత్ ఎప్పుడూ నిఘా ఉంచుతుంది. బాలేంద్ర షా తన నేపాల్ ఫస్ట్ విధానంతో ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య సమతుల్యతను ఎలా కాపాడతారన్నది గమనించదగ్గ విషయం. ఆయనకు ఉన్న ఆధునిక ఆలోచనా దృక్పథం వల్ల, పాత వివాదాలను పక్కన పెట్టి, ఆర్థికాభివృద్ధి ప్రాతిపదికన భారత్‌తో కొత్త సంబంధాలను నిర్మిస్తారని దౌత్యవేత్తలు ఆశిస్తున్నారు.

**నేపాల్ భవిష్యత్తు:**

నేపాల్ ఇప్పుడు ఒక క్లిష్టమైన మలుపులో ఉంది. బాలేంద్ర షా ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం. గత కొన్నేళ్లుగా పర్యాటక రంగం దెబ్బతినడం, ద్రవ్యోల్బణం, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఒక టెక్నోక్రాట్ నాయకుడిగా బాలెన్ షా సాంకేతికతను ఉపయోగించి పాలనలో పారదర్శకతను పెంచుతారని, తద్వారా సిస్టమ్‌లో పాతుకుపోయిన అవినీతిని అరికడతారని దేశ ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ఖాట్మండు మేయర్‌గా ఆయన చూపిన చొరవ, ఇప్పుడు దేశవ్యాప్తంగా పాలనా సంస్కరణలకు నాంది పలకనుంది. ఆర్థికంగా నేపాల్ ప్రధానంగా విదేశీ మారక ద్రవ్యం కోసం పర్యాటక రంగం మరియు విదేశాల్లో పనిచేసే తమ పౌరులు పంపే నిధులపై ఆధారపడి ఉంది. అయితే, ఈ రెండూ అస్థిరంగా ఉండటం వల్ల దేశం తరచుగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. బాలేంద్ర షా తన ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో స్వయం సమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయాల్సి ఉంది. ముఖ్యంగా జల విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఎగుమతులు పెంచడం, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడం ద్వారా దిగుమతుల భారాన్ని తగ్గించడం వంటివి ఆయన ప్రాధాన్యతలుగా ఉండబోతున్నాయి.

అంతేకాకుండా, విద్యా వ్యవస్థను ఆధునీకరించడం, స్థానికంగా పరిశ్రమలను స్థాపించి యువత విదేశాలకు వలస వెళ్లడాన్ని ఆపడం వంటి అంశాలపై ఆయన తక్షణమే దృష్టి సారించాల్సి ఉంది. ప్రతి ఏటా లక్షలాది మంది మేధావులు, కార్మికులు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు మరియు యూరప్‌కు వలస పోవడం వల్ల నేపాల్‌లో మానవ వనరుల కొరత ఏర్పడుతోంది. దీనిని అరికట్టడానికి స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా యువతను స్వదేశంలోనే ఉంచుకోవాలని ఆయన యోచిస్తున్నారు. విద్యార్థులు కేవలం సర్టిఫికెట్ల కోసం కాకుండా, ఉపాధిని ఇచ్చే నైపుణ్యాల కోసం చదువుకునేలా పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకురావడం ఆయన లక్ష్యం.చివరగా, నేపాల్ భవిష్యత్తు ఇప్పుడు ఈ యువ ప్రధాని తీసుకునే సాహసోపేతమైన నిర్ణయాలు, ఆయన అమలు చేసే సంస్కరణలపైనే ఆధారపడి ఉంది. పర్యావరణ పరిరక్షణ, హిమాలయాల భద్రత మరియు పెరుగుతున్న పట్టణీకరణ మధ్య సమతుల్యతను సాధించడం ఆయన ముందున్న మరో ముఖ్యమైన పని. బాలేంద్ర షా విజయం కేవలం నేపాల్‌కే కాకుండా, యావత్ దక్షిణాసియాలో యువ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకాన్ని పెంచింది. ఆయన గనుక విజయం సాధిస్తే, అది ఆధునిక నేపాల్ నిర్మాణానికి మలుపురాయి అవుతుంది.

# 99 రోజుల షార్ట్ టర్మ్ ప్లాన్.. దేనికోసం

■ వ్యవస్థ ప్రక్షాళనకా? ఎన్నికల వ్యూహానికా? ■ తెలంగాణ రాజకీయ యవనికపై మరో భారీ ప్రయోగం దేనికి సంకేతం ■ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తెరపైకి తెచ్చిన ఒక డ్రామానా? ■ ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అన్యాయం ■ అట్టడుగున అర్హుడు.. అధికార పీఠంపై అనర్హుడవుతున్న వైనం

వెంక గారి భూమయ్య
9848559863

తెలంగాణ రాజకీయ యవనికపై మరో భారీ ప్రయోగానికి తెరలేచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణను ప్రకటించింది. జూన్ 12 వరకు సాగే ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేరవేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతోంది. అయితే, క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవాలు, జిల్లా కలెక్టర్ల పనితీరు, గత ప్రభుత్వాల అనుభవాలను బేరీజు వేస్తే.. ఇది నిజంగా పేదవాడి భవిష్యత్తును మారుస్తుందా? లేక కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తెరపైకి తెచ్చిన ఒక డ్రామాగా మిగిలిపోతుందా? అన్న సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ల కర్తవ్యం..ప్రజల కోసమా? ప్రభుత్వ కోసమా?**

సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు చాలా ఘాటైన ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లే ప్రభుత్వానికి కళ్లు, చెవులు అని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే ప్రజల కష్టాలు అర్థం కావని పేర్కొన్నారు. ఇది వినడానికి చాలా బాగున్నప్పటికీ, ఆచరణలో మాత్రం కలెక్టర్ల తీరు ఎప్పుడూ ప్రశ్నార్థకంగానే ఉంటోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, జిల్లా యంత్రాంగం ఆ పార్టీ అజెండాను అమలు చేసే యంత్రంలా మారిపోతోందనే విమర్శ ఉంది. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల మంజూరు వంటి విషయాల్లో రాజకీయ జోక్యం పరాకాష్టకు చేరుతోంది. కలెక్టర్ల వద్ద వేలాది ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతుంటే, ప్రభుత్వం చెప్పే ప్రజా పాలన ఎవరి కోసం? అన్నది సామాన్యుడి ప్రశ్న. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని కలెక్టర్ల వద్ద కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు ఉన్నాయి. కానీ, వాటిని పరిష్కరించాల్సిన కలెక్టర్లు అధికార ప్రభుత్వానికి ముగ్గు చూపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇందిరమ్మ ఇళ్లు ...అనర్హుల ఉత్సాహం.. అర్హుల కన్నీళ్లు!**

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అనేది దశాబ్దాలుగా ఒక పెద్ద స్కామ్‌లా మారుతోంది. నిజమైన పేదవాడు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న వారు దరఖాస్తు పట్టుకుని అధికారుల చుట్టూ తిరుగుతుంటే, రాజకీయ పలుకుబడి ఉన్నవారు, ఇప్పటికే పక్కా ఇళ్లు ఉన్నవారే మళ్లీ లబ్ధిదారులుగా ఎంపికవుతున్నారు. కలెక్టర్ల టేబుళ్ల మీద ఫిర్యాదులు గుట్టలుగా పడి ఉన్నా, అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మౌనం వహిస్తున్నారు. అర్హులైన పేదలకు పథకాలు అందకపోవడమే ప్రభుత్వాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి ప్రధాన కారణం. గతంలో అనేక ప్రభుత్వాలు ఈ అన్యాయం వల్లే కుప్పకూలాయి. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే బాటలో నడిస్తే, ప్రజా పాలన అనే మాటకు అర్థమే ఉండదు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకపోతే, ఈ 99 రోజుల ప్రణాళిక కేవలం అనర్హులకు పట్టాభిషేకం చేసినట్లవుతుంది.

**హరీశ్ రావు విమర్శలు.. కాలయాపన క్రియేటివిటీ?**

ప్రతిపక్ష నేత హరీశ్ రావు ఈ 99 రోజుల ప్రణాళికను ఒక సినిమా డ్రామాగా కొట్టిపారేయడంలో కొంత వాస్తవం లేకపోలేదు. రెండు సంవత్సరాల కాలంలో చేయలేని పనిని కేవలం 90 రోజుల్లో ఎలా పూర్తి చేస్తారు? అన్న ఆయన ప్రశ్న ప్రజాస్వామ్యవాదులను ఆలోచింపజేస్తోంది. ధరణి సమస్యలు, భూసేకరణ, ఇసుక మాఫియా వంటి జటిలమైన సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించడం సాధ్యమేనా? ఒకవైపు ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ, మరోవైపు ఇన్ని పథకాలకు నిధులు ఎలా సమకూరుస్తారు? అధికారులకు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇస్తే సరిపోదు, క్షేత్రస్థాయిలో ప్రతి పైసా అర్హుడికే చెందేలా చూసే పారదర్శకత కావాలి. ప్రతిపక్షాల విమర్శలను కేవలం రాజకీయంగా చూడకుండా, అందులోని లోపాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**ప్రభుత్వ యంత్రాంగంపై అసంతృప్తి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కొందరు కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. ఆషామాషీగా ఐఏఎస్ కాలేరు అని ఆయన అన్న మాట అధికారుల నిర్లక్ష్యాన్ని వేలెత్తి చూపుతోంది. ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఫల్యం చెందితే, ఆ నష్టం కేవలం ప్రభుత్వానికే కాదు, యావత్ రాష్ట్ర ప్రజలకు జరుగుతుంది. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కలెక్టర్లు ఉదాసీనంగా ఉండటం వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. 99 రోజుల ఈ ప్రణాళికలోనైనా అధికారులు తమ పాత పద్ధతులను మార్చుకోకపోతే, ఈ విప్లవాత్మక మార్పు కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది. అధికారులు ప్రజా సేవకులుగా కాకుండా, అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది.

99 DAYS ACTION PLAN


**సామాన్యుడి ఆశ.. వ్యవస్థలో లోపాలు**

రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అక్కడ మధ్యాహ్న భోజనం నాణ్యతపై కలెక్టర్లే స్వయంగా పర్యవేక్షించాలని సీఎం చెప్పడం మంచిదే. కానీ, కేవలం ఒక రోజు కలెక్టర్ వెళ్లి భోజనం చేసినంత మాత్రాన వ్యవస్థ మారిపోదు. నిరంతర నిఘా, అవినీతిరహిత పాలన ఉన్నప్పుడే మార్పు సాధ్యం. ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో జరిగే అక్రమాలు, రేషన్ కార్డుల ఏరివేతలో జరిగే రాజకీయ వివక్ష సామాన్యుడిని నిరాశకు గురిచేస్తున్నాయి. పేదవాడికి కావాల్సింది అద్భుతమైన ప్రకటనలు కాదు, ఆకలి తీర్చే రేషన్ కార్డు, తల దాచుకోవడానికి ఒక ఇల్లు, పిల్లల చదువుకు భరోసా. కానీ, క్షేత్రస్థాయిలో ఈ విజ్ఞప్తులు అధికారుల చెవికి చేరడం లేదు.

**మార్పు ఎక్కడ మొదలవ్వాలి?**

ఏ ప్రభుత్వం వచ్చినా, ఎన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టినా వాటి విజయం కేవలం ఆచరణపైనే ఆధారపడి ఉంటుంది. 99 రోజుల ప్రణాళిక అనేది కేవలం ఎన్నికల ముందు ఇచ్చే ఒక బూస్ట్ లా కాకుండా, పరిపాలనలో శాశ్వత సంస్కరణలకు నాంది కావాలి. కలెక్టర్లు కేవలం అధికార పార్టీకి ముగ్గు చూపడం ఆపి, రాజ్యాంగం పట్ల, ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలి. లేకపోతే విపక్షాలు విమర్శిస్తున్నట్లుగా ఇది మరో విఫల ప్రయోగంగా, కాలయాపన తంతుగా మిగిలిపోతుంది. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే, ముందుగా ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల్లో జరుగుతున్న అనర్హుల పండగను అరికట్టాలి. అప్పుడే తెలంగాణ రాష్ట్రం రైజింగ్ విజన్ దిశగా అడుగులు వేస్తుంది. అసలైన పేదవాడి గడపకు సంక్షేమం చేరిన రోజే ప్రజా పాలనకు అసలైన సార్థకత.

# భయం వీడితేనే పోటీ పరీక్షలలో విజయం



నేటి సమాజంలో ఉద్యోగం సాధించాలంటే చాలా మందికి ముందుగా గుర్తుకు వచ్చేది పోటీ పరీక్షలు. కానీ "పోటీ పరీక్ష" అనే మాట వినగానే చాలా మంది యువతలో భయం మొదలవుతుంది. "నేను రాయగలనా?", "విజయం సాధించగలనా?" అనే అనేక సందేహాలు మనస్సును వెంటాడుతుంటాయి. నిజానికి పోటీ పరీక్షలు భయపడాల్సినవి కావు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమే. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ముందు మనస్సును బలంగా తయారు చేసుకోవాలి. భయం, ఆందోళన, నిరుత్సాహం ఇవి విజయానికి పెద్ద అడ్డంకులు. "నేను సాధిస్తాను" అనే ఆత్మవిశ్వాసం ముందుగా ఉండాలి. ఇతరులతో పోల్చుకోవడం కంటే మన సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలి. రోజూ కొంత సమయం ధ్యానం, వ్యాయామం లేదా నడక చేయడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. మానసిక స్థైర్యం ఉంటే చదువు మీద ఏకాగ్రత పెరుగుతుంది. పోటీ పరీక్షలో విజయం సాధించాలంటే ముందుగా ఆ పరీక్ష గురించి పూర్తిగా తెలుసుకోవాలి. పరీక్షా విధానం, సిలబస్, మార్కుల విధానం, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు వంటి అంశాలను పరిశీలించడం చాలా ముఖ్యం. గత ప్రశ్నాపత్రాలను విశ్లేషిస్తే ఏ అంశాలపై ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయి, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారు అనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఇది చదివే ప్రణాళికను సులభంగా రూపొందించడానికి సహాయపడుతుంది. సరైన ప్రణాళిక లేకుండా చదవడం వల్ల ఎక్కువ శ్రమ పడినా ఫలితం ఆశించినంతగా రాకపోవచ్చు. అందుకే రోజువారీ, వారాంత ప్రణాళికను రూపొందించుకోవాలి. సిలబస్‌ను చిన్న చిన్న భాగాలుగా విభజించి చదవడం మంచిది. చదివిన విషయాలను తరచుగా పునరావృతం చేయాలి. మాక్ టెస్టులు, ప్రాక్టీస్ పేపర్లు రాయడం ద్వారా పరీక్షా అనుభవం వస్తుంది. అలాగే సమయపాలన అలవాటు అవుతుంది. సాధన ఎక్కువైతే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. పోటీ పరీక్షల్లో విజయం కేవలం చదువుతోనే కాదు, కొన్ని మెళుకువలతో కూడా సాధ్యమవుతుంది. మొదటగా సమయాన్ని సరిగ్గా వినియోగించడం నేర్చుకోవాలి. పరీక్షలో ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలి అనే విషయాన్ని ముందుగానే సాధన ద్వారా తెలుసుకోవాలి. సులభమైన ప్రశ్నలను ముందుగా ప్రయత్నించడం, సందేహం ఉన్న ప్రశ్నలను తరువాత చూడడం మంచిది. అలాగే ప్రశ్నను పూర్తిగా చదివి సమాధానం ఇవ్వడం చాలా ముఖ్యం. చిన్న చిన్న తప్పులు కూడా మార్కులు కోల్పోయేలా చేస్తాయి. పోటీ పరీక్షలు జీవితానికి ముగింపు కాదు, అవకాశాలకి ఒక ద్వారం మాత్రమే. భయంతో వెనక్కి తగ్గితే అవకాశాలు కోల్పోతారు. కానీ పట్టుదలతో, క్రమశిక్షణతో, సరైన సాధనతో ముందుకు సాగితే విజయం మీదే అవుతుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్, 9493613555.**

# బిజినెస్

# మార్కెట్లలో బ్లాక్ మండే

## సెన్సెక్స్ 1352.74 పాయింట్ల నష్టం-నిఫ్టీ 422.40 పాయింట్ల నష్టం

## -ఇన్వెస్టర్ల 14 లక్షల కోట్ల సంపద ఆవిరి..



భారత స్టాక్ మార్కెట్ లో ఎక్కడ చూసినా ఎరుపుమయంగా కనపడుతోంది సోమవారం మార్కెట్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ 2,300 పాయింట్లకు పైగా పతనమై 76,520 వద్దకు చేరుకోగా.. నిఫ్టీ 50 కూడా 700 పాయింట్లు నష్టపోయి 23,700 స్థాయికి పడిపోయింది. ఈ భారీ పతనం కారణంగా ఇన్వెస్టర్ల సంపద దాదాపు 14 లక్షల కోట్ల రూపాయలు తుడిచిపెట్టుకుపోయింది. ముఖ్యంగా టాటా స్టీల్, ఎల్ అండ్ టి, ఎస్బీఐ, మారుతీ సుజుకీ వంటి దిగ్గజ సంస్థల షేర్లు 5 శాతం మేరా పడిపోయాయి. మార్కెట్ ఇలా పేకమేడలా కూలిపోవడానికి ప్రధానంగా కొన్నికారణాలు కనిపిస్తున్నాయి.

**సూచీల గమనం ఇలా..**

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 1862 పాయింట్ల నష్టంతో 77,056.75 వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,424.55 వద్ద కనిష్ఠాన్ని తాకింది.

చివరికి 1352.74 పాయింట్ల నష్టంతో 77,566.16 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఓ దశలో 23,697.80 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 422.40 పాయింట్ల నష్టంతో 24,028.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 53 పైసలు క్షీణించి 92.35గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా స్టాక్స్ మాత్రమే రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 104.62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5108 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నిన్నటి అమెరికన్ మార్కెట్లతో పాటు నేటి ఆసియా మార్కెట్లూ నష్టపోయాయి

**మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధం:**

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణించారనే వార్తలు రావడంతో పరిస్థితులు మరింత విషమించాయి. ఇరాన్ కూడా డ్రోన్ దాడులతో విరుచుకుపడుతోంది. ఈ అనిశ్చితి ప్రపంచ ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది.

**ముడి చమురు ధర:**

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ముడి చమురు సరఫరా ఆగిపోతుందనే భయం నెలకొంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 30 శాతం పెరిగి బ్యారెల్ కు 118 డాలర్ల పైకి చేరింది. 2022 రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత చమురు ధరలు మళ్లీ 100 డాలర్ల మార్కును దాటడం ఇదే మొదటిసారి.

**విదేశీ పెట్టుబడిదారుల ఎగ్జిట్:**

విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి నిధులను భారీగా వెనక్కి తీసుకుంటున్నారు. మార్చి మొదటి వారంలోనే దాదాపు 16,000 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించారు. గడిచిన నాలుగు రోజుల్లోనే సుమారు 21,829 కోట్ల రూపాయల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి.

**పాతాళానికి రూపాయి విలువ:**

చమురు ధరల పెరుగుదల భారత రూపాయిపై తీవ్ర ప్రభావం చూపింది. డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ 0.5 శాతం బలహీనపడి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 92.19 వద్దకు పడిపోయింది. దిగుమతి ఖర్చులు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

**అమెరికా బాండ్ యీల్డ్స్ పెరుగుదల:**

అమెరికాలో ట్రెజరీ బాండ్లపై వడ్డీ రేట్లు పెరిగి 4.2 శాతానికి చేరాయి. ప్రభుత్వ బాండ్లలో సురక్షితమైన, ఎక్కువ రాబడి వస్తున్నప్పుడు.. ఇన్వెస్టర్లు రిస్క్ ఎక్కువగా ఉండే స్టాక్ మార్కెట్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటారు.

**అంతర్జాతీయ మార్కెట్ల పతనం:**

భారత మార్కెట్ ఒక్కటే కాదు.. ఆసియాలోని ఇతర ప్రధాన మార్కెట్లు కూడా కుప్పకూలాయి. జపాన్ నిక్కీ 6 శాతం, దక్షిణ కొరియా కోస్పి 8 శాతం మేర నష్టపోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భయానక వాతావరణం భారత మార్కెట్లపై ప్రతిబింబించింది.

**ద్రవ్యోల్బణం :**

యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే ముడి చమురు ప్రభావంతో భారత్ లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండదు. దీనివల్ల సామాన్యుడి ఈఎంఐలు తగ్గే ఛాన్స్ ఉండదు.

# సామాజిక మాధ్యమలలో ప్రచారం సరికాదు

## యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్

హైదరాబాద్:-

అత్యున్నతమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నామని, సామాజిక మాధ్యమాలలో ప్రచారమవుతున్న ఆరోపణలను ఖండిస్తూ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు.


"కింగ్‌ఫిషర్ బీర్ బాటిల్ లోపల చేప ఉందని ఆరోపిస్తూ సామాజిక మాధ్యమాలలో ప్రచారంలో ఉన్న నివేదికలను మేము చూశాము. ఈ వాదనలు తప్పుదారి పట్టించేవి మరియు మా బ్రాండ్ ఖ్యాతిని దెబ్బతీసే ప్రమాద స్వభావం కలవి అన్నారు.

మా అన్ని తయారీ కేంద్రాలలో కఠినమైన ప్రపంచ నాణ్యత, భద్రత మరియు పరిశుభ్రత ప్రమాణాలను యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనుసరిస్తుందిలన్నారు. మా బాట్లింగ్ లైన్లు పూర్తిగా ఆటోమేటెడ్ చేయబడ్డాయి మరియు సీలు చేసిన వాతావరణంలో అవి పనిచేస్తాయి. చట్టం ప్రకారం అవసరమైన విధంగా అత్యున్నత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మా ఉత్పత్తులు ఉన్నాయని నిర్ధారించుకోవడానికి, ఉత్పత్తి యొక్క ప్రతి దశలోనూ పలు మార్లు నాణ్యత తనిఖీలు నిర్వహించబడతాయన్నారు. ఈ విస్తృత స్థాయి మార్గదర్శకాల దృష్ట్యా, సామాజిక మాధ్యమాలలో జరుగుతున్న ప్రచార తరహా సంఘటన జరగడం అసంభవం. రిటైల్ కస్టమర్, భాగస్వామ్యంతో మేము ఈ అంశాన్ని సమీక్షిస్తున్నాము. అవసరమైన పక్షంలో తగిన చర్యలు తీసుకుంటాము. అందువల్ల ధృవీకరించబడని సమాచారాన్ని పంపిణీ చేయరాదని మీడియా సంస్థలు మరియు ప్రజలను మేము అభ్యర్థిస్తున్నాము. అత్యున్నత నాణ్యత గల ఉత్పత్తులను పంపిణీ చేయడానికి , వినియోగదారుల విశ్వాసం మరియు భద్రతను నిర్ధారించడానికి యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ కట్టుబడి ఉంది అని చెప్పారు

# దక్షిణ భారత ఎంఎస్ఎంఈలకు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మద్దతు

దక్షిణ భారతదేశంలోని చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే ప్రధాన శక్తి. కోయంబత్తూరులోని టెక్స్టైల్ క్లస్టర్లు, చెన్నైలోని ఆటో కాంపోనెంట్ తయారీదారులు, హైదరాబాద్‌లోని ట్రేడర్లు, బెంగళూరులోని స్టార్టప్ వ్యాపారాలు వృద్ధికి మూలాధారం. అయితే, సమయానికి, అవసరానికి తగిన ఆర్థిక సహాయం అందకపోవడం చిన్న వ్యాపారాల పెరుగుదలకు అడ్డంకి. ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్థానిక రిలేషన్‌షిప్ బ్యాంకింగ్, అనుకూల రుణాలు మరియు డిజిటల్ సౌకర్యాల ద్వారా ఈ లోటును భర్తీ చేస్తోంది.

బ్యాంక్ దక్షిణ భారత మార్కెట్లలో ఉద్దేశ్యపూర్వకంగా విస్తరిస్తూ, స్థానిక వ్యాపార కేంద్రాలకు దగ్గరగా ఉంటోంది. చెన్నై, కోయంబత్తూరు, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో 825 కంటే ఎక్కువ టచ్‌పాయింట్లతో ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వ్యాపారుల దగ్గరలో ఉంది. ఇక్కడి బ్రాంచీలు కేవలం లావాదేవీ కేంద్రాలుగా కాకుండా, వ్యాపార బ్యాంకింగ్ హబ్‌లుగా పనిచేస్తూ కరెంట్ అకౌంట్లు, నగదు నిర్వహణ,



ట్రేడ్ ఫైనాన్స్, వర్కింగ్ క్యాపిటల్ సపోర్ట్ వంటి సేవలను అందిస్తున్నాయి.

ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ చిన్న వ్యాపారాల కోసం అనుకూల రుణాలు అందిస్తోంది. ఇన్వెంటరీ కొనుగోళ్లు, యంత్రాల అప్‌గ్రేడ్, రిటైల్ స్టోర్లు, సీజనల్ క్యాష్ ఫ్లో నిర్వహణ వంటి అవసరాల కోసం సౌకర్యవంతమైన గడువులు, పోటీ రేట్లు, సరళమైన ప్రక్రియలతో రుణాలు అందుతున్నాయి. ప్రధాన రిటైల్ సెక్యూర్డ్ వ్యాపారాలు, వాహన రుణాలు, మైక్రో బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్, గోల్డ్ లోన్స్ వంటి రుణాలు ఎంఎస్ఎంఈల పెరుగుదలకు బలాన్ని ఇస్తున్నాయి.

డిజిటల్ మార్పును కూడా ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వేగవంతం చేస్తోంది. ు= ఆధారిత చెల్లింపులు, కరెంట్ అకౌంట్లు, మొబైల్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు ఎంఎస్ఎంఈలకు వసూళ్లు సులభం, సరఫరాదారులకు చెల్లింపులు వేగవంతం చేస్తాయి. ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క రిలేషన్‌షిప్ ఆధారిత మోడల్, అనుకూల రుణాలు, వేగవంతమైన నిర్ణయాలు మరియు డిజిటల్ సామర్థ్యాల కలయిక దక్షిణ భారత ఎంఎస్ఎంఈలకు విశ్వసనీయ వృద్ధి భాగస్వామిగా మారుస్తోంది.

# అబ్బీబస్-ఉబర్ ఇంటర్‌సిటీ బస్సు బుకింగ్ భాగస్వామ్యం

భారతదేశంలోని ప్రయాణకారులకు అబ్బీబస్ మరియు ఉబర్ భాగస్వామ్యం ద్వారా ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లు సులభంగా పొందవచ్చు. ఉబర్ యాప్‌లోనే అబ్బీబస్ యొక్క విస్తృత రూట్‌లు, బస్సు ఆపరేటర్ల నెట్‌వర్క్ ఉపయోగించి టిక్కెట్లు బుక్ చేయవచ్చు. ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా 6 లక్షలకు పైగా రూట్లు, 6,200 కంటే ఎక్కువ బస్సు ఆపరేటర్లు యూజర్లకు అందుబాటులో ఉంటారు.

యూజర్లు ఉబర్ యాప్ హోమ్ లేదా సర్వీసెస్ విభాగంలో "ఇంటర్‌సిటీ" ఎంపికను ఎంచుకుని, ప్రస్థానం, గమ్యం, ప్రయాణ తేదీని నమోదు చేసి బస్సులు చూడవచ్చు. వసుల్లభమైన చెల్లింపు విధానాల ద్వారా సీట్లు ఎంచుకుని బుక్ చేయవచ్చు. ఈ విధానం యూజర్లకు సౌకర్యవంతమైన, వేగవంతమైన బుకింగ్ అనుభవాన్ని ఇస్తుంది.

అబ్బీబస్ యొక్క పూర్తి బుకింగ్ సాంకేతికత మరియు ఆపరేటర్ ఇంటిగ్రేషన్లు యాప్‌లో రియల్ టైమ్ సీటు సమాచారం, బస్సు రకాల ఫిల్టర్‌లు, 360డిగ్రీ బస్సు ఫోటోలు,




ప్రత్యామ్నాయ రక్షణ మరియు 24×7 కస్టమర్ సపోర్ట్ అందిస్తున్నాయి. ఉబర్ యొక్క వాహన సేవలకు బయటగా ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని సమగ్రంగా కలిపి, చిన్న మరియు పెద్ద దూరాల ప్రయాణాలను ఒకే యాప్‌లో ప్రణాళిక చేయగలిగే అవకాశం కల్పిస్తుంది.

ఈ భాగస్వామ్యం ద్వారా అబ్బీబస్ భారతదేశ అంతటా ఇంటర్‌సిటీ బస్సు ప్రయాణంలో తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది. వినియోగదారులు సులభంగా, విశ్వసనీయంగా టిక్కెట్లు బుక్ చేయగలరు. అబ్బీబస్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలతో పాటు ఐఆర్‌సిటీసీ బస్సు టిక్కెట్ల అధికారిక భాగస్వామ్యంగా కూడా ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇంటర్‌సిటీ బస్సు ప్రయాణం మరింత సులభం, అందుబాటులో ఉంటుంది.

# విశాఖలో రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ జాతర

విశాఖపట్నంలో రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సీజన్ నాలుగో ఎడిషన్ భవ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని ప్రసిద్ధ గాయకులు, డీజేలు, రాపర్‌లు పాల్గొని సంగీత ప్రదర్శనలు అందించారు. ఈ ఉత్సవం సంగీతం, గేమింగ్, కళ మరియు సాంస్కృతిక అనుభవాలను కలిపి "జనరేషన్ లార్జ్" తరం ఆత్మను ప్రతిబింబించింది.

ఇందిరా ప్రియదర్శిని స్టేడియం ఒక బహుసంవేదనాత్మక వేదికగా మారింది, ఇక్కడ ఉత్సాహభరితమైన ఇన్‌స్టలేషన్లు, ఇమర్సివ్ ఆర్ట్, ఫుడ్ జోన్‌లు, ఇంటరాక్టివ్ గేమింగ్ విభాగాలు ఉన్నాయి. ప్రముఖ గేమర్ పైల్ ధరే మరియు అభిమానుల మధ్య గేమింగ్ ఫేస్-ఆఫ్ ప్రారంభమయ్యి, వేదికను ఉత్సాహపూరితంగా ప్రారంభించింది. డీజే సాహిల్ గులాటి, నిఖితా గాంధీ, శ్రీరామ చంద్ర మరియు బాద్‌షా మొదలైన కళాకారుల ప్రదర్శనలు రాత్రి ఉత్సాహాన్ని మరింత పెంచాయి.




రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ కేవలం సంగీత ఉత్సవం కాదు, అది సాంస్కృతిక వేదికగా మారింది. సంగీతం, గేమింగ్, కళ మరియు అనుభవాత్మక అంశాలను కలిపి యువతకు ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది. డెబాశ్రీ దాస్‌గుప్తా ప్రకారం, ఈ వేదిక "లివ్ ఇట్ లార్జ్" తత్త్వాన్ని ప్రతిబింబిస్తూ, విభిన్న శైలుల సంగీతాన్ని సమగ్రంగా చేరు-స్తుంది.

కళాకారులు కూడా ఈ అనుభవాన్ని ప్రత్యేకంగా గుర్తించారు. బాద్‌షా, శ్రీరామ చంద్ర, నిఖితా గాంధీ, డీజే సాహిల్ గులాటి, పైల్ ధరే వంటి ప్రముఖులు విశాఖ ప్రదర్శనలో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. ఈ సీజన్ మరో నగరాల వరకు కొనసాగి, మోహాలీ, ఇతర పట్టణాల్లో కూడా సంగీత, సాంస్కృతిక, గేమింగ్ అనుభవాలను అందిస్తుంది.

# కొత్త హ్యుందాయ్ వెర్నా ప్రీమియం సెడాన్ ప్రారంభం

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కొత్త వెర్నా సెడాన్‌ను ప్రారంభించింది, దీని ప్రారంభ ధర రూ. 10,98,400. 25కంటే ఎక్కువ డిజైన్, సాంకేతికత, భద్రత మరియు కంఫర్ట్ అంశాలలో అభివృద్ధులు చేసి, ఇది మిడ్-సైజ్ సెడాన్ విభాగంలో నూతన ప్రమాణాలను సృష్టిస్తుంది. బ్లాక్ క్రోమ్ గ్రిల్లీ, డ్యువల్ ఎల్ఇడీ ప్రొజెక్టర్ హెడ్‌లాంప్‌లు, డయమండ్ కట్ అలాయ్స్ మరియు విశాలమైన వాహన పొడవు, వీలైనంత లోతైన కేబిన్ ప్రాంతంతో వెర్నా ప్రత్యేకంగా నిలుస్తుంది.

ఇంటీరియర్‌లో డీ-కట్ స్టీరింగ్ వీల్, లెదరెట్ సీట్లు, వెహికల్ మెమోరి డ్రైవర్ సీటు, వెనక రియర్ విండో సన్‌షేడ్, స్మార్ట్ ట్రంక్, దీశీంవ 8 స్పీకర్ ప్రీమియం సౌండ్ సిస్టమ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. 52.06 సెం.మీ. డ్యుయల్ డిస్ప్లేలు, స్విచబుల్ ఇన్ఫోటైన్‌మెంట్ మరియు ఆటో క్లైమేట్ కంట్రోలర్ వంటి సాంకేతిక అభివృద్ధులు కాబిన్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయి.

పర్ఫార్మెన్స్ పరంగా 1.5 లీటర్ టర్బో జిడిఐ పెట్రోల్ ఇంజిన్ 160 పి.ఎస్. పవర్, 253 ఎన్ఎమ్ టార్క్‌తో అత్యంత శక్తివంతమైన సెడాన్ అనుభవాన్ని ఇస్తుంది. డ్రైవ్ మోడ్ సెలెక్ట్, ప్యాడిల్ షిఫ్టర్లు మరియు ఐడిల్ స్టాప్ ఒ గో ఫీచర్స్ వాహనం సమ-ర్థవంతమైన మరియు రోలింగ్ ఫ్రీ డ్రైవ్ అనుభవాన్ని అందిస్తాయి. సెగ్మెంట్‌లో అత్యాధునిక స్మార్ట్ సెన్స్ లెవెల్ 2 అదాస్, 7 ఎయిర్‌బ్యాగ్‌లు, సర్ద్-వ్యూమానిటర్, డాష్‌క్యామ్, రైన్ సెన్సింగ్ వైపర్లు వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి.




హ్యుందాయ్ వెర్నా విభాగంలో అతిపెద్ద సీటు ప్రాంతం, అధునాతన సాంకేతికత, శక్తివంతమైన ఇంజిన్ మరియు భద్రతా ఫీచర్లతో యువతకు లక్ష్యం చేసిన సెడాన్‌గా రూపొందించబడింది. 'రీస్పెక్ట్ ద యంగ్' ప్రచారంతో వెర్నా యువతకు తమ వ్యక్తిత్వం, సాధన సామర్థ్యాన్ని ప్రతిబింబించే కారుగా నిలుస్తుంది, ప్రీమియం అనుభవాన్ని, ఆత్మవిశ్వాసంతో నడిచే ప్రయాణాన్ని అందిస్తుంది.

# విఎల్సీసీకి ఐఎంఏ సిఫార్సు లభించిన తొలి సంస్థ




భారత వైద్య సంఘం (ఐఎంఏ) నుండి బరువు నియంత్రణ మరియు శరీర మార్పిడి ఆరోగ్య కార్యక్రమాలకు సిఫార్సు పొందిన తొలి సుస్థిర ఆరోగ్య సేవా సంస్థగా విఎల్సీసీ నిలిచింది. సంస్థ నిర్వహించే కార్యక్రమాలు, వైద్యుల పర్యవేక్షణలో అమలు చేసే విధానాలు, శాస్త్రీయ ఆధారాలపై రూపొందించిన చికిత్సా విధానాలు మరియు సేవల ఫలితాలపై ఐఎంఏ సమగ్ర పరిశీలన, సాంకేతిక సమీక్ష నిర్వహించిన తరువాత ఈ సిఫార్సు ఇచ్చింది. మూడు దశాబ్దాలకు పైగా వైద్య పర్యవేక్షణలో బరువు నియంత్రణ సేవలను అందిస్తున్న విఎల్సీసీ, పోషకాహారం, వ్యాయామం, జీవనశైలి మార్పులు మరియు ప్రవర్తనా మార్గదర్శకతను కలిపిన సమగ్ర విధానంతో కోట్లాది వినియోగదారులకు సేవలు అందిస్తోంది. ఈ గుర్తింపు భారతదేశంలో వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ రంగంలో వైద్య ప్రమాణాలు, భద్రత మరియు విశ్వసనీయతకు కొత్త ప్రమాణంగా భావించబడుతోంది.

# ఎన్టీటీ డేటా పరిష్కారాల శిఖరాగ్ర సమావేశం




హైదరాబాద్ లో నిర్వహించిన ఎన్టీటీ డేటా వ్యాపార పరిష్కారాల "ట్రాన్స్‌ఫర్మేషన్ నౌ 2026" సమావేశం విజయవంతంగా ముగిసింది. అన్వయ సమావేశ కేంద్రంలో జరిగిన ఈ ఒకరోజు కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 1500కు పైగా ప్రధాన నిర్వాహకులు, వ్యాపార నాయకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని కృత్రిమ మేధస్సు ఆధారిత సంస్థల నిర్మాణం, సాంకేతిక మార్పుల దిశలో వ్యూహాలపై చర్చించారు. సంస్థల సమాచార సాంకేతిక వ్యవస్థల స్థిరత్వం, దేశీయ డిజిటల్ మౌలిక వసతుల వినియోగం, డేటా స్వాధీనం కాపాడుతూ కృత్రిమ మేధస్సు వినియోగం, ప్రపంచ ఆర్థిక మార్పుల మధ్య సంస్థల రూపాంతరం వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావించబడ్డాయి. ఔషధ తయారీ, వాహన తయారీ, రసాయనాలు, వినియోగ వస్తువులు వంటి రంగాల్లో సాంకేతిక పరిష్కారాల ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశం భారత సంస్థలు సాంకేతికత, స్థిరత్వం, సామాజిక బాధ్యతలను సమన్వయం చేస్తూ ప్రపంచ వ్యాపార మార్పులో కీలక పాత్ర పోషించగలవని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఎస్ఆర్ఎంఐఎస్టీ సౌర సాంకేతికతకు లైసెన్సింగ్ ఒప్పందం



భారతదేశం పునరుత్పాదక శక్తి లక్ష్యాల దిశగా వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో, చెన్నైలోని ఎస్ఆర్ఎంఐఎస్టీ అభివృద్ధి చేసిన సౌర కణ రక్షణ పదార్థ సాంకేతికతను అనాబాండ్ సంస్థకు లైసెన్సుగా అందించింది. రసాయనశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె. ఆనందనారాయ-ణన్ నేతృత్వంలోని పరిశోధక బృందం రూపొందించిన ఈ సాంకేతికత సౌర ప్యానెల్ల స్థిరత్వం, వాతావరణ నిరోధకత మరియు సేవా కాలాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దేశీయంగా అధునాతన పదార్థాల తయారీ సామర్థ్యాన్ని పెంచడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం మరియు శక్తి భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ భాగస్వామ్యం కీలకంగా భావిస్తున్నారు. పరిశోధనను పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేసి ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడటంలో విద్యాసంస్థల పాత్రను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# హెచ్‌సీజీ విజాగ్ మహిళల అవగాహన నడక




విశాఖపట్నంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు హెచ్‌సీజీ క్యాన్సర్ కేంద్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "పింక్ సఖి చీర నడక 2026" కార్యక్రమాన్ని నిర్వహించింది. బీచ్ రోడ్ వద్ద జరిగిన ఈ అవగాహన నడకలో వివిధ వయసులకు చెందిన సుమారు 4800 మంది మహిళలు పాల్గొని స్తన క్యాన్సర్, గర్భాశయ గ్రీవ క్యాన్సర్ ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. రోహిత్ స్మారక ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఉచిత స్తన పరీక్ష, పాప్ స్మియర్ పరీక్ష, మహిళా క్యాన్సర్ నిపుణులతో సంప్రదింపులు, రక్తపోటు మరియు రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు వంటి ఆరోగ్య సేవలు అందించారు. మహిళలు ఆరోగ్య సమస్యలపై తెరచిన చర్చలు జరిపి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# స్వదేశ్ మహిళా శిల్ప కళాకారిణులకు సన్మానం




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న స్వదేశ్ ప్రధాన ప్రదర్శన కేంద్రంలో మహిళా శిల్ప కళాకారిణులను సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శ్రీమతి నీతా అంబానీ ఆధ్వర్యంలోని స్వదేశ్ సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశంలోని సంప్రదాయ కళలను సంరక్షిస్తూ ముందుకు తీసుకెళ్తున్న మహిళా కళాకారిణుల ప్రతిభను గుర్తించారు. కార్యక్రమంలో కళా చరిత్రకారిణి అల్కా పాండే సమన్వయంలో జరిగిన చర్చలో జపాని శ్యామ్ (గోండ్ చిత్రకళ), లీలా బోర్డియా (జైపూర్ నీలి మట్టికళ) మరియు శాంతి దేవి (మధుబని చిత్రకళ) వంటి ప్రముఖ కళాకారిణులు తమ అనుభవాలు పంచుకున్నారు. వారి కళాఖండాలను ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేసి భారతదేశ సంప్రదాయ కళల వైవిధ్యం, వారసత్వం మరియు సుస్థిరతపై అవగాహన పెంచారు. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ కళలను ఆధునిక జీవనశైలితో అనుసంధానం చేయడం మరియు కళాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం సంస్థ లక్ష్యంగా పేర్కొంది.

# ఎంజీ మోటార్ మజెస్టర్‌కు 5-5-5 పథకం



జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తన కొత్త డీ ప్లస్ ఎస్‌యూవీ అయిన ఎంజీ మజెస్టర్ కోసం ప్రత్యేకమైన "5-5-5" యాజమాన్య పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం ద్వారా వినియోగదారులకు ఐదేళ్ల పాటు పరిమితి లేని కిలోమీటర్ల వారంటీ, ఐదేళ్ల ఉచిత రోడ్డు సహాయం సేవలు మరియు ఐదు సర్వీసులకు కార్మిక చార్జీలు లేకుండా సేవలు అందించబడతాయి. దీని ద్వారా దీర్ఘకాలిక వినియోగ ఖర్చులు తగ్గడం, ప్రయాణ భద్రత పెరగడం మరియు వాహనం యాజమాన్యంలో నమ్మకం పెరగడం లక్ష్యంగా కంపెనీ తెలిపింది. 2.0 లీటర్ల ట్విన్ టర్బో డీజిల్ ఇంజిన్, ఎనిమిది వేగాల స్వయంచాలక గేర్ వ్యవస్థ, నాలుగు చక్రాల డ్రైవ్ వ్యవస్థ మరియు ఆధునిక భద్రతా సాంకేతికతలతో ఈ వాహనం రూపొందించబడింది. మొదటి మూడు వేల మంది ముందస్తు బుకింగ్ వినియోగదారులు రూ. 41,000తో ముందస్తు నమోదు చేసుకుని ఈ ప్రత్యేక ప్రయోజనాలను పొందవచ్చు. ఏప్రిల్ 2026 నుంచి ప్రదర్శన మరియు పరీక్షా ప్రయాణాలు ప్రారంభమై, మే 2026 నుంచి వినియోగదారులకు వాహనాల పంపిణీ ప్రారంభం కానుంది.

# ఆంధ్రప్రదేశ్-కాలిబో కృత్రిమ మేధస్సు భాగస్వామ్యం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కాలిబో కలిసి డేటా మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో రాష్ట్రంలోని 50కు పైగా ఉన్నత విద్యాసంస్థల్లో కాలిబో కృత్రిమ మేధస్సు అకాడమీని ఏర్పాటు చేసి విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ తో కలిసి కృత్రిమ మేధస్సు ఆవిష్కరణ పరీక్ష వేదికను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు, పాలనలో ఉపయోగపడే పరిష్కారాలను సురక్షితంగా రూపకల్పన చేసి పరీక్షించే అవకాశం కల్పించనున్నారు. రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు ఆవిష్కరణ కేంద్రంగా తీర్చిదిద్దడం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఐక్యూఓ జెడ్11ఎక్స్ మార్చి 12న విడుదల





ఐక్యూఓ తన కొత్త స్మార్ట్‌ఫోన్ ఐక్యూఓ జెడ్11ఎక్స్‌ను మార్చి 12న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ ఫోన్‌లో విభాగంలోనే అతిపెద్ద 7200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండి దీర్ఘకాల వినియోగాన్ని అందిస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 టర్బో ప్రాసెసర్‌తో పనిచేసే ఈ పరికరం అధిక పనితీరు, వేగవంతమైన వినియోగ అనుభవాన్ని అందించనుంది. ఒక్కసారి చార్జ్‌తో వీడియో వీక్షణ, సంగీత వినికిడి, ఆటలు మరియు సామాజిక మాధ్యమ వినియోగాన్ని గంటల తరబడి కొనసాగించే సామర్థ్యం ఉందని సంస్థ తెలిపింది. అదనంగా నీరు మరియు దుమ్ము నిరోధక రక్షణ, బలమైన నిర్మాణం, 50 మెగాపిక్సెల్ కెమెరా మరియు వేగవంతమైన చార్జింగ్ వంటి లక్షణాలు ఈ ఫోన్‌లో ఉన్నాయి. దేశీయ తయారీకి ప్రాధాన్యం ఇస్తూ ఈ పరికరాన్ని గ్రేటర్ నోయిడాలో తయారు చేయనున్నారు.

# అమెజాన్ పే వాహన బీమా సేవల విస్తరణ

అమెజాన్ పే దేశవ్యాప్తంగా వాహన బీమా సేవలను విస్తరిస్తూ కార్లు మరియు రెండు చక్రాల వాహనాల కోసం కొత్త బీమా ఎంపికలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవలు హెచ్డిఎఫ్సి ఎర్గో, ఆకో మరియు ఐసిఐసిఐ లాంబార్డ్ వంటి ప్రముఖ బీమా సంస్థల భాగస్వామ్యంతో అందించబడుతున్నాయి. వినియోగదారులు అమెజాన్ అనువర్తనం ద్వారా తమ వాహన నమోదు సంఖ్యను నమోదు చేసి, అవసరమైన బీమా పథకాన్ని ఎంచుకుని కొన్ని నిమిషాల్లోనే పూర్తిగా డిజిటల్ విధానంలో బీమా పొందవచ్చు. దేశవ్యాప్తంగా 9,000కు పైగా నెట్‌వర్క్ గ్యారేజీలలో నగదు లేకుండా క్లెయిమ్ సేవలు పొందే అవకాశం ఉండగా, ఇది ముఖ్యంగా రెండో మరియు మూడో స్థాయి పట్టణాల్లో బీమా సేవల చేరువను పెంచుతుంది. పోటీ ధరలు, వివిధ బీమా సంస్థల పథకాల పోలిక, పూర్తిగా డిజిటల్ నమోదు ప్రక్రియ మరియు ప్రైమ్ సభ్యులకు ప్రత్యేక రాయితీలు వంటి ప్రయోజనాలు ఈ సేవలో అందుబాటులో ఉన్నాయి.

# ఫోన్‌పే ఆన్-ది-గో ప్రయాణ చెల్లింపు కార్డు

ఫోన్‌పే ప్రజా రవాణా చెల్లింపులను సులభతరం చేయడానికి "రూపే ఆన్-ది-గో కార్డ్" అనే కొత్త జాతీయ సాధారణ మొబిలిటీ కార్డును ప్రారంభించింది. ఈ కార్డు ఇంటర్నెట్ అవసరం లేకుండానే ట్యాప్ చేసి చెల్లింపులు చేసే విధంగా రూపొందించబడింది. మెట్రో, బస్సులు, రైళ్లు, టోల్ గేట్లు మరియు పార్కింగ్ వంటి సేవల్లో దేశవ్యాప్తంగా ఈ కార్డును ఉపయోగించవచ్చు. ముందస్తు నిల్వ విలువ విధానంతో పనిచేసే ఈ కార్డులో గరిష్టంగా రూ.2000 వరకు నిల్వ చేసుకోవచ్చు, ఒక్కసారి ఆఫ్‌లైన్ లావాదేవీ పరిమితి రూ.500గా ఉంటుంది. తొలి దశలో ఇది హైదరాబాద్ మెట్రోలో అందుబాటులోకి వచ్చి తరువాత ఇతర నగరాల ప్రజా రవాణా సేవలకు విస్తరించనుంది. ఈ చర్య దేశంలో "ఒక దేశం ఒక కార్డు" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు.





# ఎడెల్‌వైస్ లైఫ్ బీమా ఎఫ్వై27కి బ్రేక్ ఈవెన్ లక్ష్యం



ఎడెల్‌వైస్ లైఫ్ బీమా 14 సంవత్సరాల వయసున్న సంస్థగా, వచ్చే 2--3 సంవత్సరాలలో రెండు అంకెల వృద్ధి సాధించి ఎఫ్ వై27 నాటికి బ్రేక్ ఈవెన్ చేరడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఎండీ ఒ సీఈఓ సుమిత్ రాయ్ ప్రకారం, ప్రారంభ దశలో 2011--2016 మధ్య జీవన బీమా పరిశ్రమలో సాధారణంగా వృద్ధి తక్కువగా ఉండగా, సంస్థ మితంగా వ్యాపారం ప్రారంభించింది. 2017--2018 తర్వాత వాస్తవ వృద్ధి దశ మొదలై, ప్రొప్రైటరీ మరియు భాగస్వామ్య చానెల్‌ల ద్వారా సుమారు 50--50 భాగస్వామ్యంతో బహుచానెల్ వ్యూహాన్ని చేపట్టింది. ఎఫ్వై26లో కొత్త వ్యాపారం సుమారు ₹650 కోట్లు, మొత్తం ప్రీమియం ఆదాయం ₹2,400 కోట్లు లక్ష్యంగా ఉంది. కంపెనీ తన మూలధనానికి బలంగా ఉండగా, భవిష్యత్తులో బ్రేక్ ఈవెన్ తరువాత మూలధన అవసరాలు ప్రధానంగా తగ్గుతాయని రాయ్ తెలిపారు.


# హైదరాబాదులో లెన్స్‌కేప్ కేరళ ఫోటోగ్రఫీ ప్రదర్శన



తెలంగాణ రాష్ట్ర కళా శాల లో 12--14 మార్చి 2026 వరకు కేరళ పర్యాటకం ప్రాయోజకత్వంలో "లెన్స్కేప్ కేరళ" ఫోటోగ్రఫీ ప్రదర్శన నిర్వహించబడుతుంది. ఈ ప్రదర్శనలో కేరళలో విభిన్న ప్రాంతాలలో తీసిన 100 ఫోటోలు, 10 ప్రముఖ ఫోటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు, రాష్ట్రపు ప్రకృతి దృశ్యాలు, జీవవైవిధ్యం, సాంస్కృతిక జీవితం వంటి అంశాలను చూపిస్తూ సందర్శకులను విజువల్ యాత్రకు ఆహ్వానిస్తుంది. ప్రసిద్ధ ఆర్ట్ క్రిటిక్ ఉమా నాయర్ కూర్చీ, అవార్డు విజేత ఫోటోగ్రాఫర్ బాలన్ మాధవన్ దర్శకత్వంలో ప్రదర్శన రూపకల్పన చేయబడింది. 13 మార్చి 2026న 2 పిఎం -- 5 పిఎం మధ్య ఫోటోగ్రఫీ మాస్టర్‌క్లాస్ కూడా నిర్వహించబడుతుంది. ప్రదర్శన మరియు మాస్టర్‌క్లాస్ రెండూ ప్రజలకు ఉచితం, 11 ఏఎం -- 7 పిఎం మధ్య సందర్శించవచ్చు.

# హైదరాబాద్‌లో పవర్‌ప్లే నిర్మాణ వృద్ధిని సాఫ్ట్‌వేర్ క్రెడిట్‌తో మద్దతు

పవర్‌ప్లే, భారతదేశంలో ప్రముఖ నిర్మాణ నిర్వహణ ప్లాట్‌ఫారమ్, హైదరాబాద్‌లో తన సాఫ్ట్‌వేర్-ఆధారిత, ప్రొక్యూర్మెంట్-లింక్ క్రెడిట్ సొల్యూషన్‌ను విస్తరించింది. ఈ ప్లాట్‌ఫారమ్ నిర్మాణకారులు మరియు కాంట్రాక్టర్ల రోజువారీ కార్యకలాపాలలో నేరుగా ఆర్థిక సౌకర్యాన్ని జతచేస్తూ నగరంలోని వేగంగా పెరుగుతున్న నిర్మాణ రంగాన్ని మద్దతు ఇస్తుంది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి 12% వృద్ధితో 2025లో సుమారు ₹80,000 కోట్లు ఆర్థికానికి సహకరించింది. పవర్‌ప్లే ద్వారా 2,000కి పైగా ప్రాజెక్టులు పర్యవేక్షించబడుతున్నాయి, వీటిలో నివాస, వాణిజ్య, మిశ్ర-ఉపయోగ నిర్మాణాలు ఉన్నాయి. ప్రొక్యూర్మెంట్-లింక్ క్రెడిట్ ద్వారా కాంట్రాక్టర్లు 60-రోజుల క్రెడిట్ సౌకర్యంతో ₹10--50 లక్షల వరకు సులభంగా ఆర్థిక సాయం పొందవచ్చు. సీఈఓ ఈష్ దీక్షిత్ ప్రకారం, ఇది కాంట్రాక్టర్లకు ధన ప్రవాహాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి సహాయపడుతుంది, నిర్మాణ ప్రాజెక్టుల సమయపాలనను వేగవంతం చేస్తుంది. పవర్‌ప్లే ప్రస్తుతం భారతదేశం అంతటా 85,000ం ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుంది, 40,000ం కాంట్రాక్టర్లు మరియు నిర్మాణ సంస్థలు ప్లానింగ్, సైట్ అమలు, సేకరణ మరియు రిపోర్టింగ్‌ను నిర్వహించడానికి దాని ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తున్నాయి. స్థానిక భాగస్వామ్యాలు, కాంట్రాక్టర్ ఎనేబుల్‌మెంట్ చొరవల ద్వారా హైదరాబాద్‌లో తన నిశ్చితార్థాన్ని మరింతగా పెంచుకోవాలని కంపెనీ యోచిస్తోంది.




# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం..?.

- పార్లమెంట్‌లో వేడెక్కనున్న చర్చలు..
- స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు
- ఎన్డీఏ మెజారిటీతో ఫలితం ముందే ఖాయం?
- ఇప్పటికే 118 మంది విపక్ష ఎంపీలు నోటీసులు



న్యూఢిల్లీః దేశంలో ఎండలు ముదురుతున్న వేళ రాజకీయంగా కూడా వేడి పెరగబోతోంది. మార్చి 9 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడత ప్రారంభం కానుంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా అందరి దృష్టి ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపైనే ఉంది. స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. 118 మంది విపక్ష ఎంపీలు ఈ నోటీసు ఇచ్చారు. రోజే సభలో తీవ్ర చర్చలు జరిగే అవకాశం ఉంది.మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న ఈ సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చలు, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లు వంటి కీలక అంశాలు కూడా చర్చకు రానున్నాయి. మొదటి విడతలో రాష్ట్రపతి ప్రసంగం, 202627 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం, ధన్యవాద తీర్మానంపై చర్చ వంటి కార్యక్రమాలు పూర్తయ్యాయి. అయితే ఈసారి రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం పొందిన అంశం స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానమే.

విపక్షాల తరఫున ఇండియా నేషనల్ కాంగ్రెస్ ఎంపీలు ముహమ్మద్ జావేద్, కె. సురేశ్, మల్లు రవి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. స్పీకర్ సభను నిష్పక్షపాతంగా నడపడం లేదని, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రజా సమస్యలు లేవనెత్తినందుకు 8 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం కూడా విపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి.

ఇక అధికార పక్షం మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం స్పీకర్ ఓం బిర్లా సభను సమర్థంగా నిర్వహిస్తున్నారని పేర్కొంటోంది. ఇటీవల ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ కూడా స్పీకర్ పనితీరును ప్రశంసించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) ప్రకారం స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే కనీసం 50 మంది సభ్యులు మద్దతు తెలపాలి. ఈ నిబంధన ప్రకారం ఇప్పుడు సభలో చర్చ, అనంతరం ఓటింగ్ జరుగుతుంది. స్పీకర్ చర్చలో పాల్గొని ఓటు వేయవచ్చు కానీ సమావేశానికి అధ్యక్షత వహించలేరు. ప్రస్తుతం లోక్ సభలో మొత్తం 543 సీట్లు ఉన్నాయి. అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే సభలో హాజరై ఓటు వేసిన సభ్యులలో సగానికి పైగా మద్దతు అవసరం. అంటే సుమారు 273 ఓట్లు అవసరం. అయితే ప్రస్తుతం నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కు దాదాపు 293 సీట్ల మెజారిటీ ఉంది. మరోవైపు ఇండియా బ్లాక్‌కు సుమారు 234 సీట్లు మాత్రమే ఉన్నాయి.

దీంతో అన్ని విపక్షాలు కలిసి ఓటు వేసినా తీర్మానం ఆమోదం పొందే అవకాశం చాలా తక్కువగా కనిపిస్తోంది. గతంలో కూడా స్పీకర్లపై అవిశ్వాస తీర్మానాలు వచ్చినా అవి విజయవంతం కాలేదు. అందువల్ల ఈసారి కూడా సంఖ్యాబలం దృష్ట్యా ఓం బిర్లా తన పదవిలో కొనసాగడం ఖాయం అన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# బంగాల్‌లో 3దశలకు మించకుండా ఎన్నికలు నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించిన రాజకీయ పార్టీలు




కోల్‌కతా : బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలను 3 దశలకు మించకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరాయి రాజకీయ పార్టీలు. ఈసీఐ పూర్తిస్థాయి బెంచ్‌ను కలిసిన పలు పార్టీలకు చెందిన ప్రతినిధుల బృందాలు ఈ మేరకు విజ్ఞప్తి చేశాయి. ఎన్నికల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాయి పార్టీలు. ఇందులో టీఎంసీతో పాటు బీజేపీ, సీపీఐ (ఎం), కాంగ్రెస్, ఆప్, ఎన్సీపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఉన్నాయి.

రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాం. పలు పార్టీలు రాష్ట్రంలో ఒకటి లేదా రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని కోరాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఈసీకి సహకరిస్తామని తెలిపాయి. కేంద్ర సాయుధ బలగాలతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలి. ఫలితంగా ఓటర్లు ఎలాంటి భయం లేకుండా వారి హక్కును వినియోగించుకుంటారని చెప్పారు అని ఎన్నికల సంఘం వర్గాలు ప్రకటనలో పేర్కొన్నాయి.క్రూడ్ బాంబులు వినియోగించే అవకాశం ఉందని కొన్ని పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. అక్రమ ఆయుధాలతో పాటు నగదు రవాణను అరికట్టాలని విజ్ఞప్తి చేశాయి. ఈ క్రమంలోనే స్పందించి ఈసీ, ఎన్నికల చట్ట ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. హింసాత్మక ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేస్తామని తెలిపింది. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై స్పందించిన సీఈసీ, ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఇప్పటికీ ఓటర్ జాబితాలో నమోదు, తొలగింపునకు, సవరణల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

**16 పాయింట్లతో కూడిన వినతి పత్రాన్ని ఈసీకి సమర్పించిన బీజేపీ**

అంతకుముందు ఈసీని కలిసిన బీజేపీ బంగాల్ ప్రతినిధుల బృందం, అసెంబ్లీ ఎన్నికలకు ముందు బంగాల్‌లో భద్రతా అంశాలపై ఆందోళనలను వ్యక్తం చేసింది. ఈ మేరకు అందుకు సంబంధించి 16 పాయింట్లతో కూడిన వినతి పత్రాన్ని ఈసీకి సమర్పించింది. ఎన్నికల నిర్వహణ 3 దశలకు మించకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. ఎటువంటి అల్లర్లకు తావులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరింది. అలాగే సున్నితమైన పోలింగ్ బూత్‌లను గుర్తించే ప్రమాణాలను పునర్నిర్వచించాలని ఈసీని అభ్యర్థించింది. సుమారు 400 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను ఎన్నికల నిర్వహణకు ఉపయోగించాలని బీజేపీ ప్రతినిధుల బృందం ఈసీని కోరింది. అదే సమయంలో కేంద్ర బలగాలను రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఉపయోగించుకుంటున్న తీరుపై అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొంది. ఓటర్లకు భరోసాను ఇవ్వడంలో పోలీసు యంత్రాంగం విఫలమవుతోందని విమర్శించింది. హింస లేని, భయంలేని వాతావరణం ఏర్పడాలంటే ఓటర్లు తమ సొంత ఓట్లు వేయకుండా నిరోధించే పోలీసులు, ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బీజేపీ కోరింది.బంగాల్ ఎన్నికలు ఒకే దశలో నిర్వహించాలని డిమాండ్ చేశాం. ఒకవేళ కాదనుకుంటే రెండు దశలకు మించకూడదని కోరాం. ఎన్నికలు స్వేచ్ఛాయుత, పారదర్శక పద్ధతిలో జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత అర్హులైన ఓటర్లతో కూడిన జాబితాను ప్రచురించాలని డిమాండ్ చేశాం. అని సీపీఐ (ఎం) కార్యదర్శి మహ్మద్ సలీం,చెప్పారు.

**ఎస్ఐఆర్ ఆందోళనలను పట్టించుకోవడం లేదన్న టీఎంసీ**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నెలకొన్న ఆందోళనపై కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదని టీఎంసీ ఆరోపించింది. ఈసీ పూర్తి స్థాయి బెంచ్ను కలిసిన అనంతరం మంత్రి చంద్రిమ భట్టాచార్య ఈ మేరకు ఆరోపించారు. కోల్కతాలోని ఓ హోటల్లో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్తో పాటు కమిషనర్లు సుఖ్బీర్ సింగ్, వివేక్ జోషి, బంగాల్ సీఈఓ మనోజ్ అగర్వాల్ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలతో సమావేశమయ్యారు.

# కవితను వదలని లిక్కర్ కేసు

- కవిత, కేజ్రీవాల్, సహా 23 మందికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు! అనుమతించం



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానం కేసులో చోటుచేసుకున్న తాజా పరిణామాలు రాజకీయం గా, న్యాయపరంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ నేత కవిత సహా మొత్తం 23 మందికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 27, 2026 న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు ఈ కేసులో కీలక తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న 23 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు విముక్తి కల్పించింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీటులో బలమైన ఆధారాలు లేవని, కేవలం ఊహాగానాల ఆధారంగానే విచారణ సాగిందని ట్రయల్ కోర్టు న్యాయమూర్తి జితేంద్ర సింగ్ అప్పట్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

అయితే, ట్రయల్ కోర్టు తీర్పును తప్పుబడుతూ సీబీఐ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. విచారణాధికారులు సేకరించిన అనేక కీలక అంశాలను, సాక్ష్యాలను ట్రయల్ కోర్టు విస్మరించిందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ అప్పీల్‌ను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ట్రయల్ కోర్టు సీబీఐపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రస్తుతం స్టే విధించింది. ఇది దర్యాప్తు సంస్థకు కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది.ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిలోగా నోటీసులు అందుకున్న నిందితులందరూ తమ వివరణను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. మరోవైపు, సీబీఐ కేసులో ఉపశమనం లభించినప్పటికీ, మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన కేసు ఇంకా కొనసాగుతూనే ఉండటం గమనార్హం.

మొత్తానికి, ఈ హైకోర్టు నోటీసులు, స్టే ఉత్తర్వులతో మద్యం విధానం కేసు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. మార్చి 16న జరగబోయే విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ తీర్పు రాబోయే రోజుల్లో ఢిల్లీ రాజకీయ పరిణామాలపై కూడా ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# త్వరలో నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్

- బంగాల్ పర్యటన ముగిసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు అవకాశం
- ఐదు ప్రాంతాల్లో మొదటిసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని తేదీల నిర్ణయం



న్యూఢిల్లీ : దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్లో పర్యటిస్తోంది. ఆ బృందంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు. బంగాల్లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ బృందం మార్చి 10న దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేఅవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలించింది. ఇప్పుడు బంగాల్‌సమీక్ష అనంతరం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇప్పటికే ఆ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితులు కూడా ముగింపుకు చేరుకుంటున్నాయి.అసోం అసెంబ్లీ గడువు మే 20న ముగియనుంది. కేరళ అసెంబ్లీ కాలపరిమితి మే 23న ముగుస్తుంది. తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుండగా, బంగాల్ అసెంబ్లీ కాలపరిమితి మే 7న ముగియనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో పారదర్శకతను మరింత పెంచేందుకు ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది.

**ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు!**

అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో జరిగే ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు ఆ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. రిటర్నింగ్ ఆఫీసర్ , జిల్లా ఎన్నికల అధికారి , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడగలుగుతామని అధికారులు చెబుతున్నారు.


ఇంతకుముందు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ విధానం అమలు చేసిన రాష్ట్రంగా బిహార్ నిలిచింది. గత ఏడాది చివర్లో అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేశారు. అంతకు ముందు వరకు కీలక పోలింగ్ కేంద్రాలతో పాటు మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 50 శాతం వరకు మాత్రమే వెబ్‌కాస్టింగ్ తప్పనిసరి ఉండేది. ఇక ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసే సమయంలో స్థానిక పండుగలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘాన్ని కోరాయి. ముఖ్యంగా అస్సాంలో జరిగిన సమావేశంలో పలువురు రాజకీయ పార్టీలు ఎన్నికలను ఒక దశలో లేదా గరిష్ఠంగా రెండు దశల్లో నిర్వహించాలని సూచించినట్లు సమాచారం.

**ఓటర్లను చురుకుగా!**

అసోం త్వరలో జరగబోయే బిహు పండుగను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల తేదీలను నిర్ణయించాలని పార్టీలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ సూచనలను ఎన్నికల సంఘం గమనించిందని వర్గాలు తెలిపాయి. ఇక ఓటర్ల పాల్గొనికను పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ఓటర్లను చురుకుగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది.


# ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక మద్దతు

- ప్రకటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..
- టెహ్రాన్‌కు మాస్కో అండగా ఉంటుందని హామీ..



మాస్కోః పశ్చిమ ఆసియా దేశాల్లో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. రష్యా-ఇరాన్ సంబంధాలు వ్యూహాత్మక దశ నుంచి పూర్తిస్థాయి మిత్రపక్ష హోదాకు చేరుకున్నాయి. ఫిబ్రవరి 2026 చివరలో అమెరికా-ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించడంతో.. ఆ దేశం తీవ్ర సంక్షోభంలో పడింది. ఈ కీలక సమయంలో ఆయన కుమారుడు ముజ్తబా ఖమేనీ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టడం అంతర్జాతీయంగా పెను మార్పులకు సంకేతంగా నిలుస్తోంది. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు రష్యా మద్దతు పూర్తిగా ఉంటుందని ప్రకటించారు. అమెరికా యుద్ధనౌకలు, విమానాల కదలికలకు సంబంధించిన అత్యంత కీలకమైన 'టార్గెటింగ్ ఇన్ఫర్మేషన్'ను రష్యా ఇరాన్‌కు అందిస్తున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. 'గెరాన్-2' వంటి డ్రోన్ల తయారీలో ఇరాన్ సహకారం తీసుకున్న రష్యా.. ఇప్పుడు తిరిగి టెహ్రాన్‌కు అత్యాధునిక రక్షణ వ్యవస్థలను సరఫరా చేస్తోంది.

1979 విప్లవం తర్వాత ఇరాన్‌లో అధికారం తండ్రి నుంచి కుమారుడికి బదిలీ అవ్వడం ఇదే మొదటిసారి. ముజ్తబా ఖమేనీకి ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ నుంచి బలమైన మద్దతు ఉంది. పుతిన్ తన సందేశంలో ముజ్తబాను 'ధైర్యవంతుడైన నాయకుడు'గా అభివర్ణించారు. రష్యాకు ఈ యుద్ధం వల్ల కొన్ని పరోక్ష లాభాలు కూడా ఉన్నాయి. ప్రపంచ దృష్టి ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వైపు మళ్లడం వల్ల మాస్కోపై పాశ్చాత్య దేశాల ఒత్తిడి తగ్గుతోంది. అలాగే.. యుద్ధ భయంతో పెరుగుతున్న అంతర్జాతీయ చమురు ధరలు రష్యా ఆర్థిక వ్యవస్థకు అండగా నిలుస్తున్నాయి. రష్యా-ఇరాన్ మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం' ఇప్పుడు రక్షణ కవచంలా పనిచేస్తోంది. ఇరాన్ అంతర్గత రాజకీయాల్లో వస్తున్న ఈ మార్పులు.. రష్యా అందిస్తున్న యుద్ధ సహాయం పశ్చిమాసియా సమీకరణాలను పూర్తిగా మార్చివేస్తున్నాయి.



# ప్రధాని మోడీ ఒక్క ఫోన్ కాల్ చాలు

- ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధానికి భరతవాక్యం ఖాయం
- యూఏఈ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ః పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఏమాత్రం తగ్గడం లేదు. ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా సంయుక్తంగా దాడులు చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ఇరాన్ సైతం ఇజ్రాయెల్ తో పాటు అమెరికా స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పై భారత్ లోని యూఏఈ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నుంచి ఇజ్రాయెల్, ఇరాన్‌కు ఒక్క ఫోన్ కాల్ ద్వారా యుద్ధాన్ని ఆపొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలోకి యూఏఈ ఎలా వచ్చిందో తనకు అర్థం కావడం లేదని స్పష్టం చేశారు. ఈ యుద్ధంలో పాల్గొనాల్సిన అవసరం తమ దేశానికి లేదని తేల్చి చెప్పారు.


ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం నేపథ్యంలో భారత్ లోని యూఏఈ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలోకి రావాలన్న ఆలోచన యూఏఈ కు లేదన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ కు యూఏఈ కావాల్సిన దేశం అని పేర్కొన్నారు. ఇరాన్ సరిహద్దు దేశం యూఏఈ అని.. అలాగే అబ్రహామ్ ఎకార్డ్స్ లో భాగాంగా ఇజ్రాయెల్ తో యూఏఈకి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఇరు దేశాల మధ్య చర్చలు జరిపేందుకు యూఏఈ కృషి చేస్తున్నట్లు హసన్ మీర్జా తెలిపారు.

ఈ మేరకు ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కమాండ్స్ ను గల్ఫ్ నాయకులు గౌరవిస్తారని.. నాయకులే కాకుండా అక్కడి ప్రజలు, బిజినెస్ కమ్యూనిటీస్ లో ప్రధాని మోదీకి తగిన గౌరవం ఉందని హసన్ మీర్జా స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రధాని మోదీకి ఆ క్రెడిబిలిటీ ఉందని అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రధాని మోదీ ఒక్క ఫోన్ కాల్ లో పరిష్కరించవచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నుంచి ఒక్క ఫోన్ కాల్ తో యుద్ధం ముగుస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో హసన్ మీర్జా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇరాన్, ఇజ్రాయెల్- అమెరికా యుద్ధం వేళ ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడిగా ఖమేనీ రెండో కుమారుడు మొజ్తాబా ను ఎన్నుకుంది అక్కడి ప్రభుత్వం. అయినా ఆ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏమాత్రం తగ్గడం లేదు. సెంట్రల్ ఇరాన్ పై తాజాగా ఇజ్రాయెల్ మిలిటరీ దాడులు చేపట్టింది. అలాగే బీరట్ లోని హిజ్ బొల్లాకు చెందిన స్థావరాలను ధ్వంసం చేసింది. మరోవైపు యుద్ధం ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య కూడా అధికంగానే ఉంది. తాజాగా మృతుల సంఖ్య 1,332 కు చేరింది. అలాగే వేల మంది గాయపడ్డారు. ఇక ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సైనికులు 7గురు మృతి చెందినట్లు అమెరికా పేర్కొంది.

## నటుడు విజయ్‌కు సీబీఐ నోటీసులు!

### కరూర్ కేసులో విచారణకు రావాలని ఆదేశం



చెన్నైః ప్రముఖ నటుడు మరియు తమిళగ వెట్రి కళగం వ్యవస్థాపకుడు విజయ్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నోటీసులు జారీ చేసింది. గతంలో సంచలనం సృష్టించిన కరూర్ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు సేకరించేందుకు ఆయనను విచారణకు రావాలని అధికారులు కోరారు. సీబీఐ నోటీసులపై విజయ్ సానుకూలంగా స్పందించారు. అయితే, ప్రస్తుతం తనకున్న బిజీ షెడ్యూల్ మరియు ఇతర అనివార్య కారణాల వల్ల మంగళవారం జరగాల్సిన విచారణకు హాజరు కాలేనని ఆయన తెలిపారు. ఈ మేరకు అధికారులకు లిఖితపూర్వక సమాధానం పంపారు. విచారణకు సిద్ధమవ్వడానికి తనకు కనీసం 10 రోజుల సమయం కావాలని విజయ్ సీబీఐని కోరారు. గడువు ముగిసిన తర్వాత విచారణకు తప్పకుండా హాజరవుతానని తన లేఖలో స్పష్టం చేశారు

## యాసిడ్ దాడి బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు

### ఉద్యోగం ఇవ్వలేని పక్షంలో.. జీవనాధారం కోసం భత్యం

### అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: యాసిడ్ దాడుల బాధితులకు పరిహారం కల్పించే విషయంలో సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేలా విధానాన్ని రూపొందించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా లను ఆదేశించింది. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేని పక్షంలో.. బాధితుల జీవనాధారం కోసం భత్యం చెల్లిం చేలా విధానాలు రూపొందించాలని సూచించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. యాసిడ్ దాడి బాధితులకు ప్రభుత్వ విభాగాలు/ఏజెన్సీల్లో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేరో స్పష్టమైన కారణాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలను ఆదేశించింది. యాసిడ్ దాడుల కేసులకు సంబంధించి గతంలోనూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో నేరగాళ్లకు తీవ్రమైన కఠిన శిక్షలు విధించేలా చట్టాన్ని సవరించాలని నాడు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. అవసరమైతే దోషుల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోకూడదని ప్రశ్నించింది. హరియాణాకు చెందిన ఓ యాసిడ్ దాడి బాధితురాలి పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

## మా ఆందోళనంతా పశ్చిమాసియా భారతీయుల గురించే

### రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్



న్యూఢిల్లీ : పశ్చిమాసియా ఘర్షణల వేళ.. సోమవారం విదేశాంగశాఖ మంత్రి ఎస్ .జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. అక్కడి పరిణామాలు అందరికీ ఆందో ళన కలిగిస్తున్నాయని, వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని వెల్లడించారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని పిలుపునిచ్చారు "ఈ సంక్షోభ సమయంలో సంయమనం పాటించి, దౌత్యమార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మన ప్రభుత్వం ఫిబ్రవరి 20న ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో పరిణామాలు మనందరికీ ఆందోళన కలిగిస్తు న్నాయి. వాటిపై ఎప్పటికప్పుడు మోదీ సమీక్ష జరుపుతున్నారు. ఇరాన్ నాయకులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ ప్రాంతంలోని ఘర్షణలు మన దేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలపైన గణనీయమైన ప్రభావం చూపుతాయి. మన ఇంధన భద్రతకు ఈ ప్రాంతం ఎంతో కీలకం. అక్కడినుంచే మన అవసరాలకు కావాల్సిన చమురు, గ్యాస్ వస్తోంది. అలాగే లక్షలాదిమంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వారి గురించే మా ఆందోళన. అలాగే అక్కడ చిక్కుకొన్నవారిని తిరిగి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత వినియోగదారుల ప్రయోజనాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. అందుకే అవసరమైనచోట మన ఇంధన సంస్థల ప్రయత్నాలకు దౌత్యమార్గాల ద్వారా మద్దతు ఇచ్చాం" అని జైశంకర్ వెల్లడించారు.అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. కువైట్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాల సమీపంలో పేలుళ్లు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారు. ఇప్పటికే వారిని తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ప్రత్యేక విమానాలను నడుపుతోంది.

శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌక 'ఐరిస్-దేనా'ను అమెరికా ముంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన మరో నౌక ఐరిస్ లావన్‌కు తిరుగు ప్రయాణంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఆ నౌకను కొచ్చి ఓడరేవులో నిలిపేందుకు అంగీకరించాలని ఇరాన్ కోరగా.. భారత ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది. దీనిపై జైశంకర్ స్పందించారు. "ఈ క్లిష్ట సమయంలో ఆ దేశంతో సంప్రదింపులు జరపడం కష్టంగా ఉంది. ఐరిస్ లావన్ యుద్ధనౌకకు భారత ప్రభుత్వం ఆశ్రయం ఇవ్వడంపై ఇరాన్ విదేశాంగ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది" అని మంత్రి వెల్లడించారు.

## డీకే శివకుమార్ ఢిల్లీ టూర్

### కర్ణాటకలో సీఎం కుర్చీపై మళ్లీ చర్చలు

### ఈ దఫా మార్పు ఖాయమంటూ ఊహాగానాలు!

బెంగళూరు :కర్ణాటక రాజకీయాల్లో మరోసారి నాయకత్వ మార్పు చర్చలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఇటీవల చేసిన న్యూఢిల్లీ పర్యటన ఈ ఊహాగానాలకు మరింత ఊపునిచ్చింది. రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఆయన ఢిల్లీ వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.అధికారిక సమాచారం ప్రకారం.. శివకుమార్ ఆదివారం సాయంత్రం కలబురగి నుంచి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు. అంతకుముందు రోజు ఇద్దరు నాయకులు కలిసి చిత్తాపూర్‌లో రూ.1,069 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అధికారికంగా ఈ పర్యటనను ప్రైవేట్ కార్యక్రమంగా చెప్పినప్పటికీ, రాజకీయ వర్గాలు మాత్రం దీని వెనుక ముఖ్యమైన చర్చలు జరిగి ఉండొచ్చని భావిస్తున్నాయి.

ఇదే సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు కూడా ఈ చర్చలకు బలం చేకూర్చాయి. కాంగ్రెస్ హైకమాండ్ అవకాశం ఇస్తే తాను ఇంకా రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టగలనని ఆయన ఇటీవల చెప్పారు. ఇప్పటికే ఆయన రాష్ట్ర ఆర్థిక మంత్రిగా తన రికార్డు స్థాయి 17వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీంతో ఆయన పదవిలో కొనసాగాలని భావిస్తున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

అయితే మరోవైపు శివకుమార్‌కు మద్దతుగా ఉన్న కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత నాయకత్వ మార్పు జరగాలని కోరుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధికారంలోకి రావడంలో శివకుమార్ కీలక పాత్ర పోషించారని, ఇప్పుడు ఆయనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కొందరు నేతలు హైకమాండ్‌ను కోరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలు మార్చి 27 వరకు కొనసాగనున్నాయి. ఆ తర్వాతే పార్టీ నాయకత్వంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## భారత పౌరులను తరలిస్తున్నాం

### ప్రక్రియ కొనసాగుతోందన్న పౌరవిమానయాన శాఖ



దిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

రాష్ట్రీయం తెలంగాణ

# పేదల పక్షాన ఉద్యమిస్తాం

### వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా ఉంటాం : కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలతో నిర్వాసితులైన బాధిత కుటుంబాలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడబిడ్డ దుఃఖం ఎవరికీ మంచిది కాదన్నారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని.. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఈ దుఃఖాన్ని కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయటానికి ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలబడటానికి వచ్చానని తెలిపారు. 'నేను టూరిస్ట్‌ను కాదు... మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ పోరాడతా' అని కవిత స్పష్టం చేశారు. గతంలో ఇళ్లు కూల్చటానికి బీఆర్ఎస్ వాళ్లు ప్రయత్నాలు చేశారన్నారు కవిత. జిల్లా కలెక్టర్ వచ్చి బాధితులతో మాట్లాడాలని... మంత్రులు వచ్చి బాధితులతో మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చారో అక్కడే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టి ఇవ్వాలన్నారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం న్యాయం కాదని మండిపడ్డారు. పేదల పక్షాన నిలబడి సమస్యకు పరిష్కారం దొరికే వరకూ పోరాడతానని.. ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత పేర్కొన్నారు.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

### ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బాధితులతో కలిసి నిరసన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయ్యారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బాధితులతో కలిసి నిరసన చేస్తున్న ఆమె తోపాటు ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు ఆమె మీడియాతో మాట్లాడుతూ వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు.

# విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

● 34 మంది విద్యార్థులు అస్వస్థత ● బాధ్యులపై చర్యలకు విద్యార్థి సంఘాల డిమాండ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిది: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ప్రాంతంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. పాఠశాల హాస్టల్‌లో భోజనం చేసిన తర్వాత సుమారు 34 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆదివారం కావడంతో హాస్టల్ నిర్వాహకులు విద్యార్థులకు మటన్‌తో ప్రత్యేక భోజనం అందించారు. అయితే భోజనం చేసిన కొంతసేపటి తర్వాత విద్యార్థుల్లో కొందరికి వాంతులు, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. దీంతో పరిస్థితి గమనించిన సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో నలుగురిని మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన విద్యార్థులను కూడా వైద్యులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మణుగూరు గురుకుల పాఠశాలలో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేసింది. విద్యార్థులకు ఇచ్చిన మటన్ భోజనం వల్లే ఫుడ్ పాయిజన్ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఈ విషయంపై ఇంకా అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ ఘటనపై పాఠశాల ప్రిన్సిపాల్ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అధికారులను వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే హాస్టల్‌లో అందించే ఆహార నాణ్యతపై కూడా సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ సింఘ్వి

# రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక

### రిటర్నింగ్ అధికారి ప్రకటన

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన పత్రాలను కాసేపట్లో వీరికి అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పత్రాలను అందుకోవడానికి అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ తెలంగాణ అసెంబ్లీలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అలాగే మరికాసేపట్లో వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి రానున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనున్నారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

## "సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్" ప్రారంభం

### ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావు

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ శాఖ యువతను అత్యవసర సేవలు చేరుకునే ముందు ప్రథమ స్పందనకారులుగా తయారు చేయడానికి "సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ఈ నెల 15 వరకు మొత్తం ఏడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు హైదరాబాద్‌లోని పీజీ కాలేజ్, సైఫాబాద్‌లో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, ముఖ్యంగా ఎయిర్ రైడ్స్, కెమికల్ దాడులు, న్యూక్లియర్ ప్రమాదాలు మరియు ఇతర విపత్తుల సమయంలో శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రభుత్వ శాఖలకు సహకరించగలరని చెప్పారు. ఈ శిక్షణలో వాలంటీర్లకు రక్షణ చర్యలు అగ్ని మాపక చర్యలు ఫస్ట్ ఎయిడ్ చికిత్స, గుంపు నియంత్రణ మరియు సహాయక సామగ్రి పంపిణీ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. అలాగే ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన వాలంటీర్లతో బలమైన కమ్యూనిటీ ఏర్పడడం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ ఎమ్‌జడ్-1 శ్రీ బి. సుధాకర్ రావు, ప్రిన్సిపల్ శ్రీ డి. కరుణ సాగర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఈ. రామా మరియు ఫైర్ శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ

● మెనూ..వంటకాలను పరిశీలించిన మంత్రి పొన్నం ● విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః హుస్నాబాద్ మండల కేంద్రంలో సోషల్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. సోమవారం మెనూ లో ఉన్న వంటకాలు.. విద్యార్థినులకు మధ్యాహ్న భోజనంలో వడ్డిస్తున్నా మెనూ పరిశీలించారు. స్వయంగా ప్లేట్ తీసుకొని క్యూ లైన్ లో నిలబడి వడ్డించుకొని విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే కుక్ లతో మాట్లాడి విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని.. విద్యార్థినులు ఆహారం విషయంలో రాజీలేదని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ప్రతిరోజూ పరిశీలించాలని ప్రిన్సిపల్ విజయ ను ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన మెను ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని సూచించారు. పాఠశాల తరగతి గదులను ,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.. డ్రింకింగ్ వాటర్ ట్యాంక్స్ పరిశీలించారు.. మెయింటెన్స్ చేయాలని సూచించారు. విద్యా సంవత్సరం ముగింపు కు చేరుకుండడం తో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు బాగా రాయాలని సూచించారు.ఇతర తరగతులకు సిలబస్ పూర్తయిందని దానిని రివిజన్ చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. టాయిలెట్స్ కి,అదనపు గదికి అవసరమైన షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులతో ముచ్చటించారు..విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు... ఇటీవల జరిగిన సర్వే లో కులం డబ్బు ప్రభావం లేదని ఎక్కడైతే చదువుకున్నారో ఆ కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందాయని తెలిపారు. హుస్నాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో త్వరలోనే స్విమ్మింగ్ పూల్ అందుబాటులోకి రానుందని దాని ద్వారా అందరూ స్విమ్మింగ్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థినులు పాటలు ,కథలు చెప్పించారు.. పాటలు పాడి ,కథలు చెప్పిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తుండటంతో బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని సూచించారు.



# ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత

● అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బీఆర్ఎస్ రెడీ

● కొండగల్‌లో రేవంత్ ఇల్లు బఫర్ జోన్‌లో ఉంది కూల్చేస్తారా? ● ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల 16 నుంచి 30 వరకు సమావేశాలు జరగబోతున్నాయి. ఇందుకోసం అధికార, ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల విషయంలో బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం నాడు సిరిసిల్లలో జరిగిన ఓ కార్యక్రమలో మాట్లాడిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.

**సీఎం మాటకే విలువ లేదు:** ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. బఫర్‌జోన్‌లోని ఇళ్లు కూల్చేస్తామని చెబుతున్నారు. కొడంగల్‌లో రేవంత్ ఇల్లు కూడా చెరువు పరిధిలోనే ఉందని ఆరోపించారు. బఫర్ జోన్‌లోని మంత్రుల ఇళ్ల జోలికి వెళ్లడం లేదు కానీ సామాన్యులు, పేదల ఇళ్లనే కూలుస్తున్నారని మండిపడ్డారు. మూసీ ఒడ్డున ఉన్న అపార్ట్‌మెంట్లు జీరో వాల్యూ అయిందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ప్రజల ఇళ్లకు కాదు సీఎం రేవంత్ రెడ్డి మాటకు, సీఎం మొఖానికి జీరో వాల్యూ అని ఆయనను ఎవరూ నమ్మడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులతో ఉందని చెబుతున్నారు. అలాంటప్పుడు లక్ష కోట్ల మూసీ ప్రాజెక్ట్ ఎందుకు అని ప్రశ్నించారు.

## నాణ్యతలేని మందులపై ప్రభుత్వం కఠిన చర్యలు

● బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్ ప్రారంభం

● రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు

● ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాణ్యతలేని మందుల విక్రయాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఈ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులకు వెంటనే సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యతలేని, అనుమానాస్పద మందులు గుర్తించిన వెంటనే అన్ని మెడికల్ షాపులకు ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్ పంపిస్తున్నారు. దీంతో ఆ మందుల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని మెడికల్ షాపులకు సూచనలు అందుతాయి.

**ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం..**

ప్రజలకు హానికరంగా మారే మందులు మార్కెట్‌లో అమ్మకుండా ముందుగానే అడ్డుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టింది.

**రాష్ట్రవ్యాప్తంగా అనుసంధానం**

ఈ కొత్త వ్యవస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. ఒకసారి అలర్ట్ జారీ అయిన వెంటనే ప్రతి ఫార్మసీకి సమాచారం చేరేలా డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు.

**డిజిటల్ పర్యవేక్షణకు ప్రాధాన్యం**

ఔషధాల నాణ్యత, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టి మందుల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసేలా డీసీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# 99 రోజుల ప్రణాళిక భేష్!

● అమలు పైనే అనుమానాలు ● చిత్తశుద్ధితో సాగితేనే ఫలితాలొస్తాయంటున్న విశ్లేషకులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలకు, కొన్ని నూతన పథకాలను జోడించి ఈ రెండున్నర సంవత్సరాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన సందర్భంగా చేపట్టిన ప్రగతిపై ప్రత్యేక ముద్రవేసేందుకు ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. దీని అమలుకు రాష్ట్రంలో 99 రోజుల పాటు సుదీర్ఘ ప్రజా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో రెండున్నరేళ్ళ తమ పాలనను సమీక్షించుకుంటూనే పాలనను గాడినపెడుతూ, ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల వద్దకు చేర్చేందుకు ఈ ఆర్భాట ప్రోగ్రాంను ఎంచుకున్నారనే చర్చసాగుతోంది. ఈ కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయంతోపాటు ప్రజల వద్దకు వెళ్ళేందుకు దోహదం చేస్తుందని భావిస్తున్నారు. దీని అమలులో చిత్తశుద్ధి ఉంటేనే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంబంధ బాంధవ్యాలు మెరుగుపడటంతోపాటు ప్రభుత్వానికి ఫలితాలొచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పైరేదైన ఈ కార్యక్రమం ఫలితంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకు వెళ్ళందుకు అవకాశం చిక్కుతోందని, దీని వల్ల ప్రజలు తమ సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం లభిస్తోందని ఆశిస్తున్నారు. ఈ ప్రజాపాలనలో ప్రజాచైతన్యంతోపాటు సామాజిక, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చారు ప్రారంభ, ఆరంభాలున్నప్పటికీ . పెద్దగా ఆర్థిక భారం లేకుండా ఈ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం గమనార్హం.

**ప్రణాళిక ఓకే అమలే అసలు సమస్య :** రాష్ట్రంలోని నలుగురితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని కేబినెట్లో చర్చించి ఆమోదించారు. దీని కోసం కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి అమలుకు శ్రీకారం చుట్టారు.

ప్రతి అంశానికి, కార్యక్రమానికి నోడల్ అధికారిని నియమించారు. ప్రణాళిక రూపొందించడం మేరకు ఓకే కాని అమలు పైన్నే దీని ఫలితాలు ఆధారపడుతాయంటున్నారు. ఇప్పటికే మంత్రుల మధ్య, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రభుత్వానికంటే విపక్షాల విమర్శలే ప్రజల్లోకి ఎక్కువగా వెళుతున్నాయనే అభిప్రాయం ఉంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో మంత్రులు,ఎమ్మెల్యేలు గ్రూపులుగా విడిపోయారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో సమన్వయంతోపాటు క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే సత్ఫలితాలొస్తాయని ఆశిస్తున్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని మొక్కుబడిగా అమలు చేస్తే కాగితాలకే పరిమితమయ్యే అవకాశముందంటున్నారు. ఈ కార్యక్రమం కోసం ఉమ్మడి జిల్లాలవారీగా ఇంచార్జ్ మంత్రులు సమావేశాలు నిర్వహించారు. అయితే సమావేశాలకు అధికారులు హాజరైనా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడం గమనార్హం. ఉదాహరణకు ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం మహబూబాబాద్ లో ఏర్పాటు చేస్తే ఈ సమావేశానికి మంత్రి సీతక్క, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్, భూపాలపల్లి, జనగామ ఎమ్మెల్యేలు, వరంగల్ ఎంపీ హాజరుకాలేదు. కొందరు ఎమ్మెల్సీలు దూరంగా ఉన్నారు.

**మూడు నెలల సుదీర్ఘకాలం :** 99 రోజులు అంటే దాదాపు మూడు నెలల పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు దశల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్ణయించి ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 12వ తేదీ వరకు కొనసాగుతూ మధ్యలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పాలకవర్గాలు కొలుదీరాయి. మండల, జిల్లా పాలకవర్గాలు లేనప్పటికీ నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యేలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంత్రులు భాగస్వామ్యం ప్రధానం. ఈ మేరకు అధికారులతో సమన్వయం చేసుకోవడం పై ఆధారపడి ప్రజాప్రయోజనాలు వస్తాయంటున్నారు.

**పది అంశాలకు ప్రాధాన్యం :** ఈ 99 రోజుల కార్యక్రమంలో పది అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 'పరిసరాల పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారం' మార్చి 6 నుంచి 15 తేదీ వరకు , 'ఆరోగ్యం' ఏప్రిల్ 6 నుంచి 15వ తేదీ వరకు, 'సురక్షితంగా చేరుకోండి' ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు, 'సంక్షేమం' ఏప్రిల్ 20 నుంచి 25 వ తేదీ వరకు, 'పిల్లల భద్రత, రక్షణ, నో డ్రగ్స్' ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు, 'రైతులు' మే 4 నుంచి 9వ వరకు, 'విద్య' మే 11 నుంచి 16వ వరకు, 'యువత, క్రీడలు' మే 18 నుంచి 23 వరకు, 'మహిళలు' మే 25 నుంచి 30 వరకు, 'పర్యావరణం' జూన్ 1 నుంచి 12 వరకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ ప్రధానాంశల్లో అన్ని రకాల ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాలు చర్చకు వచ్చే విధంగా జాగ్రత్త తీసుకున్నారు.

## విద్యా పోర్టల్‌లో "పద్మశాలి" ఉపకులాలకు న్యాయం చేస్తాం



### మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లో పద్మశాలి సామాజిక వర్గానికి ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించాలని కోరుతూ పద్మశాలి మేధావుల ఫోరం ప్రతినిధులు రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం పాఠశాలల్లో జరుగుతున్న విద్యార్థుల కుల వివరాల సేకరణలో భాగంగా, విద్యాశాఖ పోర్టల్‌లోని డ్రాప్-డౌన్ మెనూలో 'సబ్-కాస్ట్' (ఉపకులం) విభాగంలో "పద్మశాలి" అనే ఆప్షన్ అందుబాటులో లేదని మంత్రికి వివరించారు. జీవో నెంబర్ 16 ప్రకారం బిసి-బి జాబితాలో సీరియల్ నెంబర్ 17లో ఉన్న పద్మశాలి కులానికి చెందిన సుమారు 8 లక్షల కుటుంబాల విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పోర్టల్‌లో మార్పులు చేసి "పద్మశాలి - పద్మశాలి" అనే ఆప్షన్‌ను చేర్చాలని ఫోరం ప్రధాన కార్యదర్శి ఏలే వెంకటనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్, కల్లెపల్లి రాజు నేత, ముషీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అతినగరం సురేష్, అయోధ్య పద్మశాలి అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి అనిల్ వైద్య, జెపిఎస్ ఐటీ వింగ్ అధ్యక్షులు బండారి రాజేంద్ర ప్రసాద్, బొడ్ల తిరుపతి, ఏబీపీఎస్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గారు, వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు.

## డిజిటల్ అరెస్ట్.. ఏకంగా రిటైర్డ్ జడ్జీనే టార్గెట్

● రూ.1.66 కోట్ల టోకరా ● పోలీసులను ఆశ్రయించిన వైనం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: సైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. డిజిటల్ అరెస్ట్‌ల పేరిట అమాయకులను ముంచేస్తున్నారు. చదువుకున్న వ్యక్తులు సైతం ఈ డిజిటల్ అరెస్ట్‌లకు బలవుతున్నారు. తాజాగా అలాంటి ఓ ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. సైబర్ కేటుగాళ్లు ఈ సారి ఏకంగా రిటైర్డ్ జడ్జిని టార్గెట్ చేశారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీగా దోచేశారు. సైబర్ మోసగాళు వీడియో కాల్ చేసి తాము సీబీఐ అధికారులమని చెప్పి రిటైర్డ్ జడ్జిని భయపెట్టారు. మీపై విచారణ జరుగుతోందని, కేసు ముగిసే వరకు ఇంటి నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తూ డిజిటల్ అరెస్ట్ చేసినట్టు నటించారు. అంతేకాకుండా మీ ఆధార్‌కు లింక్ అయిన రెండు మొబైల్ నెంబర్లు మహిళలకు అభ్యంతరకర కాల్స్ చేస్తున్నాయని చెబుతూ మాజీ జడ్జిని భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో ఇందిరానగర్లో మీపై కేసు నమోదు అయిందని చెప్పి మరింత ఒత్తిడి తీసుకొచ్చారు. మీపై మానవ అక్రమ రవాణా కేసు కూడా నమోదైందని, దీనిపై సుప్రీంకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని కాల్ చేసి బెదిరింపులకు దిగారు. ఈ విషయాల గురించి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో మాట్లాడకూడదని కూడా హెచ్చరించారు. దర్యాప్తు కోసం మీ బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చి, మీరు చెల్లించే మొత్తం విచారణ పూర్తయ్యాక తిరిగి ఇస్తామని నమ్మబలికారు. అరెస్టు అయితే ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందనే భయంతో రిటైర్డ్ జడ్జి మొత్తంగా రూ. 1.66 కోట్లు సైబర్ మోసగాళ్ల ఖాతాలకు బదిలీ చేశారు. అయితే మోసగాళ్లు చెప్పినట్లుగా నగదు తిరిగి ఇవ్వకపోవడంతో మోసం జరిగినట్టు గ్రహించిన రిటైర్డ్ జడ్జి పోలీసులను ఆశ్రయించారు.

# గ్యాస్ వినియోగదారులకు షాక్

● సిలిండర్ బుకింగ్‌పై కేంద్రం కొత్త పరిమితులు ● దేశవ్యాప్తంగా గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పీజీ సిలిండర్లపై నిర్ణయం

● సరఫరాలో పారదర్శకతను పెంచేందుకు , దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కీలక నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశవ్యాప్తంగా గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరాలో పారదర్శకతను పెంచేందుకు మరియు దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఒక సిలిండర్ బుక్ చేసిన తర్వాత, తదుపరి సిలిండర్ బుక్ చేసుకోవడానికి మధ్య నిర్ణీత సమయం ఉండాలని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మన దేశంలోనూ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడవచ్చనే భయంతో వినియోగదారులు ముందస్తుగా బుకింగ్స్ చేస్తున్నారు. ఈ పరిణామాలను గమనించిన కేంద్ర ప్రభుత్వం, గ్యాస్ సిలిండర్ల హోర్డింగ్ మరియు బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా గతంలో 15 రోజులుగా ఉన్న రీఫిల్ బుకింగ్ విరామ సమయాన్ని ఇప్పుడు 21 రోజుల నుండి 25 రోజులకు పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

**గృహ అవసరాలకే ప్రాధాన్యత..**

సాధారణంగా 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునే వారు కూడా ఇప్పుడు కేవలం 15 రోజులకే బుకింగ్స్ చేస్తుండటంతో ఈ కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చారు. అలాగే డబుల్ సిలిండర్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు తమ రెండో సిలిండర్‌ను బుక్ చేసుకోవాలంటే కనీసం 30 రోజుల విరామం ఉండాలని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. కమర్షియల్ అవసరాల కంటే గృహ అవసరాలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

**కేంద్రం కీలక ఆదేశాలు జారీ..**

దేశీయంగా గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం అవసర వస్తువుల చట్టం-1955 కింద రిఫైనరీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రొపేన్, బ్యూటేన్ వంటి వాయువులను ఇతర పెట్రోకెమికల్స్ తయారీకి వాడకుండా, కేవలం న్యా+ ఉత్పత్తి కోసమే వినియోగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో సుమారు 25 నుండి 30 రోజులకు సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కావున అనవసరంగా ముందస్తు బుకింగ్‌లు చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అధికారులు కోరుతున్నారు.

## సారా తాగి ఎక్కువగాకాలం బతికే వాళ్లు

హైదరాబాద్‌: సారా దుకాణాలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు(ఫోటోలు- )కాంగ్రెస్ పార్టీ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తాజాగా సచివాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బాంబ్ పేలుస్తానంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో సారా దుకాణాలను మళ్లీ తెరవాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వాన్ని తాను కోరతానని వెల్లడించారు. సారా ఆరోగ్యానికి హానికరం కాదని పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో ఎందుకు సారా దుకాణాలను మూసివేశారో తెలుసుకోవాల్సి ఉందని తెలిపారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో సారా తాగిన వారు 115 ఏళ్ల పాటు బతికే వారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు చాలా మంది మద్యం తాగి 80 ఏళ్లకే ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. అందుకే తెలంగాణలో సారా దుకాణాలను తిరిగి ప్రారంభించాలని తాను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు.

# వడదెబ్బ మృతులకు పరిహారం

● వడదెబ్బతో మృతి చెందిన కుటుంబాలకు రూ.4 లక్షలు

● గత ఏడాది ఎక్స్ గ్రేషియా పెంచుతూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ

● డెత్ సర్టిఫికేట్, పోస్ట్‌మార్టం, ఎఫ్.ఐ.ఆర్ రిపోర్టులు తప్పనిసరి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో భానుడు భగభగ మండుతున్నాడు. ముఖ్యంగా ఈ ఎండల కారణంగా సామాన్యులు, శ్రామికులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జీవనోపాధి కోసం ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేసే క్రమంలో చాలామంది వడదెబ్బకు గురవుతున్నారు. అయితే ఈ వడదెబ్బతో మరణించిన పేద కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం వారికిచ్చే ఎక్స్‌గ్రేషియాను గతేడాది పెంచిన విషయం తెలిసిందే. గతంలో ఉన్న రూ. 50 వేల ఎక్స్‌గ్రేషియాను రూ. 4 లక్షలకు పెంచుతూ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. ఈ పరిహారం పొందేందుకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన లేక చాలా కుటుంబాలు నష్టపోతున్నాయి. వడదెబ్బ మరణాలను ధ్రువీకరించడానికి ప్రతి మండలంలో ఒక త్రిసభ్య కమిటీ ఉంటుంది. ఇందులో తహసీల్దార్, వైద్యాధికారి, సబ్ ఇన్స్పెక్టర్ సభ్యులుగా ఉంటారు. మరణం సంభవించిన వెంటనే ఈ కమిటీకి సమాచారం అందించాల్సి ఉంటుంది.

వ్యక్తి వడదెబ్బతోనే మృతి చెందినట్లు తొలుత వైద్యాధికారి ధ్రువీకరించాలి. తర్వాత కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహిస్తారు. వడదెబ్బ మరణాలను శాస్త్రీయంగా నిర్ధారించడానికి మృతదేహానికి తప్పనిసరిగా పోస్ట్‌మార్టం నిర్వహించాలి. ఈ నివేదిక పరిహారానికి అత్యంత కీలకంగా ఉంటుంది. పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగా పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ సిద్ధం చేస్తారు. డెత్ సర్టిఫికేట్, పోస్ట్‌మార్టం రిపోర్ట్, ఎఫ్.ఐ.ఆర్, పంచనామా రిపోర్టులను జతచేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. మండల కమిటీ పంపిన నివేదికను ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. మృతుడి కుటుంబానికి రూ. 4 లక్షల పరిహారాన్ని మంజూరు చేస్తారు.



# కలర్స్

LIFE IS A RAINBOW




**టీ20 ప్రపంచకప్ తుది సమరంలో టీమిండియా అద్భుత ప్రదర్శనతో విశ్వవిజేతగా అవతరించడంతో దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించి, భారత్ మరోసారి ట్రోఫీని ముద్దాడింది. ఈ అపురూప విజయం ఖరారు కాగానే నగరాల నుంచి పల్లెల వరకు క్రికెట్ అభిమానులు రోడ్లపైకి వచ్చి జాతీయ జెండాలతో కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి వేళ కూడా బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ అభిమానులు తమ ఆనందాన్ని పంచుకున్నారు**

**- ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టుకు ఇప్పటిదాకా అనేక మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్‌ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించడం గొప్ప గౌరవంగా భావిస్తారు. కానీ ఆ అవకాశం అందరికీ దక్కదు. ముఖ్యంగా ఐసీసీ టోర్నమెంట్‌ల్లో భారత్‌ను నడిపించే అవకాశం దక్కడం గొప్ప ఛాన్స్. అదే ఐసీసీ టోర్నీల్లో టీమ్‌ఇండియాను విజేతగా నిలిపితే దక్కే గౌరవమే వేరు. అలాంటి అవకాశం సూర్యకుమార్‌కు దక్కింది. తన కెప్టెన్సీలో భారత్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. అయితే అతి తక్కువ మంది కెప్టెన్లే ఇప్పటిదాకా భారత్‌కు ప్రపంచకప్ అందించారు. మరి వాళ్లెవరో? ఇప్పుడు చూద్దాం!**

తాజా విజయంతో వరుసగా రెండుసార్లు టీ20 వరల్డ్కప్ నెగ్గిన జట్టుగా టీమ్‌ఇండియా రికార్డు సృష్టించింది. 2024లో రోహిత్ కెప్టెన్సీలో ఛాంపియన్‌గా నిలిచిన భారత్, తాజా ఎడిషన్‌లోనూ ట్రోఫీ ముద్దాడింది. గతంలో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు ఈ ట్రోఫీ నెగ్గలేదు. రెండేసిసార్లు నెగ్గిన వెస్టిండీస్ (2012, 2016), ఇంగ్లాండ్ (2010, 2022) జట్లు కంటిన్యూగా విజయం సాధించలేదు. అలాగే కొట్టింది. కాగా, టీమ్‌ఇండియాకు ఇది మూడో టీ20 వరల్డ్కప్ టైటిల్. దీంతో అత్యధిక టీ20 టైటిళ్లు నెగ్గిన జట్టుగానూ భారత్ రికార్డ్ కొట్టింది. మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్సీలో టీమ్‌ఇండియా 2007లో తొలి టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత పలు దఫాలుగా సెమీస్, ఒకసారి ఫైనల్‌కు చేరిన విఫలమైంది. అయితే 17ఏళ్ల తర్వాత మళ్లీ రోహిత్ కెప్టెన్సీలో 2024లో టీమ్‌ఇండియా పొట్టికప్పును ముద్దాడింది. అలా రెండో టీ20 వరల్డ్కప్‌ను ముద్దాడేందుకు భారత్‌కు 17ఏళ్లు పట్టింది. కానీ మూడోసారి టీ20 ట్రోఫీని అందుకునేందుకు టీమ్‌ఇండియాకు ఎక్కువ టైమ్ పట్టలేదు. రెండేళ్ల కంటే తక్కువ సమయంలోనే భారత్ రెండో టీ20 టైటిల్ దక్కించుకుంది. అలా 2007, 2024. 2026 ఎడిషన్లలో విజేతగా నిలిచింది. మరే ఇతర జట్టు కూడా మూడుసార్లు పొట్టి కప్పును దక్కించుకోలేదు.



### సూర్య అరుదైన రికార్డ్

ఈ విజయంతో 19ఏళ్ల టీ20 వరల్డ్కప్ చరిత్రలో సొంతగడ్డపై టీ20 వరల్డ్కప్ ముద్దాడిన తొలి కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రికార్డు సృష్టించాడు. భారత్‌కు వరల్డ్కప్ అందించిన నాలుగో కెప్టెన్‌గా అరుదైన ఘనత సాధించాడు. 2024 వరల్డ్కప్ తర్వాత రోహిత్ శర్మ 20 రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో సూర్య పగ్గాలు అందుకున్నాడు. అప్పట్నుంచి పొట్టి పార్మాట్‌లో భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోసేదు. అదే జోష్‌లో ఇప్పుడు టీ20 వరల్డ్కప్ బరిలో నిలిచి ఛాంపియన్‌గా నిలిచింది. గతంలో ఏ కెప్టెన్ కూడా సొంత గడ్డపై టీ20 ప్రపంచకప్‌ను నెగ్గ లేదు. ఇదివరకు టీమ్‌ఇండియా కూడా 2007లో సౌతాఫ్రికా (జొహెన్నస్‌బర్గ్), 2024 బర్బాడోస్ వేదికగా జరిగిన ఎడిషన్లలో ఛాంపియన్‌గా నిలిచింది.

### కపిల్ దేవ్ (1983 ఒగాఐ ప్రపంచ కప్)



భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ భారత క్రికెట్‌లో స్వర్ణయుగాన్ని ప్రారంభించాడు. అతని నాయకత్వంలో, భారత్ మొదటిసారి ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 1983 ఫైనల్‌లో అతను పటిష్ఠమైన వెస్టిండీస్‌ను ఓడించి భారత్‌కు తొలి ప్రపంచ కప్ అందించాడు. అలా భారత్‌కు తొలి వరల్డ్కప్ అందించిన కెప్టెన్‌గా కపిల్ దేవ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయాడు.

### ఎంఎస్ ధోని (2007 టి20, 2011 ఓడిఐ)




కపిల్ దేవ్ తర్వాత ఆ ఘనత ధోనీకే దక్కింది. మహేంద్ర సింగ్ ధోనీ భారత్ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా పేరు దక్కించుకున్నాడు. అతడి కెప్టెన్సీలో టీమ్‌ఇండియా మూడు ప్రపంచ కప్ ఫైనల్స్‌కు (రెండుసార్లు టి20, ఒకసారి వన్డే) చేరుకుంది. ఇందులో ధోనీ నాయకత్వంలో భారత్ 2007లో టి20 ప్రపంచ కప్, 2011లో వన్డే వరల్డ్ కప్ గెలుచుకుంది.

### రోహిత్ శర్మ (2024 టి20)



కపిల్, ధోనీ తర్వాత ఈ ఎలైట్ లిస్ట్‌లో రోహిత్ శర్మ స్థానం దక్కించుకున్నాడు. టీమ్‌ఇండియాకు దాదాపు 11ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ అందించిన కెప్టెన్‌గా నిలిటాడు. అతడి కెప్టెన్సీలో భారత్ 2024 టీ20 వరల్డ్కప్ ఛాంపియన్‌గా నిలిచిం ది. ఇదే కాకుండా భారత్ జట్టును దూకుడు, డేరింగ్ గేమ్ అప్రోచ్ టీమ్‌గా మార్చాడు. అతడి నాయకత్వంలో భారత్ వరుసగా 2023 వన్డే, 2024 టీ20, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ పైనల్స్కు చేరింది. ఇందులో వన్డే వరల్డ్కప్ మినహా రెండు టోర్నీల్లో భారత్‌ను రోహిత్ విజేతగా నిలిపాడు.



### మహిళల క్రికెట్‌లో

వీళ్లతోపాటు మహిళల క్రికెట్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా వన్డే వరల్డ్కప్ నెగ్గింది. హిళ క్రికెటర్లు చరిత్ర తిరగరాశారు. భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడింది. ముంబైలో జరిగిన ఫైనల్‌లో సమిష్టి ప్రదర్శనతో అదరగొట్టిన భారత్.. ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను చిత్తు చేసి తొలిసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ మ్యాచులో సఫారీలను 52 రన్స్‌తో ఓడించింది. 2005, 2017 ఫైనల్స్‌లో చేజారిన కలను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సాకారం చేసింది.

వెంకటేశ్వరదాస్ - కల్చరల్ రిపోర్టర్,
విశాఖపట్నం - 99892 65111

### మూడోసారి పొట్టి కప్పును ముద్దాడిన భారత్



2026 టీ20 వరల్డ్కప్ విజేతగా నిలవడంతో భారత్ పలు ఘనతలు సాధించింది. తాజా ఫైనల్‌లో కివీస్‌ను 96 పరుగుల తేడాతో ఓడించిన టీమ్‌ఇండియా ముచ్చటగా మూడోసారి పొట్టి కప్పును ముద్దాడింది. దీంతో అత్యధికసార్లు ప్రపంచకప్‌ను నెగ్గిన జట్టుగా భారత్ రికార్డు కొట్టింది. అయితే ఈ పొట్టి కప్పు 2007లో ప్రారంభమైంది. అప్పట్నుంచి ఇప్పటిదాకా 10 ఎడిషన్లు ఈ టోర్నీ జరిగింది. మరి ఇందులో ఏ దేశం ఎన్నిసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీ విజేతల లిస్ట్ ఏంటో ఓసారి చూద్దాం!


#### రికార్డ్ స్థాయిలో భారత్

2007 తొలి ఎడిషన్‌లో భారత్ విజేతగా నిలిచింది. ధోనీ నాయకత్వంలో బరిలోకి దిగిన టీమ్‌ఇండియా ఆ టోర్నీలో ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. మళ్లీ 17ఏళ్లకు 2024లో టీమ్‌ఇండియా మళ్లీ విశ్వ విజేతగా నిలిచింది. ఈసారి రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఢీ కొట్టింది. ఫైనల్‌లో 7 రన్స్ తేడాతో సౌతాఫ్రికను ఓడించి విజేత అయ్యింది. ఇక తాజా ఎడిషన్‌లో సూర్య నేతృత్వంలోని భారత్ ముచ్చటగా మూడోసారి ఈ కప్పును అందుకుంది.

#### ఈ రెండు దేశాలు చెరో రెండుసార్లు

వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు 20 ఫార్మాట్‌లో ఆధిపత్యం చెలాయించింది. రెండుసార్లు ఈ కప్పును అందుకున్న తొలి జట్టుగా అప్పట్లోనే రికార్డు కొట్టింది. 2012లో మొదటిసారి విండీస్ 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత 2016 కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించి రెండోసారి ట్రోఫీని గెలుచుకుంది.

ఇంగ్లాండ్ జట్టు కూడా ఇప్పటివరకు రెండుసార్లు 20 ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. 2010 ఫైనల్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాను ఓడించి మొదటిసారి టైటిల్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 20 ప్రపంచ కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించి ఇంగ్లాండ్ రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది.




### ప్రైజ్ మనీ ఎన్ని కోట్లంటే



ముచ్చటగా మూడోసారి టీమిండియా టి20 వరల్డ్ కప్ టోర్నమెంట్ గెలిచిన టీమిండియా కు ఐసీసీ నుంచి భారీ స్థాయిలో ప్రైజ్ మనీ దక్కనుంది. ముందుగా నిర్ణయించిన ప్రకారం విశ్వ విజేత టీమిండియా కు ఐసీసీ ద్వారా 27.50 కోట్లు దక్కనున్నాయి. అలాగే ఇండియా చేతిలో ఫైనల్ లో ఓడిపోయిన రన్నరప్ జట్టు న్యూజిలాండ్ కు 13.67 కోట్లు వస్తాయి. సెమీఫైనల్స్ దాకా వచ్చి ఓటమి చెందిన ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లకు చెరో 7.24 కోట్లు దక్కనున్నాయి. ఇక సూపర్ ఎనిమిది దశలో నిలిచిన జట్లకు 3.48 కోట్లు దక్కుతాయి. గ్రూప్ స్టేజీల్లో ఎలిమినేట్ అయిన జట్లకు 2.29 కోట్లు దక్కుతాయి. పాకిస్తాన్ జట్టుకు 3.48 కోట్లు రానున్నాయి.



### టి20 ప్రపంచ కప్ గెలిచిన జట్లు - కెప్టెన్ల జాబితా

2007- భారత్- మహేంద్ర సింగ్ ధోని
2009 - పాకిస్థాన్- యూనిస్ ఖాన్
2010 - ఇంగ్లాండ్- పాల్ కాలింగ్‌వుడ్
2012 - వెస్టిండీస్ - డారెన్ సామి
2014 - శ్రీలంక - లసిత్ మలింగ
2016 - వెస్టిండీస్ - డారెన్ సామి
2021 - ఆస్ట్రేలియా - ఆరోన్ ఫించ్
2022 - ఇంగ్లాండ్ - జోస్ బట్లర్
2024 - భారత్- రోహిత్ శర్మ

# నేడే చైనీస్ తైపీతో భారత్‌కు కీలక పోరు




మంగళవారం సిడ్నీలో జరుగుతున్న ాఖీజ ఉమెన్స్ ఆసియా కప్లో తమ చివరి గ్రూప్ జ మ్యాచ్లో చైనీస్ తైపీతో తలపడనున్న భారత మహిళల ఫుట్బాల్ జట్టు గెలవాల్సిన మ్యాచ్ను ఎదుర్కొంటోంది. వియత్నాం (1–2) మరియు జపాన్ (0–11) చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు మ్యాచ్లో సున్నా పాయింట్లతో భారత్ ప్రస్తుతం గ్రూప్లో అట్టడుగున ఉంది. రెండు మ్యాచ్లో ఆరు పాయింట్లతో జపాన్ గ్రూప్లో అగ్రస్థానంలో ఉండగా, చైనీస్ తైపీ మరియు వియత్నాం వరుసగా రెండు మరియు మూడవ స్థానాల్లో ఉన్నాయి, రెండు జట్లు చెరో మూడు పాయింట్లతో సమంగా ఉన్నాయి. అయితే, బ్లూ టైగ్రెస్స్కు ఇంకా క్వార్టర్ ఫైనల్కు చేరుకునే అవకాశం ఉంది, వారు చైనీస్ తైపీని రెండు లేదా అంతకంటే ఎక్కువ గోల్స్ లేదా అంతకంటే ఎక్కువ తేడాతో ఓడించినట్లయితే, మరియు జపాన్ మంగళవారం వియత్నాంను ఒకేసారి కిక్–ఆఫ్లో ఓడించినట్లయితే.సోమవారం బంగ్లాదేశ్ మరియు ఉజ్బెకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ డ్రాగా ముగిస్తే, ఒక గోల్ తేడాతో విజయం కూడా సరిపోతుంది. మూడు గ్రూపుల్లోని ప్రతి దాని నుండి మొదటి రెండు జట్లు, మూడవ స్థానంలో నిలిచిన రెండు ఉత్తమ ఫినిషర్లు చివరి ఎనిమిది స్థానాలకు చేరుకుంటారు.గత రెండు మ్యాచ్ల తర్వాత, గత ఫలితాలను వెనుకకు నెట్టడం యొక్క ప్రాముఖ్యతను భారత ప్రధాన కోచ్ అమేలియా వాల్వర్డే హైలైట్ చేశారు."రెండు మ్యాచ్లు (వియత్నాం మరియు జపాన్తో జరిగిన) చాలా భిన్నంగా ఉన్నాయి. మనం చేయవలసిన మొదటి విషయం ఏమిటంటే, ఏమి జరిగిందో వీలైనంత త్వరగా తిరగేయడానికి ప్రయత్నించడం. ఈ మ్యాచ్కు మనం బాగా సిద్ధం కావాలి మరియు దాని గురించి మాకు ఎటువంటి సందేహం లేదు" అని వాల్వర్డే అన్నారు.బ్లూ టైగ్రెస్స్కు, చైనీస్ తైపీతో జరిగిన ఘర్షణ వర్చువల్ ఫైనల్కు సమానం."మ్యాచ్ యొక్క ప్రాముఖ్యత గురించి మాకు తెలుసు. మేము ఇప్పటికే మా మునుపటి ఆట నుండి పేజీని తిప్పాము మరియు ఇప్పుడు ఈ అవకాశం ఉంది, దానిని మేము అర్థవైన గంభీరతతో సంప్రదించాలి" అని ఆమె అన్నారు."ఆటగాళ్ళు దృష్టి సారించారు మరియు మేము మా అవకాశాలను పూర్తి చేయడంపై పని చేస్తున్నాము. ఇది మాకు ఫైనల్ లాంటిదని మాకు తెలుసు" అని వాల్వర్డే అన్నారు."వారు చాలా నెలలుగా తమ దేశం కోసం చరిత్ర సృష్టించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. కాబట్టి అర్హత సాధించడానికి మాకు స్పష్టమైన అవకాశం ఉందని మరియు ఈ దశను బాగా ముగించడానికి మరియు దానిని సాధించడానికి మాకు స్పష్టమైన అవకాశం ఉందని మేము తెలుసుకోవాలి." భారత ప్రధాన కోచ్ తన జట్టు ఒక నిర్దిష్ట బ్రాండ్ ఫుట్బాల్ ఆడాలని కోరుకుంటున్నప్పటికీ, చైనీస్ తైపీ విసిరే ముప్పుల గురించి ఆమెకు తెలుసు."మొదటి మ్యాచ్ రెండవ భాగంలో మనం చూపించిన ఫుట్బాల్ వెర్షన్ను మనం తిరిగి చూపిస్తే, మనం విజయానికి చాలా దగ్గరగా ఉంటాము. మరోవైపు, చైనీస్ తైపీ వారి ఆట శైలిలో బాగా వ్యవస్థీకృతమైంది" అని ఆమె అన్నారు."వారు తమ మొదటి మ్యాచ్లో చాలా బలమైన రక్షణ దశను కలిగి ఉన్నారు మరియు వారి నిర్మాణాన్ని కొద్దిగా సర్దుబాటు చేసుకున్నారు, కానీ వారు జపాన్తో చాలా తెలివైన ఆటను ఆడారు."మనం తీవ్రతను తీసుకురావాలి, బంతిని కోరుకునే జట్టుగా ఉండాలి మరియు దానిని దాడిలోకి ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నించాలి. ముఖ్యంగా మా ఆటగాళ్ల సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుంటే అది మా ప్రయోజనాల్లో ఒకటి, మరియు మేము దానిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తాము," అని వాల్వర్డే అన్నారు.భారత మిడ్ఫీల్డర్ షిల్కీ దేవి హేమామ్ కోచ్ భావాలను ప్రతిధ్వనించారు."గత ఆట నుండి మేము మా పాఠాలు నేర్చుకున్నాము మరియు ఇది (చైనీస్ తైపీ) మాకు ఒక ప్రత్యేక మ్యాచ్ అవుతుందని నేను భావిస్తున్నాను" అని షిల్కీ అన్నారు."ఇది మాకు గొప్ప అవకాశం, మరియు మేము దానిని సద్వినియోగం చేసుకోవాలి." మరోవైపు, చైనీస్ తైపీ చాలా సులభమైన పనిని కలిగి ఉంది. నాకౌట్ దశకు పురోగతి సాధించడానికి వారికి డ్రా సరిపోతుంది. అయితే, ప్రధాన కోచ్ ప్రసోబ్చోక్ చోకెమోర్ తన జట్టును విజయం కోసం ప్రోత్సహిస్తున్నాడు."గత మ్యాచ్లో తిరిగి పుంజుకున్న తర్వాత జట్టు మరింత నమ్మకంగా ఉంది, కానీ వారు అతిగా నమ్మకంగా ఉండకుండా చూసుకోవాలి" అని అతను చెప్పాడు."వాస్తవానికి, డ్రాతో కూడా అర్హత సాధించడానికి మాకు మంచి అవకాశం ఉన్నప్పటికీ, మేము ఇంకా మైదానంలోకి వెళ్లి మ్యాచ్ గెలవడానికి ఆడతాము మరియు ఇతర మ్యాచ్లలో ఇతర అంశాల గురించి చింతించము."



సబలెంకా-ఒసాకా

# పోరుకు సిద్ధం





ఆదివారం జరిగిన మ్యాచ్లో ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకా 6–4, 6–1 తేడాతో రొమేనియాకు చెందిన జాక్వెలిన్ క్రిస్టియన్ను ఓడించి, మాజీ ఛాంపియన్ నవోమి ఒసాకాతో ఇండియన్ వెల్స్లో నాల్గవ రౌండ్ పోరుకు సిద్ధమైంది. 16వ సీడ్ జపాన్కు చెందిన ఒసాకా, గత ఏడాది ఇక్కడ కొలంబియన్తో జరిగిన మొదటి రౌండ్లో నిరాశపరిచిన ఓటమికి ప్రతీకారం తీర్చుకునేందుకు కామిలా ఒసోరియోపై 6–1, 3–6, 6–1 తేడాతో విజయం సాధించింది. ఫైనల్లో రెండుసార్లు ఖాళీగా నిలిచిన తర్వాత ప్రతిష్టాత్మక ాభూ మరియు ఔభూ మాస్టర్స్ 1000 ఈవెంట్లో సబలెంకా మొదటి టైటిల్ కోసం ప్రయత్నిస్తోంది. 2018లో ఒసాకా ఇండియన్ వెల్స్లో తన తొలి టైటిల్ను గెలుచుకుంది, ఆ సంవత్సరం ఖు ఓపెన్ను గెలుచుకుంది, ఇందులో సబలెంకాపై విజయం కూడా ఉంది. ఇప్పటివరకు వారిద్దరి మధ్య జరిగిన ఏకైక సమావేశం ఇదే – వీరిద్దరూ నాలుగుసార్లు గ్రాండ్స్లామ్ ఛాంపియన్లు.''ప్రతికారం తీర్చుకోవడానికి నాకు అవకాశం ఉంటుందని ఆశిస్తున్నాను," అని 35వ ర్యాంక్లో ఉన్న క్రిస్టియన్తో జరిగిన అద్భుతమైన ప్రదర్శనలో 23 మంది విజేతలను ఓడించిన తర్వాత సబలెంకా చెప్పింది.బెలారసియన్ తొలి సెట్లో సర్వ్ చేయడంతో కొన్ని లోపాలు ఉన్నాయి, ముఖ్యంగా బ్రేక్ పాయింట్లో డబుల్ ఫాల్ట్. క్రిస్టియన్ను బ్రేక్ చేయడం ద్వారా సబలెంకా స్పందించింది మరియు సెట్ను జేబులో వేసుకుంది మరియు ఆమె అద్భుతమైన ప్రదర్శనతో సంతృప్తి చెందింది."ఆమె సులభంగా వదులుకోదని నాకు తెలుసు" అని ఆమె చెప్పింది. "అందుకే నేను చాలా దృష్టి పెట్టాను, ముఖ్యంగా నా సర్వ్తో. సర్వింగ్తో, ఆటతో మరియు విజయంతో ఆమెకు చాలా సంతోషంగా ఎక్కువ అవకాశం ఇవ్వాలని నేను అనుకోలేదు."ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడవ రౌండ్ మ్యాచ్కు ముందు కడుపు గాయంతో వైదొలిగిన తర్వాత తన మొదటి టోర్నమెంట్ ఆడుతున్న ఒసాకా, ప్రారంభ సెట్లో గర్జించింది, ఒసోరియో సర్వ్ను మూడుసార్లు బ్రేక్ చేసింది.కొలంబియన్ చివరకు రెండవ సెట్లో తన సర్వీస్ లయను కనుగొనడం ప్రారంభించింది మరియు కొత్త విశ్వాసంతో ర్యాలీలలో ఒసాకాపై ఒత్తిడిని పెంచింది.ఆమె ఒసాకాను 4–2 ఆధిక్యంలోకి నెట్టి, తొమ్మిదవ గేమ్లో బ్రేక్ పాయింట్ను తప్పించుకుని సెట్ను కైవసం చేసుకుంది.అది ఆమె పునరుజ్జీవనానికి ముగింపు పలికింది. మూడవ గేమ్లో ఒసాకా 3–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, మరో బ్రేక్ పాయింట్ను ఎదుర్కోకుండానే ఆమె దానిని ఇంటికి తీసుకువచ్చింది.వైఖరి సర్దుబాటు "నేను మరింత సానుకూలంగా ఉండటానికి ప్రయత్నించానని మాత్రమే చెప్పగలను" అని ఒసాకా చెప్పింది, ఆమె తన తప్పులతో నిరాశ తనను "తినేసుకుంది" అని చెప్పింది."రెండో సెట్లో నేను చాలా ఫిర్యాదు చేస్తున్నట్లు నాకు అనిపిస్తుంది, ఆపై నా కూతురు నేను కోర్టులో తిరుగుతున్న తీరును చూస్తుండవచ్చని నేను భావించాను."కాబట్టి నేను నా వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉంది మరియు మూడవ సెట్లో నేను అలాగే చేశాను."నాల్గవ సీడ్ కోకో గౌఫ్ నైట్ సెషన్లో హెడ్లైన్లో ఉంది, గత నెల దుబాయ్ క్వార్టర్ ఫైనల్స్లో అమెరికన్ క్రీడాకారిణి చేతిలో 6–0, 6–2 తేడాతో ఓడిపోయిన తర్వాత ప్రతీకారం తీర్చుకోవడానికి ఆమెకు త్వరగా అవకాశం లభించే ఫిలిప్పీన్స్ స్టార్ అలెగ్జాండ్రా ఈలాతో తలపడుతుంది.క్వాలిఫైయర్ కమిల్లా రఖిమోవాపై 6–3, 7–6 (7/5) తేడాతో మద్దతును పుష్కలంగా ఆశించవచ్చు.

13ఏళ్ల ఏంజెల్

# వర్మకు 32 గోల్డ్ మెడల్స్





చాలా మంది పిల్లలు తాము ఏ క్రీడలను ఎంచుకోవాలనుకుంటున్నారో అన్వేషించడం ప్రారంభించే వయస్సులో, 13 ఏళ్ల ఏంజెల్ వర్మ తనకు ఇష్టమైన ఆట – పవర్ లిఫ్టింగ్లో ఇప్పటికే రికార్డు సృష్టించింది. కేవలం రెండున్నర సంవత్సరాలలో ఆమె సాధించిన విజయాల జాబితాలో ఇప్పటికే 32 బంగారు పతకాలతో, ఈ యువ అథ్లెట్ దేశం ఎదురుచూసే క్రీడా ప్రతిభగా ఎదుగుతోంది.ఏంజెల్ 2023లో రాష్ట్ర మరియు ఆసియా స్థాయి పోటీలలో పోటీ పడటం ప్రారంభించినప్పుడు పవర్ లిఫ్టింగ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. క్రీడా రంగంలోకి ప్రవేశించిన తర్వాత, ఆమె పోడియం ఫినిషింగ్లను కైవసం చేసుకుంటుందని మరియు తన స్వస్థలానికి గుర్తింపు తెస్తుందని నిర్ధారిస్తుంది.క్రీడలో ఆమె ప్రయాణం ముందుగానే ప్రారంభమైంది. అనుభవజ్ఞుడైన పవర్ లిఫ్టర్ అయిన ఆమె తండ్రి గోపీ వర్మ ప్రకారం, ఏంజెల్ 10 సంవత్సరాల వయస్సులోనే క్రీడలో శిక్షణ ప్రారంభించింది. అతని నుండి లోతుగా ప్రేరణ పొందిన ఆమె క్రమంగా క్రీడ పట్ల మక్కువ పెంచుకుంది మరియు పోటీలలో పాల్గొనడం ప్రారంభించింది.మొదటి రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్లోకి ఆమె ప్రయాణం ఆగస్టు 2023లో ప్రారంభమైంది, అక్కడ ఆమె ఒక బంగారు మరియు ఒక రజత పతకాన్ని సాధించింది. అప్పటి నుండి, ఆమె వివిధ పోటీలలో బలంగా ప్రదర్శన ఇస్తూనే ఉంది, క్రమంగా ఆమె ఖాతాలో పతకాలను జోడించింది.కుటుంబంలో పవర్ లిఫ్టింగ్ పరుగులు. హరిద్వార్లోని కాశీపుర బ్రహ్మపురిలో నివసిస్తున్న చిన్న వ్యాపారవేత్త గోపీ వర్మ వివిధ పోటీలలో దాదాపు 40 బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె తండ్రి అంకితభావం చూసి ఏంజెల్ 6వ తరగతి చదువుతున్నప్పుడు అదే మార్గాన్ని అనుసరించడానికి ప్రేరణ పొందింది.ఇప్పుడు డూన్ కేంబ్రిడ్జ్ స్కూల్లో తరగతి విద్యార్థిని అయిన ఏంజెల్, కఠినమైన క్రీడా శిక్షణతో చదువులను సమతుల్యం చేస్తుంది. ఆమె చిన్న వయస్సు ఉన్నప్పటికీ, ఆమె ఇప్పటికే తన ప్రాంతానికి ప్రధాన పోటీలలో ప్రాతినిధ్యం వహించింది మరియు హరిద్వార్ నుండి పెరుగుతున్న పవర్ లిఫ్టింగ్ ప్రతిభగా గుర్తింపు పొందింది.

# టోటెన్హామ్‌కు బహిష్కరణ భయం



బహిష్కరణకు గురైన టోటెన్హామ్ క్లబ్ మంగళవారం మెట్రోపాలిటానో స్టేడియంలో అట్లెటికో మాడ్రిడ్తో తలపడినప్పుడు వారి బాధాకరమైన పతనాన్ని గుర్తు చేస్తుంది. ప్రీమియర్ లీగ్లో 16వ స్థానంలో ఉన్న టోటెన్హామ్, గురువారం క్రిస్టల్ ప్యాలెస్తో జరిగిన 3–1 తేడాతో సొంత మైదానంలో ఘోర పరాజయం పాలైన తర్వాత బహిష్కరణ జోన్ కంటే కేవలం ఒక పాయింట్ పైన ఉంది. 1977–78 తర్వాత తొలిసారిగా తొమ్మిది వరుస లీగ్ మ్యాచ్లలో రెండు లేదా అంతకంటే ఎక్కువ గోల్స్ సాధించిన ఉత్తర లండన్ వాసులు రెండవ శ్రేణిలో ఆడే ప్రమాదంలో ఉన్నారు. వారు వరుసగా ఐదు లీగ్ మ్యాచ్లలో ఓడిపోయారు మరియు 1975 తర్వాత మొదటిసారి వరుసగా 11 అగ్రశ్రేణి మ్యాచ్లలో విజయం సాధించలేదు.ఆ ఆందోళనకరమైన నేపథ్యంలో, ఇగోర్ ట్యూడర్ జట్టు ఛాంపియన్స్ లీగ్ చివరి 16 మొదటి లెగ్లో అట్లెటికోపై విజయం సాధించడం ద్వారా వారి దేశీయ సమస్యల బాధను తగ్గించుకోవాలని కోరుకుంటుంది.కానీ టోటెన్హామ్ మాడ్రిడ్ పర్యటన ఏడు సంవత్సరాల క్రితం మెట్రోపాలిటానోలో చివరిసారిగా కనిపించినప్పటి నుండి వారి క్లబ్ ఎంతగా పతనమైందో కోపంతో ఉన్న అభిమానులకు గుర్తు చేస్తుంది.టోటెన్హామ్ 2019 ఛాంపియన్స్ లీగ్ ఫైనల్కు చేరుకున్నప్పుడు, హ్యారీ కేన్, సన్ హ్యూంగ్–మిన్, క్రిస్టియన్ ఎరిక్సెన్ మరియు హ్యూగో లోరిస్తో కూడిన మౌరిసియో పోచెట్టినో జట్టును ఒక ఉద్భవిస్తున్న శక్తిగా పరిగణించారు.కానీ వారు బలహీనమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఫైనల్లో లివర్పూల్ చేతిలో 2–0 తేడాతో ఓడిపోయారు.ఐదు నెలల్లోనే పోచెట్టినోను తొలగించారు, బహిష్కరణ అవమానంతో ముగిసే నెమ్మదిగా క్షీణతను ప్రారంభించారు.మెట్రోపాలిటానోకు తిరిగి రావడం ద్వారా రేకెత్తించిన అవాంఛిత జ్ఞాపకాలతో పాటు, అట్లెటికోను ఎదుర్కోవడం టోటెన్హామ్ను ఇంగ్లీష్ ఫుట్బాల్ యొక్క సీరియల్ అచీవర్స్గా ఎందుకు పిలుస్తారో ఒక సంగ్రహావలోకనం అందిస్తుంది.1963లో, వారు యూరోపియన్ కప్ విన్నర్స్ కప్ ఫైనల్లో అట్లెటికోను 5–1 తేడాతో ఓడించారు, యూరోపియన్ ట్రోఫీని గెలుచుకున్న మొదటి బ్రిటిష్ జట్టుగా అవతరించారు -- అదే సీజన్లో ఇంగ్లీష్ టైటిల్ మరియు ఖీూ కప్ను ఎత్తివేసిన కేవలం రెండు సంవత్సరాల తర్వాత.ఆ రకమైన ఆధిపత్యం దశాబ్దాలుగా టోటెన్హామ్ అభిమానులకు ఒక పైప్ కలగా మారింది.– 'ఆటగాళ్ళు బాధ్యత తీసుకోవాలి –సెప్టెంబర్లో ఆశ్చర్యకరంగా నిష్క్రమించే వరకు దాదాపు 25 సంవత్సరాలు టోటెన్హామ్ ఛైర్మన్గా ఉన్న డేనియల్ లెవీ, తరచుగా తన క్లబ్ ఇబ్బందులకు నిందలు వేసేవారు.కానీ లెవీ నిష్క్రమణ తర్వాత వారి సమస్యలు క్రీడా డైరెక్టర్ జోహన్ లాంగే మరియు జజూూ వినాయ్ వెంకటేశం నేతృత్వంలోని టోటెన్హామ్ యొక్క పునర్నిర్మించిన సోపానక్రమంపై దృష్టి సారించాయి.అత్యాధునిక స్టేడియం మరియు విలాసవంతమైన శిక్షణా కేంద్రంలో భారీ పెట్టుబడి టోటెన్హామ్కు యూరోపియన్ శక్తి రూపాన్ని ఇస్తుంది.కానీ గత 18 నెలలుగా క్లబ్ను పట్టుకున్న గందరగోళం వారి క్షీణించిన స్థితికి నిజమైన నిదర్శనం.17 ఏళ్ల ట్రోఫీ కరువుకు ముగింపు పలికి గత సీజన్లో యూరోపా లీగ్ను గెలుచుకున్నప్పటికీ, క్లబ్ను వైఫల్యం అనే దుర్వాసన నుండి బయటపడేయడంలో ఏమీ చేయలేదు.టోటెన్హామ్ పేలవమైన దేశీయ ఫామ్ కారణంగా యూరోపా విజయం తర్వాత ఆంజ్ పోస్టెకోగ్లోను తొలగించారు, 1977 తర్వాత టాప్–ఫ్లైట్లో వారి అత్యల్ప ర్యాంక్ పొందిన ప్రీమియర్ లీగ్లో 17వ స్థానంలో నిలిచారు.పోస్టెకోగ్లో యొక్క అతిగా దాడి చేసే వ్యూహాలు అతని పతనానికి ప్రధాన పాత్ర పోషించాయి, కానీ ఆకర్షణీయమైన ఆస్ట్రేలియన్ స్థానంలో ఆచరణాత్మక థామస్ ఫ్రాంక్ను నియమించడం వినాశకరమైన నిర్ణయం.బ్రెంట్ఫోర్డ్లో బడ్జెట్లో అతని విజయం కోసం ఫ్రాంక్ ప్రశంసించబడ్డాడు, కానీ డేన్ యొక్క కఠినమైన ఆట–ప్రణాళిక అభిమానులను మరియు ఆటగాళ్లను త్వరగా దూరం చేసింది.టోటెన్హామ్ ధైర్యంగా వారి 'ధైర్యం చేయడం అంటే చేయడం' అనే తత్వాన్ని ప్రకటించాడు, అయినప్పటికీ ఫ్రాంక్ కింద వారు తప్పు చేయకుండా జాగ్రత్తగా ఉన్నారు.టోటెన్హామ్ సోపానక్రమం వారి తప్పును గ్రహించడానికి ఎనిమిది నెలల కన్నా తక్కువ సమయం పట్టింది.ఫిబ్రవరి 11న ఫ్రాంక్ను తొలగించారు, కానీ తాత్కాలిక బాస్ ట్యూడర్ జట్టులో పునరుజ్జీవనాన్ని రేకెత్తించలేకపోయాడు, టోటెన్హామ్ తన మొదటి మూడు మ్యాచ్లలో ఓడిపోయాడు.1950 నుండి టోటెన్హామ్ టాప్–ఫ్లైట్ వెలుపల ఒకే ఒక సీజన్ గడిపింది.వారు తమను తాము రక్షించుకోవడానికి తొమ్మిది ఆటలు మిగిలి ఉన్నాయి మరియు ట్యూడర్ గాయంతో బాధపడుతున్న జట్టులో భయాందోళనలు మొదలయ్యాయి.ప్యాలెస్ మ్యాచ్ తర్వాత ట్యూడర్ మరియు అతని ఆటగాళ్ళు చర్చలు జరిపారని టోటెన్హామ్ స్ట్రైకర్ డొమినిక్ సోలాంకే వెల్లడించారు."మా మధ్య సంభాషణ జరిగింది మరియు మేము ఇప్పుడు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మరియు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మేము అర్థం చేసుకోవాలి" అని అతను చెప్పాడు."మనం ఉన్న స్థానాన్ని మనం స్పష్టంగా గ్రహించాలి. మన ఆటగాళ్ళు బాధ్యత తీసుకోవాలి.

# మెస్సీ రీటర్న్‌ను లాపోర్టా అడ్డుకున్నాడు

2023లో ఆల్ టైమ్ గ్రేట్ లియోనెల్ మెస్సీ తిరిగి రావడాన్ని బార్సిలోనా మాజీ కోచ్ జావి హెర్నాండెజ్ పక్కనపెట్టారని, క్లబ్ అధ్యక్షుడు జోన్ లాపోర్టా ఆధిపత్య పోరును నివారించడానికి ప్రయత్నించారని అన్నారు. ఎనిమిది సార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత బార్కాను విడిచిపెట్టి 2021లో పారిస్ సెయింట్–జర్మైన్కు వెళ్లాడు మరియు రెండు సంవత్సరాల తర్వాత మీూ జట్టు ఇంటర్ మయామికి మారాడు. "లియో సంతకం చేయబడ్డాడు, జనవరి 2023లో ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, మేము అతనిని సంప్రదించాము మరియు అతను తిరిగి రావాలనుకుంటున్నట్లు నాకు చెప్పాడు" అని జావి ఆదివారం ఆలస్యంగా స్పానిష్ వార్తాపత్రిక లా వాన్గార్డియాతో అన్నారు. "లా లిగా (ఆర్థికంగా) నుండి మాకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది, కానీ దానిని తిరస్కరించింది అధ్యక్షుడే..."లియో తిరిగి వస్తే అతను అతనిపై యుద్ధం చేస్తాడని మరియు అతను దానిని అనుమతించలేనని లాపోర్టా నాకు మాటకు మాట చెప్పాడు. "అది సాధ్యం కాదని చెప్పబడినందున అకస్మాత్తుగా లియో నా కాల్స్కు సమాధానం ఇవ్వడం మానేశాడు."మెస్సీ తిరిగి రావడానికి అంతా సిద్ధంగా ఉందని, ఫుట్బాల్ కోణంలో "సందేహం లేదు" అని మరియు "మేము (మాజీ స్టార్ మైఖేల్) జోర్డాన్ లాగా చివరి నృత్యం చేయబోతున్నామని" జేవీ అన్నారు.ఈ వారం తిరిగి ఎన్నికలకు పోటీ చేయడానికి కొన్ని వారాల క్రితం అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన లాపోర్టా, సోమవారం మాజీ కోచ్ జేవీ కోపంగా ఉన్నారని మరియు మెస్సీ తండ్రి మరియు ఏజెంట్ జార్జ్ సూపర్ స్టార్ తిరిగి రాకూడదని నిర్ణయించుకున్నారని తనకు చెప్పారని అన్నారు."జేవీతో మనం ఓడిపోతామని నేను చూశాను మరియు (ప్రస్తుత కోచ్ హన్సీ) ఫ్లిక్తో మనం గెలుస్తాం" అని లాపోర్టా సోమవారం జరిగిన అధ్యక్ష చర్చలో అన్నారు."(జేవీ) బాధపడ్డాడని నాకు అర్థమైంది – అదే ఆటగాళ్లతో ఫ్లిక్ గెలుస్తాడు."జార్జ్ మెస్సీకి తాను ఒక ఒప్పందాన్ని పంపానని లాపోర్టా చెప్పాడు, అతను తరువాత తన ఇంటికి వచ్చి ఫార్వర్డ్ తిరిగి వస్తే "ఇక్కడ చాలా ఒత్తిడి ఉంటుంది" అని చెప్పాడు.మెస్సీ బార్సిలోనాలో ఆల్–టైమ్ టాప్ స్కోరర్ క్యాంప్ నౌలో 672 గోల్స్ చేసి క్లబ్–రికార్డ్ 34 ట్రోఫీలను గెలుచుకుంది.2024 వేసవిలో టీనేజ్ సూపర్ స్టార్ లామిన్ యమల్ కోసం నుండి 250 మిలియన్ యూరోల (ృ288 మిలియన్లు) ఆఫర్ను బార్కా తిరస్కరించిందని లాపోర్టా పేర్కొంది.



సూర్య www.suryaa.com

# సినిమా

## గద్దర్ అవార్డ్స్ దక్కించుకున్న ఈటీ విన్ చిత్రాల విజేతలకు అభినందనలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్ లో ఈటీవి విన్ సత్తా చాటింది. ఈవిన్ నిర్మించిన చిత్రాలు ఏడు విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకున్నాయి. బెస్ట్ ఫిలిం రాజు వెడ్స్ రాంబాయ్, బెస్ట్ చిల్డ్రన్స్ ఫిల్మ్ అనగనగా, సెకండ్ బెస్ట్ షార్ట్ ఫిల్మ్ -మౌనమే నీ భాష, బెస్ట్ డైరెక్టర్ సాయిలు కంపాటి( రాజు వెడ్స్ రాంబాయి), బెస్ట్ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్ -సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్) బెస్ట్ మేల్ యాక్టర్ చైతు జొన్నలగడ్డ (రాజు రాంబాయి) ఉత్తమ నేపథ్య గాయకుడు అనురాగ్ కులకర్ణి (రాజు రాంబాయి)కు అవార్డులు దక్కాయి. ఈ సందర్భం ఈవిన్ మేకర్స్ విజేతలతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించారు. పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ...పెద్దలు తమ్మారెడ్డి భరద్వాజ గారికి, అలాగే రాజు వెడ్స్ రాంబాయి చిత్రాన్ని నన్ను చూడమని ఆహ్వానించిన వేణు ఉడుగుల గారికి ధన్యవాదాలు. మట్టి వాసనతో సినిమా తీసి నా చిత్రమని చాటిచెప్పిన డైరెక్టర్ సాయిలకి అభినందనలు. ఈ వేడుక చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఉత్తమ నటులు ఉత్తమ గాయకులు ఉత్తమ దర్శకులు అందరూ కూడా యువత. యువతదే రాజ్యం అని నిరూపించిన సందర్భం ఇది. యువతరానికి నా సెల్యూట్. వీళ్ళని గుర్తించి గౌరవించిన జ్యూరీకి సెల్యూట్. ఈ





సంవత్సరం అవార్డులన్నీ నిజంగా అర్హులకే ఇచ్చారనిపించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒకప్పుడు నంది అవార్డ్స్ అంటే ఒక గౌరవం. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత గద్దర్ గారి పేరుతో అవార్డ్స్ పెట్టి సినిమా పరిశ్రమకు అవార్డులు ఇచ్చి ఒక ఉనికిని గుర్తింపుని మళ్లీ తీసుకొచ్చారు. గద్దర్ పేరు పెట్టడం అనేది నిజంగా సెల్యూట్. గద్దర్ గారు ప్రజా కవి తెలంగాణ గడ్డమీద ప్రతి ఇంట్లో ఒక గద్దర్ ఉంటాడు. ఈ లెగసీ కొనసాగాలి.

### 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' తొలి గీతం

## 'సంచారమే'



'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' సినిమా నుంచి తొలి గీతంగా 'సంచారమే'ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ మనోహరమైన పాట ప్రధాన పాత్రల భావోద్వేగ ప్రయాణాన్ని ఎంతో అందంగా ఆవిష్కరించింది. ప్రఖ్యాత గీత రచయిత గోరేటి వెంకన్న రచించిన ఈ పాట స్వచ్ఛమైన తెలుగు కవిత్వంతో పాటు హృదయాన్ని తాకే భావాలతో ప్రత్యేకంగా నిలుస్తోంది. దేశీ మూలాలు, విదేశీ జీవితానికి మధ్య ఉన్న విరుద్ధ భావాలను సున్నితంగా ప్రతిబింబిస్తూ సినిమా కథనానికి అనుగుణంగా ఈ పాట సాగుతుంది. ఈ గీతానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చారు. ఆ కూర్పుకు మరింత గాఢతను జోడిస్తూ హేషమ్ అబ్దుల్ వహాబ్, గోరేటి వెంకన్న కలిసి శ్రావ్యంగా పాటను ఆలపించారు. దృశ్యపరంగా ఈ పాట లండన్ యొక్క అద్భుతమైన దృశ్యాలను ప్రదర్శిస్తుంది. అంతర్జాతీయ ప్రకృతి దృశ్యాలను, తెలుగు స్వరాల మాధుర్యాన్ని మిళితం చేస్తూ ఎంతో ఆకర్షణీయంగా ఈ గీతముంది. బ్లాక్‌బస్టర్ "బేబీ" తర్వాత మళ్లీ కలిసి నటిస్తున్న ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జోడి తెరపై ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. '90ం' వెబ్ సిరీస్ తో అందరి మనసులు దోచుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ సినిమా అద్భుతమైన తారాగణం, ప్రతిభగల సాంకేతిక బృందాన్ని ఒకచోట చేర్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. వెంకట్ ఉప్పుటూరి, వి.ఎం.ఆర్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## 'జెట్లీ' షూటింగ్ పూర్తి

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్, గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన స్పెషల్ వీడియోలో సత్య ఫన్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. మత్తు వలదరా వెనుక ఉన్న మెయిన్ టీం ఈ సినిమాకు పని చేస్తున్నారు. మ్యూజిక్ కాల భైరవ, సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్ నార్ని శ్రీనివాస్ తో కలిసి రితేష్ రానా మరోసారి యూనిక్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేశారు.



## తెలుగు సినీ దర్శకుల సంఘం ఎన్నికలు



తెలుగు సినీ దర్శకుల సంఘం ఎన్నికలు కోలాహలంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో వీఎన్ ఆదిత్య ప్యానెల్ ఘన విజయం సాధించింది. దర్శకుల సంఘ అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా వి. సముద్ర, ప్రధాన కార్యదర్శిగా రామారావు, ట్రెజరర్ గా సాయి రాజేశ్ ఎన్నికయ్యారు. ఇప్పటివరకు జరిగిన దర్శకుల సంఘం ఎన్నికల్లో ఇదే హైయెస్ట్ మెజారిటీ కావడం విశేషం. ఈ సందర్భంగా ఫిలింఛాంబర్ వద్ద ఉన్న స్వర్గీయ దర్శకరత్న దాసరి నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ - ఒకప్పుడు దర్శకుల సంఘం ఇండస్ట్రీని లీడ్ చేసేది. మధ్యలో కొన్ని ఒడిదొడుకులు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ వీఎన్ ఆదిత్య సారథ్యంలోని కమిటీ దర్శకుల సంఘం సంక్షేమానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాం. గెలిచిన వాళ్లే కాదు ఓడిన వాళు కూడా మనవాళ్లే. అందరినీ కలుపుకుపోయి పనిచేయాలని కోరుతున్నా. అన్నారు. ఎన్ శంకర్ మాట్లాడుతూ - నూతన కమిటీ మీద ఎంతో నమ్మకం పెట్టి దర్శకుల సంఘ సభ్యులు గెలిపించారు. వారి నమ్మకాన్ని కాపాడుకునేలా కొత్త బాడీ పనిచేస్తుందని కోరుకుంటున్నా. అన్నారు.



## ప్రపంచ వ్యాప్తంగా జూలై 10న 'ఆల్ఫా'

ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో ఆలియా భట్ నటిస్తోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆల్ఫా'. భారీ అంచనాలతో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న ఈ సినిమాను జూలై 10న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. వైఆర్ఎఫ్ బ్యానర్, అలియా, శర్వరి ఈ కొత్త అప్‌డేట్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అలాగే కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో ఆలియా భట్ కొత్త యాక్షన్ లుక్ కనిపిస్తోంది. పోస్టర్‌లో ఆమె ముఖం మీద గాయాలు, గాట్లు కనిపిస్తున్నాయి. పోస్టర్ చూస్తుంటే ఇప్పుడే జరిగిన రక్తపాతంతో కూడిన యాక్షన్ జరిగినట్లు చూపించారు." 'ఆల్ఫా'సినిమాలో ఆలియా భట్‌తో పాటు హిందీ సినీ పరిశ్రమలో అప్‌కమింగ్ స్టార్ శర్వరి కూడా నటించిందది. అలాగే ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో అనీల్ కపూర్, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాలో అలియా, శర్వరి కలిసి బాబీ డియోల్‌ను ఢీ కొట్టేలా కఠినమైన పోరాటంలో తలపడనున్నట్టు తెలుస్తోంది

## 'లేచింది మహిళాలోకం' ట్రైలర్ లాంచ్

బ్రిహస్పతి ఎంటర్‌టైన్‌మెంట్స్, అప్పారెంట్లీ సినిమా, స్టోరీ ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై హైమ రాజశేఖర్, శ్వేత మహి, నిరోష నవీన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'లేచింది మహిళాలోకం'. దర్శకద్వయం అర్జున్-కార్తిక్ రూపొందించిన ఈ చిత్రంలో మంచు లక్ష్మి, శ్రీరామ చంద్ర, అనన్య నాగళ్ల, హరితేజ, హేమ, సుప్రిత, శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలు పోషించారు. కొత్తగా పెళ్లయిన ఒక జంట మధ్య చిన్న చిన్న విషయాలకే విబేధాలు రావడం.. వాటికి ఆజ్యం పోసేలా పక్కింటివాళ్లు తమ మాటలతో పొల్యూట్ చేయడం.. ఈ క్రమంలో జరిగే పరిణామాలు ఒకవైపు థ్రిల్‌కు గురి చేస్తూనే మరోవైపు కడుపుబ్బా నవ్వించేలా ఈ సినిమాను తీర్చిదిద్దారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం మార్చి 26న థియేటరల్లో విడుదలకు సిద్ధమవుతోంది. సన్‌స్టూడియో యూఎఫ్ఓతో కలిసి ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ సోమవారం ప్రసాద్ ల్యాబ్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నిర్మాతలు మాట్లాడుతూ.. "ఇండస్ట్రీ మాకు కొత్త. ఇక్కడ ఏం జరుగుతుందో ఎలా జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి నుంచి వచ్చాం. మొదటి ప్రయత్నంలోనే ఇంత మంచి సినిమా తీశాం. అందరూ మా సినిమాని థియేటర్స్‌లో చూసి ఆశీర్వదిస్తే ఇలాంటి మంచి సినిమాలు మరెన్నో మీ ముందుకు తీసుకొస్తాం" అని అన్నారు.



### స్ట్రీమింగ్‌కి రఢీ అయిన

## భర్త మహాశయులకు విజ్ఞప్తి



మాస్ మహారాజ్ రవితేజ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకం పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ సినిమాలో రవితేజ, ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి ప్రధాన పాత్రలు పోషించారు. కావాల్సినంత కామెడీ, గుండెల్ని తాకే ఎమోషన్స్‌ను మిళితం చేసి ఈ కథను కిషోర్ తిరుమల తెరపైకి తీసుకు వచ్చారు. సంక్రాంతి బరిలోకి దిగిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు రెడీగా ఉంది. మార్చి 13 నుంచి ఈ మూవీ జీ5 తెలుగులో స్ట్రీమింగ్ కాబోతోంది. దక్షిణాది భాషల్లో ఈ మూవీ డబ్బింగ్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఈ సినిమా డిజిటల్ రిలీజ్ గురించి... మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ .. 'ఈ సినిమాలో హాస్యం తో నిండిన ప్రత్యేకమైన భావోద్వేగం ఉంటుంది. కిషోర్ తిరుమల దీనిని వినోదాత్మకంగా, అందరికీ నచ్చే విధంగా తెరకెక్కించారు. దక్షిణాది ప్రాంతాల ప్రేక్షకులు దీనిని వారి స్వంత భాషలో ఎక్స్‌పీరియెన్స్ చేసేలా జీ5లోకి వస్తున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను' అని అన్నారు.

### GMAA ఎంటర్‌టైన్మెంట్స్‌లో

## R చిత్ర ప్రారంభం

GMAA ఎంటర్‌టైన్మెంట్స్ అనే బ్యానర్లో శిరీష సమర్పణలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "=". గోలి రామకృష్ణ దర్శక నిర్మానంలో వస్తున్న ఈ చిత్రానికి గాలి బాల కిరణ్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో రానున్న ఈ చిత్రం నేడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాలతో ఘనంగా మొదలు కావడం జరిగింది. సంతోష్ కృష్ణన్, భాగ్య రెడ్డి, బ్రహ్మానందం రెడ్డి, దుర్గమ నాయుడు, పవన్, సిరి, సంధ్య, భాను చందర్, స్వాతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి సినిమాలోగ్రాఫర్ గా అశోక రెడ్డి కంకల్ల, ఎడిటర్ గా మునీష్, కొరియోగ్రాఫర్ గా శివాజీ, చీఫ్ అసోసియేట్ డైరెక్టర్ గా కడవకల్లు గణేష్, అసిస్టెంట్ డైరెక్టర్గా వేదాంత్ రాజ్ అందే వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సంవత్సరంలోనే అక్టోబర్ 17వ తేదీన "=" చిత్రం విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. గోలి రామకృష్ణ మాట్లాడుతూ... "ఈ చిత్రాన్ని రెండు షెడ్యూల్స్ లోనే మాకు ఉన్న స్క్రిప్ట్ తో, నటీనటుల సహకారంతో చిత్ర షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పూర్తి చేస్తాము. మంచి సందేశాత్మకమైన చిత్రంగా మీ ముందుకు అక్టోబర్ 17వ తేదీన R చిత్రం రానుంది.



### సాయి శ్రీనివాస్ - కావ్య రెడ్డి

## రోకా వేడుక

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో కావ్య రెడ్డిని వివాహం చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో వీరి రోకా వేడుక ఇరు కుటుంబాల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రోకా వేడుక కావ్య రెడ్డి నివాసంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో దర్శకులు బోయపాటి శ్రీను, అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, నిర్మాతలు శిరీష్, సాహు గారపాటి, రామ్ ఆచంట, మిర్యాల రవీందర్ రెడ్డి, నాగ వంశీ, కేకే రాధామోహన్, ధీరజ్ మొగిలినేని, హీరోయిన్ సంయుక్త తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ -- కావ్య రెడ్డి నిశ్చితార్థం, వివాహ తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. సినిమాల విషయానికి వస్తే, ఇటీవలే 'కిష్కింధపురి' తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం 'టైసన్ నాయుడు', 'హైందవ' చిత్రాల్లో నటిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044